


మా కలం - సామాన్యుడి బలం

# నంది

GSTIN 37AMRPM5719R1ZX

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

పత్రిక


స్టేషన్ బెయిల్‌పై ఉదయనిధి విడుదల..
డీఎంకే కార్యకర్తల ఘనస్వాగతం




ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ , ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 210 | బుధవారం 05- 08 -2026 | పేజీలు : 12 | వెల-3 | No: KNL/3-77(D)/2026-2028


## చంద్రబాబుపై అక్కసుతో విషం చిమ్ముతున్న జగన్



చంద్రబాబుపై ఉన్న అక్కసుతో జగన్ అమరావతిపై నాడు వైఎస్ జగన్ విషం చిమ్మారని ఏపీ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆగ్రహించారు. అబద్దాల పునాదులపై అధికారంలోకి వచ్చాక అమరావతిపై జగన్ బురద జల్లారని ఫైర్ అయ్యారు. ముందు రాజధాని అమరావతికి ఒకే అన్నారని.. ఆ తర్వాత మూడు రాజధానులు, ఇప్పుడు మావిగాన్ అన్నారని ప్రస్తావించారు. ఈ మేరకు


వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై అనగాని సత్యప్రసాద్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండటం ఆయనకు ఇష్టం లేదని ధ్వజమెత్తారు. మంగళవారం అమరావతిలో మంత్రి అనగాని మీడియాతో మాట్లాడారు. తాము ప్రతిపక్షంలో ఉండగా రైతులతో కలిసి పాదయాత్ర చేశామని ప్రస్తావించారు.

- అమరావతిని జీర్ణించుకోలేకే విమర్శలు
- మండిపడ్డ మంత్రులు
- అనగాని, సవిత,నారాయణ
- అమరావతి పనులను పరిశీలించిన మంత్రులు

## ప్రజలకు తెలిసేలా

# రాష్ట్ర సమగ్ర సమాచారం

రాష్ట్ర సమగ్ర సమాచారం ప్రజలకు తెలపడం ముఖ్యమని సీఎం చంద్రబాబు అన్నారు. సంపద పెరిగితేనే ఉపాధి పెరుగుతుంది. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు 10.3 శాతం మాత్రమే వృద్ధి సాధించినట్లు తెలిపారు. ప్రస్తుతం 11.3శాతం వృద్ధి సాధించామని ముఖ్యమంత్రి వెల్లడించారు.జీవన ప్రమాణాలు పెంచగలిగితేనే సంతృప్తి. సమాజంలో మార్పు తేవాలనే పీ4 కార్యక్రమం తీసుకొచ్చాం. పీ4 వల్ల 2.4లక్షల కుటుంబాలకు సాయం అందుతోంది. సమాజంలో ఆర్థిక అసమానతలు తగ్గించడమే ప్రథమ ప్రాధాన్యం. పేదరికం లేని సమాజం చూడాలనేది నా కల. అందుకే.. మార్గదర్శి-బంగారు కుటుంబం నినాదం తీసుకొచ్చానని చంద్రబాబు వివరించారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆర్థికశాఖపై శ్వేతపత్రం విడుదల చేశారు. ప్రజలకు ఆర్థిక పరిస్థితిపై సమగ్ర సమాచారం చెబుతున్నా.. ఇదొక చారిత్రక అంశం. ఇప్పటి వరకు ఏడు శ్వేతపత్రాలు విడుదల చేశాం. ఎప్పటికప్పుడు ప్రోగ్రెస్ రిపోర్టులు ప్రజలకు తెలియజేయాలన్నదే తమ లక్ష్యం అన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడ్డాక బ్రాండ్ ఆంధ్ర పునరుద్ధరణకు చర్యలు చేపట్టాం. ఉమ్మడి ఏపీలో తలసరి ఆదాయం రూ. 95,231గా ఉండేది. విభజన తర్వాత తెలంగాణ తలసరి ఆదాయం రూ. 1,24,104, ఏపీలో తలసరి ఆదాయం రూ. 93,903. ఈ పరిస్థితుల నుంచి



- వైసీపీ అధికారంలో ఉండగా 10.3 శాతం వృద్ధి
- ప్రస్తుతం 11.3శాతం వృద్ధి సాధించాం
- సమాజంలో మార్పు కోసమే పీ4 కార్యక్రమం
- బ్రాండ్ ఆంధ్ర పునరుద్ధరణకు చర్యలు చేపట్టాం
- కూటమి ప్రభుత్వ సమర్థతకు భోగాపురం నిదర్శనం
- మహిళా సంఘాలకు రూ.14,757 కోట్లతో వివిధ కార్యక్రమాలు
- పెట్టుబడుల ఆకర్షణకు 28 నూతన పారిశ్రామిక పాలసీలు
- 23 లక్షల కోట్ల ఎంఓయూలు కుదుర్చుకున్నాం
- ఆర్థికస్థితిపై మరో శ్వేతపత్రం విడుదల చేసిన సిఎం చంద్రబాబు

## జల్‌జీవన్ పనుల్లో వేగం పెంచండి అధికారులకు పవన్ ఆదేశం

ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లో జల్ జీవన్ మిషన్ ప్రాజెక్టుల పురోగతిపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మంగళవారం రాష్ట్ర సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. నీటి ఎద్దడి తీవ్రంగా ఉన్న ప్రాంతాల్లో జల్ జీవన్ పనుల్లో మరింతగా వేగం పెంచాలని సంబంధిత అధికారులను



## ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు బోల్తా

### 12మంది ప్రయాణికులకు గాయాలు

ఉంగుటూరు మండలం తేలప్రోలు వద్ద జాతీయ రహదారిపై మంగళవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. చెన్నై నుంచి విశాఖపట్నం వైపు సుమారు 25 మందికి పైగా ప్రయాణికులతో వెళ్తున్న ఓ ప్రైవేటు ట్రావెల్స్ బస్సు తేలప్రోలు సమీపానికి చేరుకోగానే అదుపుతప్పి రోడ్డుకు మధ్యలో ఉన్న డివైడర్‌ను ఢీకొట్టి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో సుమారు 12 మంది ప్రయాణికులకు తీవ్ర గాయాలు కాగా, మరికొందరికి స్వల్పగాయాలయ్యాయి. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం అంబులెన్సులో సమీప ఆస్పత్రికి తరలించారు. ప్రమాదం జరిగిన సమయంలో బస్సు వెనుక నుంచి వస్తున్న ఓ ఆయిల్ ట్యాంకర్ బస్సును ఢీకొట్టింది.




## సమయం లేదు !

### విపక్షాల ఐక్యత అంశంపై ప్రశాంత్ కిశోర్


- బీహార్ బంకీపుర్ ఉప ఎన్నికలో జన సురాజ్ పార్టీ అధినేత ప్రశాంత్ కిశోర్ విజయం
- మూడు నెలల్లో నియోజకవర్గంలో మార్పు చూపిస్తానని హామీ
- తన దృష్టి బీహార్ అభివృద్ధిపైనేనని, విపక్షాల ఐక్యతపై కాదని స్పష్టీకరణ

ప్రముఖ రాజకీయ వ్యూహకర్త, 'జన సురాజ్' పార్టీ అధినేత ప్రశాంత్ కిశోర్ (పీకే) ప్రత్యక్ష రాజకీయాల్లో సంచలన విజయం సాధించారు. బీహార్‌లోని బంకీపుర్ అసెంబ్లీ నియోజకవర్గానికి జరిగిన ఉప ఎన్నికలో ఆయన బీజేపీ అభ్యర్థిపై 19,324 ఓట్ల భారీ మెజారిటీతో విజయం సాధించారు. బీజేపీకి కంచుకోటగా భావించే ఈ స్థానంలో పీకే గెలుపొందడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. ఇక్కడి నుంచి ప్రాతినిధ్యం వహించిన నితిన్ నబిన్ రాజ్యసభకు ఎన్నిక కావడంతో ఖాళీ అయిన ఈ స్థానాన్ని దక్కించుకోవడం బీజేపీకి ప్రతిష్ఠాత్మకంగా మారినప్పటికా, ఫలితం మాత్రం భిన్నంగా వచ్చింది.

## మాజీ గవర్నర్ డీవై పాటిల్ కన్నుమూత



## గుజరాత్‌లో చండీపుర వైరస్‌తో 22 మంది మృతి..



## ఆలస్యం చేస్తే చాలా కష్టం.. జనన మరణాల నమోదుకు కొత్త రూల్స్..



# నైతిక విలువలతోనే సంపూర్ణ విద్యా వికాసం

మంత్రి లోకేశ్‌తో చాగంటి కోటేశ్వరరావు

- విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌తో చాగంటి కోటేశ్వరరావు భేటీ
- నైతిక విలువలతో కూడిన విద్య ఆవశ్యకతపై కీలక చర్చ
- విద్యార్థులను బాధ్యతాయుత పౌరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యం
- ప్రభుత్వ పాఠశాలల్లో నైతిక విలువల బోధనపై సమీక్ష



## నగరంలో పెద్ద ఎత్తున కల్తీ మసాలాల తయారీ



- 25 టన్నుల కల్తీ మసాలా దినుసులు స్వాధీనం
- 13 మసాలా వ్యాపార సంస్థల్లో సోదాలుకల్తీ
- మసాలాలలో క్యాన్సర్ వంటి ప్రమాదాలు
- ఇప్పటికే ముగ్గురు నిందితుల అరెస్టు

బుధవారం 05 - 08 -2026

# ప్రజలకు తెలిసేలా రాష్ట్ర సమగ్ర సమాచారం

సీఏజీఆర్ 13.5 శాతం వృద్ధి స్థాయికి చేరాం. 2019-24 మధ్య జీఎస్‌డీపీ వృద్ధిరేటు 3.18 శాతం తగ్గింది. వృద్ధిరేటు తగ్గడంతో రూ.6.94లక్షల కోట్ల నష్టం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం బాగా పనిచేస్తుందనేందుకు భోగాపురం విమానాశ్రయం ప్రారంభోత్సవం నిదర్శనం అన్నారు. ప్రభుత్వం పనిచేస్తే ప్రజలు ఎలా స్పందిస్తారో అన్నదానికి భోగాపురం ఉదాహరణ అని అన్నారు. భవిష్యత్తు అనుసంధానానికి అంతర్జాతీయ గేట్‌వేగా తయారు చేశాం. రెండు తెలుగు రాష్ట్రాలు కూడా నేనే అభివృద్ధి చేశా. సమైక్యాంధ్రప్రదేశ్‌లో తెలుగు జాతి కోసం అభివృద్ధి చేశాం. పాలన బాగుంటే దాని ఫలితాలు ప్రజా జీవితంలో ప్రస్ఫుటం అవుతాయన్నారు. ఎస్సీ, ఎస్టీ సంక్షేమ పథకాల అమలుకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నాం. బీసీ, మైనార్టీలకు పెద్ద ఎత్తున సంక్షేమ ర్యక్రమాలు అమలు చేస్తున్నాం. కేంద్రం నుంచి వచ్చే నిధులతోనూ పథకాలు కొనసాగిస్తున్నాం. రైల్వే, రహదారుల కోసం కేంద్రం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేస్తోంది. మహిళా సంఘాలకు రూ.14,757 కోట్లతో వివిధ కార్యక్రమాలు చేపట్టాం. 97 శాతం మహిళా సంఘాలు బ్యాంకు రుణాలు వినియోగించుకుంటున్నాయి. పెట్టుబడుల ఆకర్షణకు 28 నూతన పారిశ్రామిక పాలసీలు తీసుకొచ్చా. 23 లక్షల కోట్ల ఎంవోయూలు చేసుకున్నాం. దేశంలోనే పీపీపీ ప్రాజెక్టుల అమలులో ఏపీదే అగ్రస్థానం. ప్రజలకు అందుతున్న సేవలపై ప్రజాభిప్రాయం తీసుకుంటున్నాం. అందుకు అనుగుణంగా చర్యలు చేపడుతున్నాం. ఏఐని ఉపయోగించి మెరుగైన సేవలందించే పని పెద్ద ఎత్తున చేస్తున్నాం. గొడవలు పడితే సాధించేది ఏమీ ఉండదు. కష్టపడి పనిచేస్తే ఫలితం పదిరెట్లు ఉంటుందని సీఎం వివరించారు. 2024లో ఎవరూ ఊహించని విజయం సాధించామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఈ ప్రజెంటేషన్ బాధ్యత గల ప్రభుత్వం ఇచ్చే నివేదిక అని చెప్పుకొచ్చారు. సమర్థవంతంగా ప్రభుత్వాలు పనిచేసి.. గవర్నెన్స్ బాగుంటే ప్రజలపై ప్రభావం ఉంటుందన్నారు. 2024లో ఒక సైలెంట్ రివల్యూషన్ ప్రజల్లో వచ్చిందన్నారు. 1982, 1994, తాజాగా 2024లో ఇలాంటి ఫలితాలు చూశామన్నారు. 2024లో 94శాతం స్ట్రయిక్ రేట్ సాధించామని... అది ఊహించని విప్లవమని తెలిపారు. రాష్ట్రవిభజన తరువాత ఏపీ వ్యవసాయాధారిత రాష్ట్రంగా అయిపోయిందని.. 58 శాతం ప్రజలకు 46 శాతం మాత్రమే వనరులు దక్కాయన్నారు. రెండు రాష్ట్రాలను ఉమ్మడిగా అభివృద్ధి చేశామని చెప్పారు. జగన్ హయాంలో ఏపీలో విధ్వంసం జరిగిందని.. దీనివల్ల రాష్ట్ర ఆదాయం పడిపోయిందని సీఎం విమర్శించారు. ఎక్కడ చూసినా పాలన దెబ్బతిన్నదని... అధికారులలో కూడా నైతిక స్థైర్యం దెబ్బతిన్నట్లు తెలిపారు. ఓ వ్యక్తి డామేజ్ అయితే పర్వాలేదని.. బ్రాండ్ పోతే చాలా కష్టమన్నారు. ఆనాడు ఏపీ నుంచి పరిశ్రమలు వెళ్లిపోయాయన్నారు. ఎన్డీఏ వచ్చాక రివైవల్, రీబిల్డ్ స్టార్ట్ చేశామని తెలిపారు. బ్రాండ్ ఆంధ్రా రివైవ్ అయితే మిగిలినవి అన్ని ఆటోమెటిగ్‌గా రివైవ్ చేయగలమని వివరించారు. విభజన తరువాత 5 ఏళ్లలో 13.5శాతం వృద్ధి సాధించినట్లు చెప్పుకొచ్చారు. ఇదే వృద్ధి కొనసాగి ఉండి ఉంటే ఏపీ పరిస్థితి మరోలా ఉండేదన్నారు. 2023-24లో ఏపీకి జీరో డెట్ సస్టైనబిలిటీ అని నీతి అయోగ్ చెప్పిందని.. దీనికి కారణం క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్ పెట్టకపోవడమే అని చంద్రబాబు తెలిపారు. ప్రభుత్వ ఆస్తులను మార్టిగేజ్ చేశారని.. లిక్కర్ భవిష్యత్తు ఆదాయాన్ని తాకట్టు పెట్టారని మండిపడ్డారు. అప్పుల రేట్ ఆఫ్ ఇంట్రస్ట్ భారీగా పెంచేశారని...

దీంతో అప్పుపుట్టకపోవడంతో కేంద్ర పథకాలను డైవర్ట్ చేశారని ఆరోపించారు. రూ.48616 కోట్ల పెండింగ్ బిల్లులను రూ.29,259 కోట్లకు చెల్లించి తగ్గించగలిగామన్నారు. 86 కేంద్రప్రాయోజిత పథకాలను రివైవ్ చేశామన్నారు. రూ.45,138 కోట్లను కేంద్ర ప్రయోజిత పథకాలు కింద ఖర్చు చేయగలిగామని తెలిపారు. స్థానిక సంస్థలకు ఫైనాన్స్ కమిషన్ గ్రాంట్లు వచ్చినా వాటిని మళ్లించారని.. వాటిని కూడా సరిచేసినట్లు సీఎం తెలిపారు. ఇప్పటివరకూ రూ.49,401కోట్లు సంక్షేమంపై ఖర్చు చేశామన్నారు.

మెగా డీఎస్సీ విషయంలో కోడిగుడ్లపై ఈకలు పీకుతున్నారంటూ మండిపడ్డారు. లిక్కర్ షాపులు, గనుల కేటాయింపుల్లో ప్రాధాన్యం కల్పించామన్నారు. మైనార్టీల సంక్షేమానికి ఎంతో ప్రాధాన్యం ఇస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# చంద్రబాబుపై అక్కసుతో విషం చిమ్ముతున్న జగన్



వైసీపీ హయాంలో విధ్వంసం తర్వాత అమరావతిలో కట్టడాలు పటిష్ఠతపై తాము రిపోర్టు తీసుకొని రెండేళ్లలో పూర్తి చేశామని స్పష్టం చేశారు. అమరావతి నిర్మాణంలో ఉన్న భవనాలు అన్ని త్వరలోనే హ్యాండ్ ఓవర్ చేస్తామని మంత్రి అనగాని చెప్పుకొచ్చారు. డయాగ్రిడ్‌ను భారతదేశంలో తొలిసారిగా ఐకానిక్ బ్రిడ్జిలో వాడామని తెలిపారు. 2015లో భోగాపురం విమానాశ్రయం బేసిక్ డాక్యుమెంట్ తయారైందని అన్నారు. ఆ తర్వాత భోగాపురంపై జగన్ అడ్డుపుల్ల వేశారని దుయ్యబట్టారు. నాడు మహిళలు అని కూడా చూడకుండా అమరావతి రైతులను హింసించారని మండిపడ్డారు. మంత్రి నారా లోకేశ్ రిజైన్ చేయాలని వైసీపీ నేతలు అంటున్నారని.. ఆయన ఎందుకు రాజీనామా చేయాలని ప్రశ్నించారు. తల్లికి వందనం, మెగా డీఎస్సీ, మెగా పీటీఎం పెట్టినందుకా లోకేశ్ రాజీనామా చేయాలని నిలదీశారు. ఆ పార్టీలో సైకిక్ ప్రాబ్లం ఉన్న నేతలు ఉన్నారని ఎద్దేవా చేశారు. స్టాన్‌ఫర్డ్ పేరు పలికే అర్హత కూడా గొడ్డలి పార్టీ నేతలకు లేదని మంత్రి అనగాని సత్యప్రసాద్ ధ్వజమెత్తారు. రాజధాని అమరావతిని పూర్తి చేస్తామని చెప్పి జగన్ అధికారంలోకి వచ్చాక రైతులను ఇబ్బంది పెట్టారని ఏపీ మంత్రి సవిత ఆగ్రహించారు. మంగళవారం అమరావతి నిర్మాణాలను సవిత పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడారు. 30 వేల మంది కార్మికులతో అమరావతిలో రాత్రి, పగలు అనే తేడా లేకుండా పనులు జరుగుతున్నాయని వివరించారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, జడ్జి బంగ్లా, మంత్రుల బంగ్లాలు ఇలా అన్ని రెడీ అవుతున్నాయని చెప్పుకొచ్చారు. మూడు రాజధానులు అని జగన్ చెప్పి ప్రజలను మభ్యపెట్టరని విమర్శించారు. ఇప్పుడేమో డైవర్షన్ పాలిటిక్స్‌కు వైసీపీ నేతలు దిగుతున్నారని దుయ్యబట్టారు. ఉత్తరాంధ్రలో ఎయిర్‌పోర్ట్ ప్రారంభంపై కూడా గొడ్డలి పార్టీ నేతలు విషం చిమ్మారని మంత్రి సవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతి రాజధాని నిర్మాణ పనులను మంత్రులు అనిగాని సత్యప్రసాద్ నారాయణ, సవితలు కలిసి మపరిశీలించడం జరిగింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దూరదృష్టి నాయకత్వంలో అమరావతి నిర్మాణం వేగవంతంగా కొనసాగుతోంది. మొదటి దశ నిర్మాణ పనులను 2028 ఆగస్టు నాటికి పూర్తి చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రులు తెలిపారు. ప్రస్తుతం 30 వేల మందికిపైగా కార్మికులు రేయింబవళ్లు శ్రమిస్తున్నారు. ప్రపంచంలోనే అత్యంత పొడవైన 210 మీటర్ల సచివాలయ భవనం, ఒకేచోట సచివాలయం, హెచ్ఓడీ టవర్లు, ప్రజలకు సమగ్ర సేవలు అందించే పరిపాలనా కేంద్రంగా అమరావతి రూపుదిద్దుకుంటోందన్నారు. నెలపాడులోని ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ టవర్ల నిర్మాణం పూర్తికాగా, ఆగస్టు 15న ప్రజాప్రతినిధులకు వాటిని అందజేయనున్నారు. అలాగే సచివాలయం, హైకోర్టు, అసెంబ్లీతో పాటు అన్ని ఐకానిక్ భవనాల నిర్మాణాన్ని 2028 నాటికి పూర్తి చేయాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో పనిచేస్తోంది. చంద్రబాబు నాయుడు, మంత్రి నారాయణ నిరంతరం సమీక్షలు నిర్వహిస్తూ నిర్మాణ పనులను పర్యవేక్షిస్తున్నారు. సీడ్ యాక్సెస్ రోడ్డు, కనెక్టివిటీ రోడ్ల నిర్మాణం కూడా వేగంగా కొనసాగుతోందని సవిత తెలిపారు.

# నైతిక విలువలతోనే సంపూర్ణ విద్యా వికాసం:

ప్రముఖ ప్రవచనకర్త, నైతిక విలువల సలహాదారు బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు మంగళవారం రాష్ట్ర విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్‌తో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఉండవల్లిలోని మంత్రి నివాసంలో జరిగిన ఈ సమావేశంలో.. విద్యా వ్యవస్థలో నైతిక విలువల ప్రాముఖ్యత, విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే అంశాలపై వీరిద్దరి మధ్య కీలక చర్చ జరిగింది. ఈ సందర్భంగా చాగంటి కోటేశ్వరరావు మాట్లాడుతూ.. విద్యార్థులను సమాజంలో బాధ్యతాయుత పౌరులుగా తీర్చిదిద్దాలంటే నైతిక విలువలతో కూడిన విద్య అందించడం ఎంతో కీలకమని అభిప్రాయపడ్డారు. చిన్నతనం నుంచే పిల్లల్లో మానవతా విలువలు, క్రమశిక్షణ, నైతికత వంటి గుణాలను పెంపొందించాల్సిన అవసరాన్ని ఆయన మంత్రికి వివరించారు. కేవలం పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా, సంపూర్ణ వికాసం దిశగా విద్యార్థులను ప్రోత్సహించాలని సూచించారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లోని ప్రభుత్వ పాఠశాలల్లో చాగంటి కోటేశ్వరరావు దిశానిర్దేశంలో రూపొందించిన నైతిక విలువల పాఠ్యాంశాలను 'నో బ్యాగ్ డే' రోజున బోధిస్తున్న సంగతి తెలిసిందే. నైతిక విలువలతో కూడిన విద్య ద్వారానే సమగ్ర విద్యా వికాసం సాధ్యమని నమ్మిన ప్రభుత్వం చేస్తున్న కృషిలో భాగస్వామి కావడం పట్ల చాగంటి సంతోషం వ్యక్తం చేశారు. భేటీ ముగిసిన అనంతరం మంత్రి లోకేశ్ స్వయంగా చాగంటి గారిని కారు వద్దకు వచ్చి వినయపూర్వకంగా సాగనంపారు.

# మాజీ గవర్నర్ డీవై పాటిల్ కన్నుమూత

**కొల్హాపూర్ లో తుదిశ్వాస విడిచిన డీవై పాటిల్**

**వయోభారం వల్ల ఎదురైన అనారోగ్య సమస్యలతో కన్నుమూత**

**దేశ విద్యారంగానికి విశేష సేవలు**

త్రిపుర, బీహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల మాజీ గవర్నర్ డీవై పాటిల్ కన్నుమూశారు. వయోభారం వల్ల ఎదురైన ఆరోగ్య సమస్యలతో మహారాష్ట్రలోని కొల్హాపూర్ లో ఆయన తుదిశ్వాస విడిచారు. ఆయన వయసు 90 సంవత్సరాలు. ఆయన మృతి పట్ల పలువురు ప్రముఖులు సంతాపం తెలిపారు. విద్య, వైద్యం, ప్రజాసేవా రంగాలలో ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని వ్యాఖ్యానించారు. 1935 అక్టోబర్ 22న జన్మించిన డీవై పాటిల్ దేశ విద్యా రంగానికి విశేష సేవలందించారు. ఆయన స్థాపించిన 'డీవై పాటిల్ గ్రూప్' ఆధ్వర్యంలో భారతదేశమంతటా 182కి పైగా విద్యా సంస్థలు, 7 డీమ్డ్ విశ్వవిద్యాలయాలు నడుస్తున్నాయి. మహారాష్ట్రలో ఎమ్మెల్యేగా రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన ఆయన, 2009 నుండి 2013 వరకు త్రిపుర గవర్నర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. అనంతరం బీహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలకు కూడా గవర్నర్‌గా సేవలందించారు. విద్యా, సామాజిక రంగాల్లో ఆయన చేసిన కృషికి గానూ 1991లో భారత ప్రభుత్వం ఆయనను 'పద్మశ్రీ' పురస్కారంతో సత్కరించింది.

# గుజరాత్‌లో చండీపుర వైరస్‌తో 22 మంది మృతి..

**శాండ్‌ఫ్లై కాటు ద్వారా వైరస్ వ్యాప్తి**

**15 ఏళ్లలోపు పిల్లలకు ఎక్కువ ప్రమాదం**

**జ్వరం తర్వాత మెదడుపై దాడి చేసే అవకాశం**

**టీకా, ప్రత్యేక మందు ప్రస్తుతం లేవు**

**లక్షణాలు కనిపిస్తే వెంటనే ఆసుపత్రికి వెళ్లాలి**

**కీటకాల నుంచి రక్షణే ప్రధాన నివారణ**

గుజరాత్‌లో చండీపుర వైరస్ మరోసారి కలకలం రేపుతోంది. ఈ వైరస్ కారణంగా ఇప్పటివరకు 22 మంది చిన్నారులు ప్రాణాలు కోల్పోయారు. మరో 35 మందికి వైరస్ సోకినట్లు నిర్ధారణ అయింది. సాధారణ జ్వరంలా మొదలయ్యే ఈ ఇన్‌ఫెక్షన్ కొన్ని గంటల్లోనే మెదడుపై తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం ఉండటంతో వైద్యులు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. అసలు చండీపుర వైరస్ అంటే ఏంటి? ఇది ఎలా వ్యాపిస్తుంది? లక్షణాలు ఏంటి? చికిత్స ఉందా? తెలుసుకుందాం..

**ఏంటీ వైరస్?** రాబ్డోవిరిడే కుటుంబానికి చెందినదే ఈ చండీపుర వైరస్ (సీహెచ్‌పీవీ). దీన్ని తొలిసారి 1965లో భారత్‌లో గుర్తించారు. వర్షాకాలంలో ఎక్కువగా కనిపించే శాండ్‌ఫ్లై (ఇసుక ఈగ) వల్ల ఇది వ్యాపిస్తుంది. మనుషుల నుంచి మనుషులకు ఈ వైరస్ సోకినట్లు ఇప్పటివరకు ఆధారాలు లేవు.

**ఎవరికి ఎక్కువ ప్రమాదం?** ఈ వైరస్ ఎక్కువగా 15 ఏళ్లలోపు చిన్నారులపై ప్రభావం చూపుతుంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో, శాండ్‌ఫ్లైలు ఎక్కువగా ఉండే చోట్ల ప్రమాదం అధికంగా ఉంటుంది. వర్షాకాలంలో ఈగల సంఖ్య పెరగడంతో వైరస్ వ్యాప్తి కూడా ఎక్కువగా కనిపిస్తుంది.

**మొదట కనిపించే లక్షణాలు ఏవి?** ప్రారంభంలో ఈ వైరస్‌ను గుర్తించడం కాస్త కష్టం. ఎందుకంటే మొదట సాధారణ వైరల్ జ్వరంలాగే కనిపిస్తుంది. జ్వరం, తలనొప్పి, వాంతులు, విరేచనాలు, నీరసం, ఫ్లూ లక్షణాలు ఉంటాయి. ఈ దశలో చాలామంది సాధారణ జ్వరంగా భావించే అవకాశం ఉంటుంది.

**ఎందుకు ప్రమాదకరం?** కొంతమంది చిన్నారుల్లో వైరస్ చాలా వేగంగా మెదడుపై దాడి చేస్తుంది. దీంతో మెదడు వాపు (ఎన్‌సెఫలైటిస్) వస్తుంది. ఆ తర్వాత పరిస్థితి గంటల వ్యవధిలోనే విషమించవచ్చు.

**తీవ్రమైన లక్షణాలు ఇవీ..** మూర్ఛ, స్పృహ కోల్పోవడం, కోమాలోకి వెళ్లడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందుల వంటి తీవ్రమైన లక్షణాలు కనిపిస్తాయి. కొన్ని కేసుల్లో ఆసుపత్రిలో చేరిన 48 నుంచి 72 గంటల్లోనే ప్రాణాపాయం సంభవించే అవకాశం ఉందని వైద్యులు చెబుతున్నారు.

**చికిత్స ఉందా?** ప్రస్తుతం చండీపుర వైరస్‌కు ప్రత్యేకంగా పనిచేసే మందు లేదు. టీకా కూడా అందుబాటులో లేదు. రోగికి కనిపించే లక్షణాలను బట్టి చికిత్స అందిస్తారు. శ్వాస, రక్తపోటు వంటి కీలక అవయవాల పనితీరును నిలకడగా ఉంచే ప్రయత్నం చేస్తారు. అందుకే లక్షణాలు కనిపించగానే ఆలస్యం చేయకుండా ఆసుపత్రికి తీసుకెళ్లడం కీలకం.

# ఆలస్యం చేస్తే చాలా కష్టం.. జనన మరణాల నమోదుకు కొత్త రూల్స్..

**ఆలస్యంగా చేసే రిజిస్ట్రేషన్లకు కఠినమైన నిబంధనలు**

**రెండేళ్లు దాటితే జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఉత్తర్వులు అవసరం**

**దేశంలో 99 శాతానికి పైగా పెరిగిన జనన, మరణాల నమోదు**

**గుర్తింపు మోసాలను అరికట్టడమే లక్ష్యమని తెలిపిన కేంద్రం**

దేశంలో జనన మరణాల నమోదు ప్రక్రియను మరింత పటిష్ఠం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన కీలక బిల్లుకు పార్లమెంట్ ఆమోద ముద్ర వేసింది. జనన మరణాల నమోదు (సవరణ) బిల్లు-2026కు మంగళవారం రాజ్యసభ ఆమోదం తెలిపింది. లోక్‌సభలో ఇదివరకే ఆమోదం పొందిన ఈ బిల్లు, త్వరలోనే చట్టరూపం దాల్చనుంది. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ ఈ బిల్లును సభలో ప్రవేశపెట్టారు. తాజా సవరణల ప్రకారం, జనన లేదా మరణ ధ్రువీకరణ పత్రాలను ఆలస్యంగా నమోదు చేయాలంటే కఠిన నిబంధనలు వర్తిస్తాయి. ఘటన (పుట్టిన లేదా మరణించిన) జరిగిన ఏడాది తర్వాత (రెండేళ్ల లోపు) నమోదు చేయాల్సి వస్తే జిల్లా మేజిస్ట్రేట్ లేదా సబ్-డివిజనల్ మేజిస్ట్రేట్ నుంచి ముందస్తు అనుమతి పొందడం తప్పనిసరి. ఒకవేళ రెండేళ్లు దాటిన పక్షంలో, ఫస్ట్ క్లాస్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఉత్తర్వులు ఉంటేనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తవుతుంది. ఈ సందర్భంగా మంత్రి నిత్యానంద రాయ్ మాట్లాడుతూ, జనన మరణాలను నిర్ణీత సమయంలోగా నమోదు చేయడాన్ని ప్రోత్సహించడంతో పాటు, తప్పుడు సమాచారం, అవకతవకలను అరికట్టడమే ఈ బిల్లు ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 3.5 లక్షల రిజిస్ట్రేషన్ యూనిట్లు అందుబాటులో ఉన్నాయని, 2014లో 86.6 శాతంగా ఉన్న జననాల నమోదు 2024 నాటికి 99 శాతానికి పైగా చేరిందని ఆయన వివరించారు. అదేవిధంగా మరణాల నమోదు 72.5 శాతం నుంచి 99.4 శాతానికి పెరిగిందని మంత్రి వెల్లడించారు. బిల్లుపై జరిగిన చర్చలో భాగంగా బీజేపీ ఎంపీ దర్శన సింగ్ మాట్లాడుతూ, ఈ కొత్త సవరణలు వ్యవస్థను మరింత సరళంగా, పారదర్శకంగా మారుస్తాయని కొనియాడారు. అయితే, రెండేళ్ల తర్వాత జ్యుడీషియల్ మేజిస్ట్రేట్‌ను ఆశ్రయించాలనే నిబంధనపై బీజేడీ ఎంపీ డాక్టర్ సంతృప్త్ మిశ్రా కొంత ఆందోళన వ్యక్తం చేశారు. ఇది ఇప్పటికే పనిభారంతో ఉన్న న్యాయస్థానాలపై మరింత ఒత్తిడి పెంచుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. వైసీపీ, కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్, బీఆర్ఎస్, అన్నాడీఎంకే సహా పలు పార్టీల సభ్యులు ఈ బిల్లుకు మద్దతు తెలిపారు.

# చర్చలకు రాకుండా మోసపూరిత వ్యవహారం

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్ నాయకత్వానికి అల్టిమేటం ఇచ్చారు. అమెరికాతో ఒప్పందం చేసుకోవాలని.. అలాకాకపోతే పూర్తిగా లొంగిపోవాలని తేల్చి చెప్పారు. సోమవారం తన సొంత సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ ది ట్రూత్ సోషల్‌లో ఓ సుదీర్ఘ పోస్టు పెట్టారు. ఆ పోస్టులో ఇరాన్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఇరాన్ మోసపూరితంగా వ్యవహరిస్తోందని అన్నారు. ఇరాన్ చర్చల కోసం తమను ప్రాధేయపడిందని, ఇప్పుడు బహిరంగంగా చర్చలు కుదరవంటోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇరాన్ దీన్ని అంగీకరించినా.. అంగీకరించకపోయినా.. దశాబ్దాలుగా వాళ్లు సృష్టించిన ఓ సమస్యకు పరిష్కారం గురించి మేము మాట్లాడుతున్నాం. హోర్ముజ్‌పై తమ నియంత్రణ కొనసాగుతుందని ఇరాన్ నాయకత్వం ఎప్పటిలాగే వ్యర్థమైన మాటలు చెబుతోంది. కానీ, హోర్ముజ్ జలసంధి ఇప్పటికే అమెరికా నియంత్రణలో ఉంది. హోర్ముజ్ 'ది యునైటెడ్ స్టేట్స్ వాల్ ఆఫ్ స్టీల్' కంట్రోల్‌లో ఉంది. జలసంధిలో ప్రయాణం పూర్తిగా అమెరికా ఇష్టాయిష్టాలపైనే ఆధారపడి ఉంటుంది. ఇరాన్ వద్ద ఎప్పటికీ అణ్వాయుధం ఉండదు' అని స్పష్టం చేశారు. పశ్చిమాసియాలో యుద్ధాన్ని ముగించడం కోసం అమెరికా పెట్టిన షరతులను ఇరాన్ అంగీకరించట్లేదు. ఈ నేపథ్యంలోనే టెహ్రాన్‌ను టార్గెట్ చేసేందుకు కొత్త మార్గాలు వెతకాలని అమెరికా సెంట్రల్ కమాండ్ తమ బలగాలకు ఈ-మెయిల్ పంపినట్లు తెలుస్తోంది. ఇరాన్‌పై ఒత్తిడి తెచ్చి, దాని అణు కార్యక్రమాలను నిలిపివేసేలా చేయడం కోసం వినూత్న, సంప్రదాయేతర సూచనలు ఇవ్వాలని కోరినట్లు సమాచారం. దీంతో ఇప్పటి వరకు టెహ్రాన్‌పై దాడులకు వాషింగ్టన్ అమలు చేసిన వ్యూహాన్ని సెంట్రల్ కమాండ్ అధికారులు పునఃపరిశీలిస్తున్నారని సమాచారం. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ అమెరికా మీడియా కథనాలు వెల్లడించాయి. ఇరాన్‌పై భారీ స్థాయిలో దాడులు చేపడతామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ గతవారం హెచ్చరించిన సంగతి తెలిసిందే. అయితే, సౌదీ అరేబియా యువరాజు మహమ్మద్ బిన్ సల్మాన్ జోక్యంతో భీకర దాడుల నుంచి ట్రంప్ వెనక్కి తగ్గారు. కాగా.. అధ్యక్షుడి హెచ్చరికల కంటే ముందే అమెరికా సెంట్రల్ కమాండ్ తమ బలగాలకు ఈ-మెయిల్ పంపించినట్లు తెలుస్తోంది. ఇరాన్‌ను తిరిగి చర్చలకు తీసుకురావడమే లక్ష్యంగా అమెరికా కొన్ని వారాలుగా నిరంతర వైమానిక దాడులు చేస్తూనే ఉంది. అయినప్పటికీ ఒప్పందం కుదిరే సూచనలు కనిపించకపోవడంతో.. టెహ్రాన్‌ను శిక్షించడంపై అగ్రరాజ్యం ఇప్పుడు దృష్టి సారించినట్లు సమాచారం.ఒప్పందంపై తుది నిర్ణయానికి రావడానికి ఇరాన్‌కు 'చివరి అవకాశం' ఇచ్చామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు. రెండో ప్రపంచ యుద్ధం సమయంలో చేపట్టిన దాడులకంటే తీవ్రంగా ఇరాన్‌పై విరుచుకుపడడానికి తమ దళాలు సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు. కానీ యుద్ధం ముగింపునకు దౌత్య మార్గాలు అనుసరించాలని ఇరాన్‌తో సహా సౌదీ అరేబియా, యూఏఈ, ఖతార్ చేసిన అభ్యర్థనల మేరకు సైనిక దాడిని నిలిపివేశామన్నారు. ప్రస్తుతం ఇరుదేశాల ప్రతినిధుల మధ్య సంప్రదింపులు కొనసాగుతున్నాయన్నారు. ఈ అవకాశాన్ని వారు వినియోగించుకోకపోతే ఇక టెహ్రాన్‌ను వదిలే సమస్యే లేదన్నారు. మరోవైపు మంగళవారం తెల్లవారుజామున కువైట్, ఇరాక్‌లోని అమెరికా స్థావరాలపై ఐఆర్‌జీసీ డ్రోన్ దాడులు చేపట్టింది.

# జల్‌జీవన్ పనుల్లో వేగం పెంచండి

ఆదేశించారు. తీర ప్రాంతాల తాగునీటికి జల్ జీవన్‌తో భద్రత కల్పించాలని వెల్లడించారు. లక్ష్యం దిశగా అమరజీవి జలధార మెగా వాటర్ గ్రిడ్ ప్రాజెక్టుల పనులు వచ్చాయని తెలిపారు. రెండు ప్రాజెక్టుల కింద రూ.270 కోట్ల విలువైన పనులు పురోగతిలో ఉన్నాయని అన్నారు. ఆయా నిర్మాణాల పనులను వేగవంతం చేశామని పవన్ కల్యాణ్ చెప్పుకొచ్చారు. 400 కిలోమీటర్లకు పైగా పైప్‌లైన్ నిర్మాణం పూర్తి చేశామని వివరించారు. నాణ్యత ప్రమాణాలను స్వయంగా తాను పరిశీలిస్తానని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

# ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు బోల్తా

ఈ ఘటనలో లారీ డ్రైవర్ కాళ్లకు తీవ్ర గాయాలు కావడంతో అతడిని కూడా చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు. ఆయిల్ ట్యాంకర్‌లో సుమారు 400 లీటర్ల డీజిల్ ఉంది. ఈ డీజిల్ ట్యాంక్‌కి షార్ట్ సర్క్యూట్ అయ్యి ఉంటే ప్రమాద స్థాయి తీవ్రంగా ఉండేది. సమాచారం అందుకున్న గన్నవరం డీఎస్పీ ధర్మేంద్ర, హనుమాన్ జంక్షన్, ఆత్కూరు పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.

# నాకు అంత సమయం లేదు!

ఎన్నికల ఫలితాల అనంతరం ప్రశాంత్ కిశోర్ విపక్ష పార్టీల తీరుపై కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో విపక్షాల ఐక్యత కోసం తాను పని చేయాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. తనకు అంత సమయం లేదని, బీహార్ రాష్ట్ర సమగ్ర అభివృద్ధే తన ప్రధాన అజెండా అని పీకే పేర్కొన్నారు."ఇకపై బంకీపుర్ నియోజకవర్గ ప్రజలు తమ ప్రజాప్రతినిధి విషయంలో తలదించుకోవాల్సిన అవసరం ఉండదు. రాబోయే మూడు నెలల్లోనే నియోజకవర్గంలో స్పష్టమైన మార్పును చూపిస్తాను. స్థానిక స్థాయిలో అవినీతిని అంతం చేస్తానని హామీ ఇస్తున్నాను" అని ఆయన తెలిపారు. ప్రజలు కులమతాలకు అతీతంగా ఓటు వేయడం వల్లే ఈ విజయం సాధ్యమైందని, మొత్తం 422 పోలింగ్ బూత్‌లలో మూడింట రెండొంతుల బూత్‌లలో బీజేపీ ఓటమి పాలైందని ఆయన విశ్లేషించారు. బీహార్ రాష్ట్రానికి సమర్థవంతమైన ముఖ్యమంత్రిని అందించడమే తన లక్ష్యమని ప్రశాంత్ కిశోర్ స్పష్టం చేశారు. "వలసల నివారణ, విద్యను ప్రోత్సహించడం, భారీగా ఉద్యోగ అవకాశాలు కల్పించడం వంటి లక్ష్యాలతో పనిచేసే ప్రభుత్వం రాష్ట్రానికి ఎంతో అవసరం. ప్రభుత్వ పాఠశాలల్లో స్థితిగతుల్లో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తాను. ఒకవేళ అది సాధ్యం కాకపోతే, పేద విద్యార్థులు కార్పొరేట్ పాఠశాలల్లో చదువుకునేలా తగిన వసతులు కల్పిస్తాను" అని ఆయన హామీ ఇచ్చారు.

# నగరంలో పెద్ద ఎత్తున కల్తీ మసాలాల తయారీ

ఆహార కల్తీకి పాల్పడుతున్న వారిపై ఉక్కుపాదం మోపుతున్న హెచ్ -ఫాస్ట్ అధికారులు భారీ ఆపరేషన్ నిర్వహించి పెద్ద ఎత్తున మసాలా దినుసులు స్వాధీనం చేసుకున్నారు. నగరంలో పలు చోట్ల తనిఖీలు చేపట్టి 25 టన్నుల కల్తీ మసాలా దినుసులు స్వాధీనం చేసుకున్నట్టు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ తెలిపారు. 13 మసాలా వ్యాపార సంస్థల్లో సోదాలు నిర్వహించి.. 25.3 టన్నుల కల్తీ మసాలా దినుసులు, 89.15 టన్నుల ముడిపదార్థాలను స్వాధీనం చేసుకున్నట్టు చెప్పారు. 3 క్రిమినల్ కేసుల్లో ముగ్గురు నిందితులను అరెస్టు చేసినట్టు చెప్పారు. సింథటిక్ రంగులు, క్లాత్ డైలు, టాల్కమ్ పౌడర్లు, ఇండస్ట్రియల్ కలర్స్, రైస్ బ్రాన్ అయిల్ నకిలీ మసాలాల్లో వినియోగించినట్టు గుర్తించామన్నారు. కల్తీ మసాలాల వల్ల ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదముందని హెచ్చరించారు. కల్తీ ఆహార పదార్థాల కేసులపై త్వరలో ప్రత్యేక సిట్ ఏర్పాటు చేస్తామని సజ్జనార్ తెలిపారు. ఈ మేరకు హైదరాబాద్ కల్తీ మసాలా తయారీముఠా కేసులో హైదరాబాద్ పోలీసులు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ కేసులో సిట్ ఏర్పాటు చేయాలని నిర్ణయించామని హైదరాబాద్ సీపీ సజ్జనార్ ప్రకటించారు. ప్రమాదకర రసాయనాలతో టన్నుల మసాలా దినుసులను తెలుగు రాష్ట్రాలకు ఈ ముఠా సరఫరా చేస్తోందని తెలిపారు. సిట్ ఏర్పాటు చేసి సమగ్ర దర్యాప్తు చేస్తామని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో కల్తీ మసాలాల తయారీ కేంద్రాలపై హెచ్ -ఫాస్ట్ మెరుపు దాడులు చేసిందని సీపీ పేర్కొన్నారు. 13 మసాలా వ్యాపార సంస్థల్లో తనిఖీలు నిర్వహించామని తెలిపారు. ప్రజల సమాచారం ఆధారంగా ప్రత్యేక డ్రైవ్ చేపట్టామని చెప్పుకొచ్చారు. 25 టన్నులకుపైగా కల్తీ మసాలాలు స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. కల్తీ మసాలాల కేసుల్లో ముగ్గురిని అరెస్ట్ చేశామని అన్నారు. మైలార్‌దేవ్‌పల్లి, బాలాపూర్ పోలీస్ స్టేషన్లలో మూడు కేసులు నమోదు అయ్యాయని వెల్లడించారు. వాము, జీలకర్ర, లవంగం, షాజీరా, ఆవాలు సహా పలు మసాలాల్లో కల్తీ చేసినట్లు గుర్తించామని తెలిపారు. ఫ్యాబ్రిక్ డైలు, సింథటిక్ కలర్స్‌తో మసాలాలు తయారీ చేస్తున్నారని సీపీ సజ్జనార్ తెలిపారు. టాల్కమ్ పౌడర్, ఇండస్ట్రియల్ డైలు, రైస్ బ్రాన్ ఆయిల్ వినియోగిస్తున్నట్లు గుర్తించామని చెప్పారు. మసాలాలకు మెరుపు కోసం హానికర రసాయనాలను వినియోగిస్తున్నారని తెలిపారు. రంగులు వేసి నాణ్యమైన మసాలాల మాదిరిగా విక్రయిస్తున్నారని చెప్పుకొచ్చారు. 89 టన్నులకుపైగా ముడి పదార్థాలు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఆహార భద్రత చట్టం కింద కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కల్తీ మసాలాల నమూనాలను ల్యాబ్ పరీక్షలకు పంపామని వెల్లడించారు. కల్తీ ఆహారం వల్ల కాలేయం, మూత్రపిండాలకు ముప్పు పొంచి ఉందని సీపీ సజ్జనార్ హెచ్చరించారు.

# నంద్యాలలో సబ్సిడీ బియ్యం విక్రయ కేంద్రాన్ని ప్రారంభించిన

## రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్ మరియు జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనంజయ్





**నంద్యాల సిటీ బ్యూరో ఆగస్టు 04 ( నంది పత్రిక )** సామాన్య, నిరుపేద ప్రజలకు ఆర్థిక భారం తగ్గించి నాణ్యమైన బియ్యాన్ని సరసమైన ధరలకే అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం 'మార్కెట్ ఇంటర్వెన్షన్ ప్రోగ్రామ్' (ఎంఐపి) ద్వారా తక్కువ ధరకే బియ్యం విక్రయ కేంద్రాన్ని ప్రారంభించిందని రాష్ట్ర న్యాయశాఖ , మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. ఈరోజు నంద్యాల శ్రీనివాస్ నగర్‌లోని రైతు బజార్ (టీటీడీ కల్యాణ మండపం సమీపంలో) బియ్యం తగ్గింపు ధరల విక్రయ కేంద్రాన్ని మంత్రి ఎన్ఎండి ఫరూక్, నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్, అడిషనల్ జిల్లా మేజిస్ట్రేట్ సూరజ్ ధనంజయ్ గనోర్ ముఖ్య అతిథులుగా హాజరై, రిబ్బన్ కత్తిరించి అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ స్టీమ్ బియ్యం (బీపీటీ) కిలో రూ. 52 రూపాయలు (బహిరంగ మార్కెట్ ధర రూ. 62 రూపాయలు ఉంది), రా బియ్యం (బీపీటీ) కిలో రూ. 50 రూపాయలు (బహిరంగ మార్కెట్ ధర రూ. 58 రూపాయలుగా ఉంది). ఈ సబ్సిడీ బియ్యం పథకం రేషన్/బియ్యం కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి వర్తిస్తుందని తెలిపారు. బియ్యం కొనుగోలు చేసే ప్రతి వినియోగదారుడు తమ ఆధార్ నంబరును తప్పనిసరిగా తెలియజేయాలని. ఒక బియ్యం కార్డుకు నెలకు గరిష్టంగా 10 కిలోల బియ్యం మాత్రమే అందజేయబడుతుందని అన్నారు. నంద్యాల జిల్లాలో 2 రైతు బజార్లలో మరియు 3 గుర్తించిన రైస్ మిల్ అవుట్‌లెట్లలో ఆగస్టు 4 నుండి విక్రయాలు ప్రారంభించామని తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరల కంటే ఎక్కువ వసూలు చేయకూడదని అన్నారు . నిబంధనలకు లోబడి అత్యంత నాణ్యమైన బియ్యాన్ని మాత్రమే సరఫరా చేయాలని నాసిరకం బియ్యం అమ్మితే కఠిన చర్యలు ఉంటాయిని తెలిపారు . కేంద్రంలో ధరల పట్టిక, స్టాక్ వివరాలు, పని వేళలు స్పష్టంగా ప్రదర్శించాలని వినియోగదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా స్టాక్ నిరంతరం అందుబాటులో ఉంచాలని సివిల్ సప్లైస్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్, ఆర్డీవో విశ్వనాథ్, నంద్యాల మున్సిపల్ కమిషనర్ శేషన్న, ఎమ్మార్వోలు శ్రీనివాసులు, శ్రీవాణి, ది నంద్యాల రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, పౌర సరఫరాల శాఖ (సివిల్ సప్లైస్) అధికారులు, రైతుబజార్ అధికారులు మరియు స్థానిక టీడీపీ నాయకులు పాల్గొన్నారు.





## విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను సంస్థలో విలీనం చేయాలి,

### పి సుదర్శన్ రెడ్డి వేస్ రివిజన్, పాత పెన్షన్ పరిష్కారంనకూ, ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి...



విద్యుత్ ఉద్యోగుల న్యాయమైన సమస్యల పరిష్కారం కొరకు, రాష్ట్ర కమిటీ దశల వారీ ఆందోళనలో భాగంగా ఈరోజు స్ట్రగుల్ కమిటీ రాష్ట్ర చైర్మన్ సుదర్శన రెడ్డి యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షులు కామనురు శ్రీనివాసుల రెడ్డి ఆధ్వర్యంలో చలో10ఆగష్టు విజయవాడ పోస్టర్స్ ఆవిష్కరించారు ముఖ్యంగా కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ కార్మికులను సంస్థల విలీనం చేయాలని కరువు భత్యం బకాయిలు, 2024 వేతన సవరణ, అలాగే అన్ని స్థాయిలలో ఉద్యోగ నియామకాలు చేపట్టాలని, సుదీర్ఘ కాలంగా పెండిగ్ లో పాత పెన్షన్, సమస్యలు పరిష్కారం చేయాలని వారు కోరారు. సమస్యలు పరిష్కారం కాకుంటే, ప్రకటించిన ఆందోళనా కార్యక్రమాలు యధాతథంగా కొనసాగిస్తామని, అలాగే 10ఆగస్టులో చలో విజయవాడ ఆందోళన కార్యక్రమము నకు పెద్ద ఎత్తున ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికులు సిద్ధంగా వున్నారని, యాజమాన్యం మరియు ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యుత్ ఉద్యోగుల, కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు సురేంద్ర కడప డివిజన్ నాయకులు, శివ ప్రసాద్ రెడ్డి, దానం నందీశ్వర్ రెడ్డి, నాగరాజా, కాంట్రాక్టు ఉద్యోగుల నాయకులు, జయచంద్ర రెడ్డి, నూర్ భాష, తదితర నాయకులు , ఉద్యోగులూ పాల్గొన్నారు

## జిఓ 102తో మెడికల్ విద్యార్థుల భవిష్యత్తుకు తీవ్ర నష్టం:

### సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కామనురు శ్రీనివాసులురెడ్డి

**కడప:** రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జూలై 30, 2026న వైద్య ఆరోగ్య శాఖ ద్వారా విడుదల చేసిన జిఓ నెంబర్ 102 తో మెడికల్ విద్యార్థుల భవిష్యత్తుకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కామనురు శ్రీనివాసులురెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. కడప నగరంలోని సిపిఎం జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రభుత్వం వెంటనే జిఓ 102ను రద్దు చేసి, పాత జిఓ 151 ప్రకారమే నీట్ ఎంబీబీఎస్/బీడీఎస్ అడ్మిషన్ల కౌన్సెలింగ్‌ను పారదర్శకంగా నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు.

**జిఓ 102 వల్ల జరిగే నష్టాలు & ప్రధాన లోపాలు:**

**రిజర్వేషన్ వర్గాల అభ్యర్థులకు తీవ్ర అన్యాయం:** పాత పద్ధతి జిఓ 151: ప్రతిభ కలిగిన బిసి, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు తమ మెరిట్ మార్కుల ఆధారంగా ఓపెన్ కేటగిరీ (ఓ సి)సీటును సాధిస్తే, వారిని సాధారణ సీటు కిందనే పరిగణించేవారు. దీనివల్ల రిజర్వేషన్ కోటా సీట్లు ఖాళీగా ఉండి, తక్కువ ర్యాంకు ఉన్న ఇతర రిజర్వుడు విద్యార్థులకు ఆ సీట్లు లభించేవి.కొత్త పద్ధతి (జిఓ 102): "ఆల్ ఆప్షన్స్" విధానాన్ని తొలగించడం/సవరించడం వల్ల, ఓపెన్ కేటగిరీలో సీటు పొందగలిగే మెరిట్ ఉన్న రిజర్వేషన్ విద్యార్థులను కూడా రిజర్వుడ్ కేటగిరీ కిందనే జమకట్టే ప్రమాదం ఉంది. దీనివల్ల అసలైన రిజర్వేషన్ల ఉద్దేశం దెబ్బతిని, ఇతర పేద/వెనుకబడిన అభ్యర్థులు లబ్ధి పొందే అవకాశాన్ని కోల్పోతారు.హైకోర్టు ఆదేశాలకు విరుద్ధం: 2019లో మెడికల్ అడ్మిషన్ల వివాదంపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు నియమించిన ఆరుగురు సభ్యుల నిపుణుల కమిటీ నివేదిక ఆధారంగా జీఓ 151ని తెచ్చారు. ప్రస్తుత జీఓ 102 కోర్టు తీర్పు మరియు నిపుణుల కమిటీ స్ఫూర్తికి పూర్తిగా విరుద్ధంగా ఉంది.కౌన్సెలింగ్‌లో తీవ్ర గందరగోళం: డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ ద్వారా జరిగే అడ్మిషన్లలో ఈ కొత్త నిబంధనల వల్ల విద్యార్థులు, తల్లిదండ్రులు తీవ్ర అయోమయానికి గురవుతున్నారు. మెరిట్ ఉన్న అభ్యర్థులకు కూడా మంచి కళాశాలల్లో సీట్లు పొందే హక్కు భంగమవుతోంది.జిఓ 102ను తక్షణమే ఉపసంహరించుకోవాలి మరియు జీఓ 151 ప్రకారమే కౌన్సెలింగ్ ప్రక్రియను నిర్వహించాలి.నీట్ అర్హత సాధించిన విద్యార్థులు కౌన్సెలింగ్‌లో అన్ని ఆప్షన్లను తప్పనిసరిగా పెట్టుకునేలా స్పష్టమైన నిబంధనలు అమలు చేయాలి.2వ, 3వ విడత కౌన్సెలింగ్‌లలో విద్యార్థులకు వెబ్ ఆప్షన్లను మార్చుకునే సంపూర్ణ అవకాశం కల్పించాలి. విద్యార్థులను, తల్లిదండ్రులను గందరగోళానికి గురిచేసేలా ఈ జీఓను తీసుకురావడం వెనుక దురుద్దేశం దాగి ఉందనే అనుమానాలు ఉన్నాయని, విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటమాడకూడదని ఈ సందర్భంగా శ్రీనివాసులురెడ్డి హెచ్చరించారు.



## కడప నగరానికి శాశ్వత తాగునీటి పరిష్కారం చూపాలి

### గండిలో ఎండిపోయిన బావులను పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ కడప అసెంబ్లీ కోఆర్డినేటర్ బండి జకరయ్య





కడప నగర ప్రజల తాగునీటి సమస్యను పరిష్కరించడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని కాంగ్రెస్ పార్టీ కడప అసెంబ్లీ కోఆర్డినేటర్ బండి జకరయ్య తీవ్రంగా విమర్శించారు. మంగళవారం కాంగ్రెస్ నాయకులు గండి ప్రాంతంలోని నీటి పంప్ హౌస్, బావులను పరిశీలించారు.1940 సంవత్సరంలో శేషయ్య వాటర్ వర్క్స్, గండి పేరుతో ఏర్పాటు చేసిన ఈ నీటి వనరులు ప్రస్తుతం నీరు లేక ఎండిపోయిన పరిస్థితిలో ఉన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పెన్నా నదిలో నీరు లేక నది ఎడారిని తలపిస్తోందని, పెన్నా పరివాహక ప్రాంతంలోని బావులు కూడా పూర్తిగా ఎండిపోయాయని తెలిపారు.అధికారుల ప్రకటనల ప్రకారం 31-07-2026న మైలవరం ప్రాజెక్టు నుంచి కడప నగర తాగునీటి అవసరాల కోసం 200 క్యూసెక్కుల నీటిని విడుదల చేసినప్పటికీ, పెన్నా నదిలో 4-8-2026 నాటికి నీరు గండికి చేరలేదు.

**లింగంపల్లి వద్ద పెన్నా నదిపై చెక్ డ్యామ్ నిర్మాణం వెంటనే చేపట్టాలి** కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పెన్నా నదిపై లింగంపల్లి వద్ద చెక్ డ్యామ్ నిర్మాణానికి అనుమతులు, రూ.75 లక్షలుమంజూరు చేసినప్పటికీ, 2014 నుండి ఇప్పటి వరకు వచ్చిన ప్రభుత్వాలు నిర్మాణ పనులు పూర్తి చేయకపోవడం దురదృష్టకరమని ఆయన అన్నారు. లింగంపల్లి చెక్ డ్యామ్ నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోందన్నారు.డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి హయాంలో రూపొందించిన తాగునీటి ప్రణాళికను అమలు చేయాలి. 2004-2009 మధ్య కాంగ్రెస్ ముఖ్యమంత్రి దివంగత డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి కడప నగరానికి శాశ్వత తాగునీటి సరఫరా కోసం , ఇతర ప్రాంత ప్రయోజనం కోసం సోమశిల బ్యాక్ వాటర్ (కుడుములూరు, ఒంటిమిట్ట మండలం సమీపం) నుంచి నీటిని తీసుకురావడానికి ప్రణాళిక రూపొందించారని, పెద్ద పైపులైన్ పనులు కూడా చేపట్టారని బండి జకరయ్య తెలిపారు. అనంతర ప్రభుత్వాలు ఆ ప్రాజెక్టును కొనసాగించకపోవడం వల్ల కడప ప్రజలు నీటి సమస్యను ఎదుర్కొంటున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మైనారిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కమల్ బాషా, కేకేసీ జిల్లా చైర్మన్ దాసరి శ్రీనివాసులు, డి.సి.సి. ప్రధాన కార్యదర్శి పాల్ సుధాకర్, అట్లూరు మండల అధ్యక్షుడు శీలం గంగయ్య, కేకేసీ కడప నగర చైర్మన్ షమీర్ హుస్సేన్, 43వ డివిజన్ ఇన్‌చార్జి షేక్ జబీర్ అలీ తదితరులు పాల్గొన్నారు

## ఇంటింటికి తిరిగి సమస్యలు తెలుసుకుంటున్న ఎస్టి సెల్ రాష్ట్ర కార్యదర్శి రవీంద్ర నాయక్.

**బేతంచెర్ల ఆగస్టు 4 ( నందిపత్రిక ).** ప్రతి ఇంటిలో ఆత్మీయ పలకరింపు.ప్రతి హృదయంలో తెలుగుదేశం. అనే నినాదంతో కస్టర్10 ఇంచార్జి. ఎన్ రవీందర్ నాయక్ మంగళవారం నాడు మండ్ల వాని పల్లె గ్రామములో ప్రతి ఇంటికి టిడిపి కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగి పేదల సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కారం మార్గంగా పనిచేయాలని టిడిపి కార్యకర్తలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు యనమల మధుసూదన్, మద్దయ్య మాదిగ పిల్లి నాగశేషులు, చింతకాయల విజయకుమార్,సప్పపోగుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు



## హోండా ద్విచక్ర వాహన షోరూమ్‌లో తనిఖీలు

### పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ (పీపీపీ) పై అవగాహన కల్పించిన ఎంవిఐ.క్రాంతి కుమార్.



**బేతంచెర్ల ఆగస్టు 4 ( నందిపత్రిక ).** బేతంచెర్ల పట్టణంలో గల హోండా ద్విచక్ర వాహనాల షోరూమ్‌ను, డోన్ మోటార్ వాహనముల తనిఖీ అధికారి టి. క్రాంతి కుమార్మంగళవారం సందర్శించారు.షోరూమ్‌లో నిర్వహిస్తున్న కార్యకలాపాలు, సంబంధిత రికార్డులు,చట్టబద్ధ పత్రాలను తనిఖీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా షోరూమ్ యాజమాన్యం మరియు సిబ్బందికి పీపీపీ (పాజిటివ్ పబ్లిక్ పెర్సెప్షన్ –సానుకూల ప్రజాభిప్రాయం) గురించి అవగాహన కల్పించారు. వాహనం విక్రయించిన అనంతరం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున వినియోగ దారులకు ఫోన్ కాల్ వెళ్లి, డీలర్ వాహనంపై నిర్ణయించిన ధరకు అదనంగా లేదా అనవసరంగా ఎలాంటి ఛార్జీలు వసూలు చేశారా? అనే విషయంపై అభిప్రాయాన్ని తెలుసు కుంటారని వివరించడం జరిగింది.వాహన కొనుగోలు దారుల నుండి,ఎట్టి పరిస్థితులలోనూ అనధికారికంగా లేదా అదనపు ఛార్జీలు వసూలు చేయరాదని, ప్రతి లావా దేవీని పారదర్శకంగా నిర్వహించాలని, వినియోగ దారులకు నాణ్యమైన సేవలు అందించి, ప్రభుత్వ ఫీడ్‌బ్యాక్ కాల్ సందర్భంగా,సానుకూల స్పందన వచ్చేలాగా చర్యలు తీసుకోవాలని సూచించారు.అనవసరమైన లేదా అదనపు రుసుములు వసూలు చేసినట్లు ఫిర్యాదులు అంది నట్లయితే, సంబంధిత డీలర్‌పై, మోటారు వాహనాల చట్టం మరియు అమలులో ఉన్న నిబంధనల ప్రకారం, తగిన చర్యలు తీసుకొన బడ తాయని హెచ్చరించడం జరిగింది.

## ప్రతి ఇంటిలో ఆత్మీయ పలకరింపు.

### ప్రతి హృదయంలో తెలుగు దేశం.

### 9 వరోజు బేతంచెర్ల పట్టణం 9-10 వార్డులలో.

### ఇంటింటికి తెలుగుదేశం బి పాల్గొన్న డోన్ ఎంఎల్ఏ కోట్ల.



**బేతంచెర్ల ఆగస్టు 4 ( నందిపత్రిక ).** తెలుగుదేశం పార్టీ చేపట్టిన "2 ఏళ్ల నమ్మకంసంక్షేమం, అభివృద్ధిఇంటింటికి తెలుగుదేశం" కార్యక్రమం 9 వరోజు బేతంచర్ల పట్టణంలోని 9 మరియు 10వ వార్డుల పరిధిలోని, హనుమాన్ నగర్ ,సంజీవ్ నగర్ ప్రాంతాల ప్రజల విశేష ఆదరణ మధ్య విజయవంతంగా సాగింది. ఈ కార్యక్రమంలో గౌరవ డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి పాల్గొని ఇంటింటికీ వెళ్లి, ప్రజలను కలుసుకుని వారి సమస్యలు,అవసరాలను తెలుసుకున్నారు.రాష్ట్ర ప్రభుత్వం గత రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించారు.ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటామని ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ప్రజలకు హామీ ఇచ్చారు.ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ సేవలు ప్రతి ఇంటికీ చేరేలా,పార్టీ శ్రేణులు మరింత చురుకుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ మండల కార్యదర్శులు బుగ్గన ప్రసన్నలక్ష్మి, ఉన్నం ఎల్ల నాగయ్య, వార్డు కౌన్సిల్ సభ్యుడు రామాంజనేయులు, పట్టణ, మండల స్థాయి అధికారులు,కూటమి నాయకులు,కార్య కర్తలు,టిడిపి సానుభూతి పరులు,అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



## ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ శాఖల్లో సంవత్సరాలుగా ఖాళీగా ఉన్న ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ ాా×దీూఖ రాష్ట్ర అధ్యక్షులు జగన్ రాథోడ్ డిమాండ్ చేశారు.మంగళవారం కడప కలెక్టరేట్‌లో డీఆర్వో మల్లిఖార్జునడుకు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా జగన్ రాథోడ్ మాట్లాడుతూ, రాష్ట్రంలోని సచివాలయ శాఖలు, రెవెన్యూ, విద్యాశాఖ, ఉన్నత విద్యాశాఖ, వైద్య ఆరోగ్యశాఖ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మున్సిపల్ పరిపాలన, అటవీ శాఖ, వ్యవసాయ శాఖ, నీటిపారుదల శాఖ, ట్రెజరీ, రిజిస్ట్రేషన్ శాఖ, రవాణా శాఖ, విద్యుత్ శాఖ, సామాజిక సంక్షేమ శాఖ, గిరిజన సంక్షేమ శాఖ, బీసీ సంక్షేమ శాఖ, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ, జైళ్ల శాఖ, అగ్నిమాపక శాఖ, న్యాయశాఖతో పాటు అన్ని ప్రభుత్వ కార్పొరేషన్లు, విశ్వవిద్యాలయాలు మరియు ప్రభుత్వ రంగ సంస్థల్లో వేలాది ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని అన్నారు.ఈ పోస్టులకు అప్పట్లో విద్యా అర్హతలు లేక ఆయా పోస్టు ఖాళీగా మిగిలి పోయాయాన్నారు.ఈ పోస్టులను అలానే ఖాళీగా ఉంచడం వల్ల రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్ హక్కులకు భంగం కలుగుతోందని, నిరుద్యోగ ఎస్సీ, ఎస్టీ యువత తీవ్ర అన్యాయానికి గురవుతున్నారని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అన్ని శాఖల్లోని బ్యాక్‌లాగ్ ఖాళీలపై శాఖల వారీగా, జిల్లా వారీగా శ్వేతపత్రం విడుదల చేసి, ప్రత్యేక బ్యాక్‌లాగ్ నోటిఫికేషన్ జారీ చేసి నియామక ప్రక్రియను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3, గ్రూప్-4, ఉపాధ్యాయ పోస్టులు, జూనియర్ మరియు డిగ్రీ కళాశాల లెక్చరర్లు, విశ్వవిద్యాలయ అసిస్టెంట్ ప్రొఫెసర్లు వైద్యులు, స్టాఫ్ నర్సులు,ాాచీవీలు, ఇంజినీర్లు, క్లరికల్ సిబ్బంది మరియు ఇతర అన్ని కేడర్లలోని బ్యాక్‌లాగ్ పోస్టులను అత్యవసరంగా భర్తీ చేయాలని కోరారు.బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీలో ప్రభుత్వం ఆలస్యం చేస్తే రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ విద్యార్థి, యువజన, నిరుద్యోగ సంఘాలతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని జగన్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐబిఎస్యు నగర నాయకులు ఆనంద్ కుమార్, మన్సూర్, ఓబులేసు, కిరణ్, తదితరులు పాల్గొన్నారు



# నంద్యాల లయన్స్ క్లబ్, ఐఎంఏ మహిళా విభాగం ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు





**నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో అవగాహన సదస్సు**

**తల్లులకు, గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించిన**

**ప్రసూతి వైద్యులు,చిన్నపిల్లల వైద్యులు**

**నెరవాటి ఆసుపత్రి సౌజన్యంతో పండ్లు, బ్రెడ్లు పంపిణీ**

**తల్లిపాల ప్రాముఖ్యతపై కరపత్రాల ఆవిష్కరణ**

**నంద్యాల సిటీ బ్యూరో ఆగస్టు 4 ( నంది పత్రిక )** నంద్యాల లయన్స్ క్లబ్,ఐఎంఏ మహిళా విభాగం సంయుక్త నిర్వహణలో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి తల్లీ బిడ్డల ప్రత్యేక విభాగంలో మంగళ వారం తల్లి పాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు సందీప్ అధ్యక్షతన,నెరవాటి ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ వినోద్,డాక్టర్ నెరవాటి అరుణ కుమారి సౌజన్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి గైనకాలజీ విభాగాధిపతి డాక్టర్ పద్మజ, చిన్నపిల్లల వైద్య విభాగాధిపతి డాక్టర్ రవీంద్ర,ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, లయన్స్ డిస్ట్రిక్ట్ వైస్ గవర్నర్ డాక్టర్ జి.రవికృష్ణ అతిధులుగా పాల్గొన్నారు. తల్లిపాల విశిష్టత పై డాక్టర్ అరుణ కుమారి,డాక్టర్ పద్మజ , నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రి గైనకాలజీ అసోసియేట్ ప్రొఫెసర్లు డాక్టర్ రాజ్యలక్ష్మి,డాక్టర్ సుధా వాణి,డాక్టర్ వసుధ, ఐఎంఏ రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి డాక్టర్ లక్ష్మీ సౌజన్య,నంద్యాల ఐఎంఏ మహిళా విభాగం అధ్యక్షురాలు డాక్టర్ మాధవి, నంద్యాల మహిళా విభాగం కార్యదర్శి డాక్టర్ సునీత, డాక్టర్ రజని,డాక్టర్ ఫాతిమా,డాక్టర్ నిత్య, డాక్టర్ సహదేవుడు, డాక్టర్ తనూజ, డాక్టర్ అనూష గర్భవతులకు,చంటి బిడ్డల తల్లులకు తల్లిపాల వల్ల వచ్చే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ తల్లిపాల విశిష్టత పై గత 20 సంవత్సరాలుగా ప్రతి ఏటా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు.లయన్స్ క్లబ్ కార్య దర్శి మేడా చంద్రశేఖర్,కోశాధికారి సురేష్, జోన్ చైర్మన్ సోమేశుల నాగరాజు, సంయుక్త కార్యదర్శి అమిదేల జనార్ధన్, సభ్యులు పాలూరు ప్రశాంత్, కిరణ్, జగన్,తదితరులు పాల్గొని 200 మంది గర్భిణీ స్త్రీలు మరియు బాలింతలకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా తల్లీ పాల ఆవశ్యకత గురించి రూపొందించిన కర పత్రాలు విడుదల చేసి తల్లులకు గర్భిణీ స్త్రీలకు పంపిణీ చేశారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి గైనకాలజీ, చిన్న పిల్లల వైద్య విభాగ వైద్యులకు, తల్లిపాల ప్రాముఖ్యతపై మాట్లాడిన వైద్యులకు లయన్స్ క్లబ్ జ్ఞాపికలు అందించి సత్కరించారు.

## ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహక నగదు బహుమతుల పంపిణీ



**మర్రిపాడు ఆగస్టు 4నంది పత్రిక :** చుంచులూరు ఉన్నత పాఠశాల నందు గత సంవత్సరం జరిగిన పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి మొదటి ఐదు స్థానాలు స్థానాలు సాధించిన విక్రాంత్,సునీత,నరేష్,రామ్ చరణ్,ప్రసన్న కుమార్ లకు గ్రామానికి కీ.శే. వేమన ఓబయ్య,జయ రత్నమ్మల జ్ఞాపకార్థం వారి కుమారులు శ్యామ్ ప్రసాద్,సురేష్,కృష్ణ కిషోర్ లు పది వేలు,ఏడు వేలు,ఐదు వేలు,నాలుగు వేలా ఐదు వందలు,మూడు వేల ఐదు వందలు వంతున మొత్తం 30 వేల రూపాయలు నగదు ప్రోత్సాహక బహుమతులు,మెమెంటోలు అందజేశారు.పాఠశాల విద్యార్థులందరికీ రుచికరమైన విందు భోజనాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల విద్యాశాఖ అధికారి తిరుపతయ్య మాట్లాడుతూ గ్రామానికి చెందిన దాతలు ముందుకు వచ్చి విద్యార్థులను ప్రోత్సహించడం అభినందనీయమని,దాతల ప్రోత్సాహంతో విద్యార్థులు రెట్టించిన ఉత్సాహంతో చదివి ఉన్నత స్థాయి కి ఎదగాలని అన్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విజయ భాస్కర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపేందుకు,పోటీ తత్వాన్ని పెంచేందుకు దాతలు చేస్తున్న కృషిని అభినందించారు.ఈ కార్యక్రమంలో విశ్రాంత మండల విద్యాశాఖాధికారి జొన్నా సత్యనారాయణ,ఉపాధ్యాయులు వెంకట రమణయ్య,పెంచలరావు,మల్లికార్జున స్వామి,బాలాజీ,తిరుపాలు,రహీమ,ప్రసాద్,రాఘవేంద్ర,రాజేంద్రకుమార్,శ్రీనివాసులు,సునీత,సీ.ఆర్ .ఎం టీ. కస్తూరయ్య,నాగరాజు పల్లి రాజా,గ్రామస్తులు,తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ముర్రుపాల వల్ల ప్రయోజనాలు



**బండి ఆత్మకూరు నంది పత్రిక ఆగస్టు 4:** బండి ఆత్మకూరు అంగన్వాడి కేంద్రంలో 6 లో మంగళవారం తల్లిపాల వారోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఒక సమావేశంలో అంగన్వాడీ టీచర్లు సునీత,నాగరాజమ్మ, ఆనందమ్మలు మాట్లాడుతూ, బిడ్డ పుట్టిన అరగంటలోపే తల్లిపాలు ఇవ్వాలని అన్నారు. తల్లిపాలతో పాటు ఆరు నెలల తరువాత అంగన్వాడి కేంద్రం ద్వారా అందించే బాలామృతాన్ని ఇవ్వాలని అన్నారు. బిడ్డకు రెండు సంవత్సరములు పూర్తి అయ్యేవరకు తల్లిపాలను కొనసాగించాలని అన్నారు. తల్లిపాల వల్ల పిల్లలకు వ్యాధి నిరోధక శక్తి పెరగడంతో పాటు, మెదడు ఎదుగుదలకు దోహదపడుతుందని అన్నారు. దీనితోపాటు జ్ఞాపకశక్తి పెరుగుతుందని, ముర్రు పాలు తాగిన పిల్లలలో తెలివితేటలు ఎక్కువగా ఉంటాయని అన్నారు. బిడ్డకు ముర్రుపాలను తాగించడం వలన త్వరగా జీర్ణమవడం జరుగుతుందని అన్నారు. అంతేకాకుండా తల్లి బిడ్డల మధ్య ఆప్యాయత అనుబంధం పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పిల్లల తల్లులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తల్లిపాల యొక్క ఆవశ్యకతను గురించి ఏర్పాటుచేసిన కరపత్రాలను అంగన్వాడి టీచర్లు విడుదల చేశారు.

## రాష్ట్ర స్థాయిలో అదరగొట్టిన వెలుగోడు లిటిల్ ఏంజెల్స్ విద్యార్థులు

### 23వ రాష్ట్రస్థాయి కరాటే ఛాంపియన్‌షిప్‌లో రెండు కాంస్య పతకాలు సొంతం

**వెలుగోడు, ఆగస్టు 4 (నంది పత్రిక):** విజయవాడలో ఇటీవల నిర్వహించిన 23వ రాష్ట్రస్థాయి కరాటే ఛాంపియన్‌షిప్‌లో వెలుగోడు పట్టణానికి చెందిన 'లిటిల్ ఏంజెల్స్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్' విద్యార్థులు ప్రతిభ చాటి రెండు కాంస్య పతకాలను కైవసం చేసుకున్నారు. ఈ విజయంతో పాఠశాలతో పాటు వెలుగోడు మండలానికి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు తెచ్చారు. ఆగస్టు 1, 2 తేదీలలో విజయవాడలోని మ్యారీస్ స్టెల్లా ఇండోర్ స్టేడియంలో 'స్పోర్ట్స్ కరాటే డు ఆంధ్రప్రదేశ్' మరియు 'కరాటే ఇండియా ఆర్గనైజేషన్ అసోసియేషన్'ల సంయుక్త ఆధ్వర్యంలో ఈ పోటీలు వైభవంగా జరిగాయి. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 2,000 మందికి పైగా క్రీడాకారులు పాల్గొన్న ఈ హోరాహోరీ పోటీలలో లిటిల్ ఏంజెల్స్ పాఠశాలకు చెందిన వై. నాగ జస్వంత్ రెడ్డి అండర్-19 విభాగంలో, ఎస్. ఇర్ఫాన్ అండర్-16 విభాగంలో మూడో స్థానంలో నిలిచి కాంస్య పతకాలను కైవసం చేసుకున్నారు.

**పాఠశాలలో విజేతలకు ఘన సన్మానం:** విజేతలైన విద్యార్థులను అభినందిస్తూ మంగళవారం పాఠశాల ఆవరణలో ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ ఎం.ఎఫ్. ఇమ్మానియేల్, సీనియర్ పాత్రికేయులు సుల్తాన్ మొహిద్దిన్ ముఖ్య అతిథులుగా హాజరై విజేతలకు పతకాలు, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర పోటీ ఉన్నప్పటికీ నంద్యాల జిల్లా వెలుగోడు విద్యార్థులు ప్రతిభ చూపి పతకాలు సాధించడం ఎంతో గర్వకారణమని కొనియాడారు. విద్యార్థులను విజేతలుగా తీర్చిదిద్దిన కరాటే కోచ్ మాస్టర్ జయచంద్రను ప్రత్యేకంగా అభినందించారు. క్రీడాకారులకు మరింత మెరుగైన శిక్షణ అందించి, భవిష్యత్తులో జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిల్లో పతకాలు సాధించేలా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. విద్యార్థులు కూడా ఇదే పట్టుదలతో సాధన చేసి జాతీయ స్థాయిలో వెలుగోడు పేరును నిలబెట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అనిల్, నూరుల్ అమీన్, సలీం, డేవిడ్, రవి, వెంకట్ మరియు విద్యార్థులు పాల్గొని విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు.



## ఆగస్టు 5 నుంచి డిగ్రీ ఆన్‌లైన్ అడ్మిషన్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభం



**నంద్యాల సిటీ బ్యూరో ఆగస్టు 4 ( నంది పత్రిక )** 202627 విద్యా సంవత్సరానికి డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాల కోసం ఆన్‌లైన్ అడ్మిషన్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియ 2026 ఆగస్టు 5వ తేదీ నుండి ప్రారంభమవుతుంది. డిగ్రీ కోర్సుల్లో చేరదలచిన ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులందరూ తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాల యాజమాన్యం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ సందర్భంగా కళాశాలలో నిర్వహించిన సమావేశంలో కళాశాల చైర్మన్ డా. జి. రామకృష్ణ రెడ్డి, ప్రిన్సిపాల్ కె.బి.వి. సుబ్బయ్య, డీన్ ఆఫ్ అకడమిక్స్ ఏ.ఎస్. ప్రగతి రెడ్డి, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డా. యు.వి.ఎస్. కుమార్ పాల్గొన్నారు.డిగ్రీ కోర్సుల్లో చేరేందుకు ఆసక్తి ఉన్న విద్యార్థులు ఙ్ఞానభూమి పోర్టల్‌లో ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ పూర్తి చేయడం తప్పనిసరి అని కళాశాల యాజమాన్యం స్పష్టం చేసింది. విద్యార్థులు తమంతట తామే ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కొనే విద్యార్థుల సౌకర్యార్థం కళాశాలలో ప్రత్యేకంగా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు అవసరమైన పత్రాలతో కళాశాలకు వచ్చి హెల్ప్ డెస్క్ ద్వారా తమ రిజిస్ట్రేషన్‌ను పూర్తి చేసుకోవచ్చని సూచించారు.

**విద్యార్థులు తప్పనిసరిగా తీసుకురావాల్సిన పత్రాలు:**

1. మార్కుల మెమో
2. ఇంటర్మీడియట్ మార్కుల మెమో
3. కుల ధృవీకరణ పత్రం
4. ఆదాయ ధృవీకరణ పత్రం
5. విద్యార్థి ఆధార్ కార్డు
6. తల్లిదండ్రుల ఆధార్ కార్డులు
7. 6వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు స్టడీ సర్టిఫికేట్ఇంటర్మీడియట్ పూర్తి చేసిన ప్రతి విద్యార్థి డిగ్రీలో ప్రవేశం పొందాలనుకుంటే ఙ్ఞానభూమి ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా పూర్తి చేయాలని కళాశాల యాజమాన్యం కోరింది. విద్యార్థులు చివరి తేదీ కోసం వేచి ఉండకుండా 2026 ఆగస్టు 5వ తేదీ నుండి రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచించారు. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌లో ఎలాంటి సందేహాలు లేదా సాంకేతిక సమస్యలు ఎదురైనా కళాశాలలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్‌ను వినియోగించుకోవాలని తెలిపారు.

## పంటల బీమా గడువు ఈనెల 15 వరకు పెంపు

### రైతులు పొడిగించిన గడువును ఉపయోగించుకోవాలి: మండల వ్యవసాయాధికారిణి ఎస్. స్వాతి

**వెలుగోడు, ఆగస్టు 4 (నంది పత్రిక):** ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో పంటల బీమా నమోదుకు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద ఈనెల 15వ తేదీ వరకు గడువు పెంచడం జరిగిందని వెలుగోడు మండల వ్యవసాయ శాఖ అధికారిణి ఎస్. స్వాతి తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని అబ్దుల్లాపురం గ్రామంలోని రైతు సేవా కేంద్రంలో 'పొలం పిలుస్తోంది' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఏవో స్వాతి మాట్లాడుతూ... ప్రకృతి వైపరీత్యాలు, అకాల వర్షాలు, వరదలు, కరువు వంటి అనూహ్య పరిస్థితులు ఎదురై పంట నష్టం వాటిల్లినప్పుడు రైతు కుటుంబానికి ఆర్థిక భరోసా ఇచ్చేది పంటల బీమా మాత్రమేనని స్పష్టం చేశారు. చివరి రోజు వరకు వేచి చూడకుండా ప్రతి రైతు వెంటనే అప్రమత్తమై, పొడిగించిన గడువును ఉపయోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

**సులభంగా బీమా నమోదు:** రైతుల సౌకర్యార్థం ప్రభుత్వం బీమా నమోదు ప్రక్రియను ఎంతో సులభతరం చేసిందని ఆమె వివరించారు. రైతులు స్వయంగా 'క్రాప్ ఇన్సూరెన్స్ ఫార్మర్ యాప్' ద్వారా కానీ, లేదా సమీపంలోని కామన్ సర్వీస్ సెంటర్లు, సంబంధిత బ్యాంకులు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, గ్రామ మరియు మండల వ్యవసాయ అధికారులను సంప్రదించి నమోదు ప్రక్రియ పూర్తి చేసుకోవచ్చని సూచించారు.

**అవసరమైన పత్రాలు ప్రీమియం వివరాలు:** బీమా నమోదు సమయంలో భూమి వివరాలు (పట్టాదారు పాస్ పుస్తకం/1బి), బ్యాంకు ఖాతా పుస్తకం, ఆధార్ కార్డు వంటి అవసరమైన పత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలని, నమోదు పూర్తయిన తర్వాత ఇచ్చే రసీదును తప్పనిసరిగా భద్రపరుచుకోవాలని తెలిపారు.

**పంటల వారీగా ఎకరానికి చెల్లించాల్సిన బీమా ప్రీమియం వివరాలు:**

వరి: 800 ఎర్ర మిరప: 2,850 మొక్కజొన్న:660 ఉల్లి: 450 శనగలు, కంది: 400 మినుములు: 190 ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు, స్థానిక రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## రాష్ట్ర ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి, జోనల్ కోఆర్డినేటర్ శ్రీనివాసరెడ్డి ఆదేశాల మేరకు.. డివిజనల్ కన్వీనర్ రంజిత్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇంటింటికి తెలుగుదేశం..



**నంది ప్రతినిధి, ఆగస్టు 4, కడప జిల్లా.** ఇంటింటికి తెలుగుదేశం ఈ సందర్భంగా కూటం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడంతో పాటు, ఆ పథకాల లబ్ధి వారికి అందుతుంది తెలుసుకుంటూ ఇంటింటికి వెళ్లి ప్రజల అభిప్రాయాలను సేకరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రజలు నుంచి విశేష స్పందన లభించింది. కూటమి ప్రవర్తన అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల పట్ల ప్రజలు సంతోషంగా స్పందిస్తూ తమ పూర్తి మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఇంచార్జ్ రాణి తో పాటు కలిసి బూత్ ఇన్చార్జిల్ ఖాదర్, అనురాధ, రోజా, ప్రసన్న, శ్రీలేఖ పాల్గొన్నారు. 19వ డివిజన్ ఇంచార్జ్ గుంటి రాణి.

## డివిజన్ ఇంచార్జ్ మరియు 13 14 15 డివిజన్ల క్లస్టర్ ఇంచార్జ్ చిట్టిపోయిన సుబ్బరాయుడు యాదవ్ ఆధ్వర్యంలో డోర్ టు డోర్ ప్రోగ్రాం....



**నంది ప్రతినిధి, ఆగస్టు 4, వైయస్సార్ కడప జిల్లా.** రాష్ట్ర ప్రభుత్వ విప్ కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి, జోనల్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మంగా ప్రారంభించిన ఇంటింటికి తెలుగుదేశం ప్రోగ్రామ్ కార్యక్రమం విజయవంతంగా మొదలైనది. ఈ సందర్భంగా కుటుంబ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడంతోపాటు ఆ పథకాల లబ్ధి వారికి అందుతున్న తీరును తెలుసుకుంటే ఇంటింటికి వెళ్లి ప్రజల అభిప్రాయాలను సేకరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేషణ స్పందన లభించింది. కూటమి పర్వతం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాల పట్ల ప్రజల సంతోషంగా స్పందిస్తూ తమ పూర్తి మద్దతును తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఇంచార్జ్ చిట్టి బోయిన సుబ్బరాయుడు యాదవ్ తో కలిసి బూతు ఇన్చార్జిలు చక్రి, కుమార్, శివ, సూర్య, వార్డు మెంబర్లు పాల్గొన్నారు

## ఆదోనిలో సబ్సిడీపై సన్న బియ్యం పంపిణీ



**ఆదోని నంది పత్రిక ప్రతినిధి** ఆదోనిలో విశాల్ మార్ట్ నందు సబ్సిడీ సన్న బియ్యం పంపిణీని ఎమ్మెల్యే పార్థసారథి ఆదేశాల మేరకు బిజెపి సీనియర్ నాయకులు నాగరాజ్ గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రారంభించారు. రేషన్ కార్డుపై కిలో రూ.50 చొప్పున నెలకు 10 కిలోల బియ్యాన్ని ప్రతి కుటుంబానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన షాపుల ద్వారా పంపిణీ చేయనున్నట్లు నాగరాజు గౌడ్ తెలిపారు. ఆదోని పట్టణములోని ఈ క్రింద తెలిపిన విశాల్ మార్ట్, మోర్ సూపర్ మార్కెట్, స్మార్ట్ బజార్, రైతు బజార్, డి మార్ట్ లో సోనా మసూరి బియ్యం అందుబాటులో ఉంటాయన్నారు. ఆదోని నియోజకవర్గ ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నాగరాజు గౌడ్ కోరారు. ఈ కార్యక్రమంలో జూఋ రుద్ర గౌడ్, ఆర్ ఐ లక్ష్మన్న, బిజెపి నాయకులు నాగార్జున, మధుసూదన్ శర్మ, చేన్న బసప్ప, కోసిగయ్య, రమేష్ ఆచారి, ఉరుకుంద గౌడ్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థ ఎన్నికలలో అభ్యర్థుల గెలపే కీలకం



**ఆదోని నంది పత్రిక ప్రతినిధి** ఎన్డీయే పార్టీల ద్వారా స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల గెలుపే కీలకంగా పంచిగాల్సిన అవసరం ఎంతైనా ఉందని బిజెపి ఆదోని అసెంబ్లీ కో కన్వీనర్ నాగరాజుగౌడ్ అన్నారు. సోమవారం ఆదోని సెంట్రల్ మండలంకు సంబంధించిన సమావేశం మండల అధ్యక్షుడు నాగార్జున అధ్యక్షత జరిగింది ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. బూత్ లెవెల్లో పార్టీ పటిష్టతతో పాటు వార్డుల్లో ప్రజలు ఎదుర్కొనే సమస్యలను ఎప్పటికప్పుడు గౌరవ ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకువచ్చి పరిష్కార దిశగా చర్యలు చేపట్టాలని కోరారు. పార్టీ విస్తరణ ప్రథమ లక్ష్యంగా ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందే విధంగా పనిచేయాల్సిన అవసరం ఉందని సూచించారు. ఈ సమావేశంలో మండల ఇన్చార్జి లోకేష్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శులు రమేష్ ఆచారి, ప్రశాంత్, ఉపాధ్యక్షులు చిన్నబస్తప్ప గోల్డ్ రాజు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కమలాపురం నియోజకవర్గం కమలాపురం మండలం మరియు వీరప్పనాయన పల్లి మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో కమలాపురం ఇన్చార్జి నరేష్ రామాంజనేయులు రెడ్డి...

**నంది ప్రతినిధి, ఆగస్టు 4, కడప జిల్లా..** కమలాపురం మండలం వీరపునాయినపల్లి మండలం సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కమలాపురం ఇన్చార్జి పోచం రెడ్డి నరేష్ రామాంజనేయరెడ్డి ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డిఏసి అక్రమాలు, అలాగే కోటేమి ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రచార కార్యక్రమాలపై విత్రుతంగా చర్చించి ప్రభుత్వం ప్రచారం చేస్తున్న హామీలు అమలుపై ప్రజలకు వాస్తవాలు వివరించాలని నాయకులు పేర్కొన్నారు. అదేవిధంగా పార్టీ అధినేత ఆదేశాల మేరకు రేపటి నుంచి నిర్వహిస్తున్న మారు మండలాలను రిలే నిరాహార దీక్షలు, అలాగే మండల కేంద్రంలో నిర్వహించి కార్యకర్తలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈనెల 10వ తేదీన కమలాపురం నియోజకవర్గం కేంద్రంలో నిర్వహించి భారీ ర్యాలీని పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కమలాపురం ఇన్చార్జి కోరారు. ఈ సమావేశంలో మండల నాయకులు మండల అధ్యక్షులు గ్రామ సర్పంచులు గ్రామ కమిటీ సభ్యులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# రాయలసీమ ద్రోహిగా చంద్రబాబు





## వైఎస్సార్‌సీపీ నేతల తీవ్ర ధ్వజం.

**నంద్యాల సిటీ బ్యూరో ఆగస్టు 4 ( నంది పత్రిక )** రాయలసీమ ప్రాంతంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న రాయలసీమ ఎత్తిపోతల ప్రాజెక్ట్ పూర్తి చేయకుండా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాయలసీమ ద్రోహిగా మిగిలిపోయారని వైఎస్సార్‌సీపీ నేతలు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో ఈ ప్రాజెక్ట్ నిర్మాణం దాదాపు 90 శాతం పూర్తయిందని, కేవలం మిగిలిన 10 శాతం పనులను పూర్తి చేయలేక ప్రాంతీయ రైతాంగానికి సాగునీరు అందించడంలో అధికార కూటమి ప్రభుత్వం దారుణంగా విఫలమైందని మండిపడ్డారు. రాయలసీమ ప్రాంతంలోని సాగునీటి ప్రాజెక్ట్‌ల పరిస్థితిని పరిశీలించి, ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమంలో భాగంగా వైఎస్సార్‌సీపీ నేతలు నంద్యాల జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు శిల్పా చక్రపాణిరెడ్డి, శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి, గంగుల బిజేంద్రా రెడ్డి, కాటసాని రామిరెడ్డి, డా. ధారా సుధీర్, ఎమ్మెల్సీ ఇసాక్ బాష, మాజీ ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, మాజీ మంత్రి శైలజానాథ్ రెడ్డి, మాజీ ఎంపీ అనంత వెంకటరామిరెడ్డి, జెడ్పీ చైర్మన్ పాపిరెడ్డి, మాజీ మార్కెఫెడ్ చైర్మన్ పీపీ నాగిరెడ్డి, చల్లా విఘ్నేశ్వరరెడ్డి, శిల్పా భువనేశ్వరరెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, రాష్ట్ర వైసీపీ కౌన్సిల్ మెంబర్స్ రామలింగారెడ్డి, దేశం సుధాకర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నీ సా, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ విజయశేఖర్ రెడ్డి, వంగాల భరత్ కుమార్ రెడ్డి,ముఖ్యనేతలు, రైతు సంఘాల నాయకులు, రైతులు, వైసీపీ నాయకులు నంద్యాల జిల్లా పరిధిలోని గోరుకల్లు రిజర్వాయర్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గోరుకల్లు రిజర్వాయర్ కట్టకు తక్షణమే మరమ్మతులు చేయాలి గోరుకల్లు రిజర్వాయర్ కట్ట ప్రస్తుతం కుంగిపోయిందని, వర్షాభావ పరిస్థితుల్లో దానిని బాగుచేసి రైతులకు నీరందించే చర్యలు చేపట్టకపోవడం శోచనీయమని నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం శ్రీశైలం జలాశయానికి భారీగా వరద నీరు వచ్చి చేరుతోందని, అయితే గోరుకల్లు రిజర్వాయర్ కట్ట మరమ్మతులు పూర్తికాకపోవడం వల్ల వచ్చిన నీటిని అధికారులు ఎలా నిల్వ చేస్తారో అర్థం కావడం లేదన్నారు.

**రాయలసీమ ప్రయోజనాలను తాకట్టు పెట్టారు** అవగాహన లేని పాలన: రాయలసీమ ఎత్తిపోతల పథకం వల్ల సీమ రైతులకు కలిగే ప్రయోజనాలపై ముఖ్యమంత్రి చంద్రబాబుకు కనీస అవగాహన లేకపోవడం దారుణమన్నారు. తెలంగాణ ప్రాజెక్ట్‌లపై మౌనం: పొరుగు రాష్ట్రమైన తెలంగాణలో అక్రమంగా సాగునీటి ప్రాజెక్ట్ లు నిర్మిస్తుంటే అడ్డుకోలేని అసమర్థ నాయకుడిగా చంద్రబాబు నిలిచారని విమర్శించారు. గతంలో ఓటుకు నోటు కేసులో దొరికిపోవడం వల్లే చంద్రబాబు ఈ రోజు నోరు విప్పలేకపోతున్నారని ఆరోపించారు. ప్రాజెక్ట్‌లకు అడ్డంకులు: మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాయలసీమ ఎత్తిపోతల పథకం పనులు ప్రారంభిస్తే, నేషనల్ గ్రీన్ ట్రిబ్యునాలకి వెళ్లి పనులను అడ్డుకోవడమే కాకుండా, సీమ రైతులకు తీరని అన్యాయం చేసింది చంద్రబాబు కాదా అని ప్రశ్నించారు. సమస్యలను పక్కదారి పట్టించకుండా రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని తక్షణమే పూర్తి చేసి, సీమ రైతాంగానికి న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. గోరుకల్లు రిజర్వాయర్ నుండి అవుకు రిజర్వాయర్ వరకు రైతులతో కలిసి క్షేత్రస్థాయి పరిశీలన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. రైతులకు సాగునీరు ఎలా అందిస్తారు? పంటలకు గిట్టుబాటు ధరలు ఎలా కల్పిస్తారో ప్రభుత్వం స్పష్టమైన సమాధానం చెప్పాలని నేతలు డిమాండ్ చేశారు.



# నారాయణపురం, చిన్నదేవులాపురం గ్రామాలలో పొలం పిలుస్తోంది



**బండి ఆత్మకూరు నంది పత్రిక ఆగస్టు 4** :బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న చిన్న దేవలాపురం, నారాయణపురం గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ,వరి సాగులో తడి పొడి పద్ధతిలో క్రమంగా నీరు పెట్టడం మరియు ఆర బెట్టడం ద్వారా నీరుని ఆదా చేస్తూ, మిథేన్ విషపు వాయువు రాకుండా నివారించవచ్చని అన్నారు. ఈ పద్ధతిలో వరి నాటు వేసిన అనంతరం 15 రోజులు మాత్రమే నీరు అందించి తదుపరి 15 రోజులు ఆరబెట్టడం ద్వారా వరి దుబ్బలు మరియు కంకుల సంఖ్య అధికంగా ఉంటూ తక్కువ నీటితో మంచి దిగుబడులు వస్తాయని తెలిపారు. ప్రస్తుతం ఏర్పడిన వర్షభావ పరిస్థితులలో మెట్ట సాగు చేసిన పంటలను కాపాడు కోవడానికి రైతులు ఒక లీటర్ నీటికి 20 గ్రాముల చొప్పున యూరియా కలిపి కానీ (లేదా) పొటాషియం నైట్రేట్ ద్రావణాన్ని కానీ పిచికారి చేసుకొని తాత్కాలికంగా పంటలను కాపాడుకోవచ్చని రైతులకు సూచించారు. అదేవిధంగా పంట ఇంకా వేయని రైతులు తక్కువ కాల పరిమితి మరియు తక్కువ నీటి అవసరం ఉన్న పంటలను వేసుకోవాలని సూచించారు. వ్యవసాయ శాఖ ఇస్తున్న వాతావరణం సమాచారాన్ని బట్టి పంటల సాగు చేసుకోవాలని, బెట్ట వాతావరణ పరిస్థితులను తట్టుకొనే కొర్ర, ఉలవలు, జొన్న వంటి పంటలు వేసుకోవాలని తెలపడం జరిగింది అదేవిధంగా రైతులు అధిక మోతాదులో రసాయన ఎరువుల వాడకం తగ్గించి ప్రకృతి వ్యవసాయం లాంటి విధానాలను పాటించాలని, రైతులు అధిక మోతాదులో రసాయానికి ఎరువులు వాడకుండా, భూసార పరీక్ష ఫలితాలు అనుసరించి ఎరువులు వేసుకోవాలని పేర్కొన్నారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో చెరువులు నిండి సాగు నీరు పారుదల వచ్చే అవకాశం తక్కువగా ఉందని కాబట్టి రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టి సారించాలని తెలిపారు. అదేవిధంగా ఇప్పటికి పంటల బీమా నమోదుకు ఈనెల 15వ తేదీ వరకు అవకాశం ఉందని రైతులు తప్పనిసరిగా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఏఓ కోరారు. అనంతరం రైతులకు భూసార పరీక్ష ఫలితాల పత్రాలను వ్యవసాయ అధికారి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు వెటర్నరీ డాక్టర్ అనూష, వ్యవసాయ విస్తరణ సిబ్బంది లక్ష్మయ్య, చక్రధర్ రెడ్డి, అస్సెస్ కంపెనీ ప్రతినిధి వెంకట సాయి పలువురు రైతులు పాల్గొన్నారు.



# 6 నుండి 15 వరకు జరిగే సిపిఐ పాదయాత్రలు జయప్రదం చేయండి సిపిఐ జిల్లా కార్యదర్శి బి గిడ్డయ్య

**కర్నూల్ సిటీ నంది పత్రిక** 12 సంవత్సరాల బిజెపి పరిపాలన కాలంలో ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించడంతో మార్పు కావాలి అనే నినాదంతో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జాతీయ సమితి పిలుపులో భాగంగా ఆగస్టు 6 నుండి 15 జరిగే పాదయాత్రాలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి గిడ్డయ్య పిలుపునిచ్చారు మంగళవారం నాడు స్థానిక సీఆర్ భవన్ నందు జరిగిన పత్రిక విలేకరుల సమావేశంలో గిడ్డయ్య మాట్లాడుతూ బిజెపి పరిపాలన కాలంలో ప్రజల మధ్య మతాల పేరుతో చిచ్చు పెడుతూ అభివృద్ధిని విస్మరించిందని ప్రశ్నించే వారిని దేశద్రోహులంటూ నిర్బంధాలకు గురి చేస్తుందని, భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తూ నియంతృత్వంగా వ్యవహరిస్తుందని వీరి పాలన కాలంలో దేశంలో నిరుద్యోగ సమస్య తీవ్రస్థాయిలో పెరిగిపోవడమే కాకుండా పరీక్ష పత్రాల లీకు లతో విద్యార్థుల భవిష్యత్తు నాశనం అవుతుందని, మహిళలకి ఆదివాసులకి రక్షణ లేకుండా పోయిందని ఇలాంటి తరుణంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ప్రజలలో చైతన్యం పెంచి మార్పు కావాలన నినాదంతో ఆగస్టు 6 నుండి 15 వరకు జిల్లా వ్యాప్తంగా పాదయాత్ర నిర్వహిస్తున్నామని, అదేవిధంగా ఏలినో ప్రభావం వల్ల జిల్లా వ్యాప్తంగా వర్షాలు పడకపోవడం వల్ల వేసిన పంటలు భూమిలోనే పోయి రైతులు అప్పుల్లో కూరుకుపోయినరని కావున కర్నూలు జిల్లాలో కరువు జిల్లాగా ప్రకటించి సహాయక చర్యలు చేపట్టాలని, ప్రతి రైతుకు నష్టపరిహారం 50 వేల రూపాయలు ఇవ్వాలని, రైతులు బ్యాంకులో తీసుకున్న అప్పులు మొత్తం రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 18వ తేదీన వేలాది మంది రైతులతో కలెక్టర్ కార్యాలయం ముట్టడి చేయడం జరుగుతుందని, సెప్టెంబర్ 1వ తేదీన చలో ఢిల్లీ నిర్వహిస్తున్నామని అయన తెలియజేశారా ఈ కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు సమావేశంలో రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె జగన్నాథం, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మునెప్ప, జిల్లా కార్యవర్గ సభ్యులు రామకృష్ణారెడ్డి, కె శ్రీనివాసులు, జిల్లా సమితి సభ్యులు సి మహేష్ పాల్గొన్నారు.




# కరువు మండలం గా ప్రకటించాలి.. సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి వెంకటేశ్వర్లు




**జూపాడుబంగ్లా, ఆగస్టు: 4: (నంది పత్రిక)** జూపాడుబంగ్లా మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని మంగళవారం తహసిల్దార్ కార్యాలయం వద్ద సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి పిక్కిలి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వర్షాభావం కారణంగా పంటలు పూర్తిగా ఎండిపోవడంతో రైతుల తీవ్ర ఆందోళన గురవుతున్నారు. సకాలంలో వర్షాలు కురవకపోవడంతో మొక్కజొన్న, పత్తి, సోయాబీన్, మిరప కంది, తదితర పంటలు దెబ్బతిన్నాయి. ఇప్పటికే పెట్టుబడులు పెట్టిన రైతులు తీవ్ర నష్టం వాటిల్లందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే సంబంధిత మండలాన్ని కరువు మండలాలుగా ప్రకటించి రైతులకు ప్రత్యేక సహాయ చర్యలు చేపట్టాలని అయిన డిమాండ్ చేశారు. పంట నష్టాన్ని వెంటనే అంచనా వేసి నష్ట పరిహారం అందించడంతో పాటు పంట రుణాలు రీ షెడ్యూల్ చేసి, ఇన్ ఫుట్ సబ్సిడీని ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతుల కుటుంబాలు తీవ్ర ఆర్థిక నష్టాల్లో ఉన్నారన్నారు. రైతుల డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని లేని పక్షమున మండల జిల్లా కేంద్రాలలో రైతులను ఐకమత్యం చేసి ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ధర్నా అనంతరం జూనియర్ అసిస్టెంట్ ఉమాదేవికి డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి టి. నరసింహులు, వేల్పుల ఏసన్న, నందికొట్కూరు మండల కార్యదర్శి కాటేపోగు సోమన్న, వడ్డే శ్రీరాములు, పిక్కిలి మాధవ నాయుడు, బి. వెంకటరమణ, సయ్యద్ భాష, ఫరూక్, మహిళా నాయకురాలు నవ్య సాని, బి.లచ్చుమ్మ, సువర్ణమ్మ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్యమా! ఎక్కడ నీ చిరునామా!



**బండి ఆత్మకూరు నంది పత్రిక ఆగస్టు 4**: గ్రామాలలో పారిశుధ్యం విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించండి. ఈ విషయంలో ప్రత్యేక దృష్టి సారించండి అంటూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో పాటు, పంచాయతీరాజ్ కమిషనర్, జిల్లా కలెక్టర్ లు పదేపదే క్రింది స్థాయి అధికారులకు ఆదేశాలు ఇస్తున్నప్పటికీ అధికారులు లెక్కచేయడం లేదు అనిపిస్తుంది. ప్రతి గ్రామానికి స్పెషల్ ఆఫీసర్, ప్రతి సచివాలయానికి పంచాయతీ కార్యదర్శి, స్వర్ణ గ్రామ స్వర్ణ వార్డు కు డిప్యూటీ ఎంపీడీవో, పర్యవేక్షణకు ఎంపీడీవో, ఇలా... ఎందరు అధికారులు ఉన్నా పారిశుద్ధ్యం విషయంలో మాత్రం ఆశించిన స్థాయిలో ప్రయోజనం కనిపించడం లేదు. ప్రతి నెల మూడవ వారంలో స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణాంధ్ర, ప్రతి బుధవారం స్వచ్ఛ పథం పేరుతో ప్రభుత్వ కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ అవికూడా తూ తూ మంత్రాంగానే సాగుతూ ఉన్నాయి. బండి ఆత్మకూరు మండలంలో అనేక గ్రామాలలో పారిశుద్ధ్యం విషయంలో కొందరు కార్యదర్శులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. పర్యవేక్షించాల్సిన అధికారులు కూడా ఈ విషయాన్ని పట్టించుకోవడంలేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బండి ఆత్మకూరులో ఓ ప్రాంతంలో వారం రోజులుగా పారిశుధ్య పనులు జరగటం లేదు. హరిత రాయబారులు ఈ ప్రాంతం వైపు కన్నెత్తి చూడటం లేదని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాయబార్లు రాక కోసం ఎదురుచూపులు చూస్తున్న ప్రజలు, స్వచ్ఛందంగా తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రం చేసుకొని, చెత్తాచెదారాన్ని ఎత్తుకొని పా రేసుకుంటున్నారు. ఇదే గ్రామంలో ఆరవ వార్డులోని కుమ్మరిపేటలో ఏళ్ల తరబడి నుండి ప్రజలు మురుగునీటితో సహవాసం చేస్తున్నారు. చిన్నపాటి వర్షం వస్తే చాలు రోడ్డుపై నాలుగు, ఐదు రోజులపాటు వర్షపునీరు రోడ్డుపై నీరు నిల్వ ఉండిపోతూ ఉంది. ఈ విషయాన్ని అధికారులకు ఎన్ని మాటలు చెప్పినప్పటికీ చెవిటి వాని ముందు శంఖం ఊదినట్లుగా తయారైంది. ఇదే విషయంపై సోమవారం నాడు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఈ ప్రాంత ప్రజలు ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై కొందరు అధికారులు ఈ ప్రాంతాన్ని పరిశీలించి పోయారు తప్ప, సమస్య మాత్రం పరిష్కారం కాలేదు. ఇప్పటికే దోమలతో సహవాసం చేస్తున్న ప్రజలు, రోడ్లపై వర్షపు నీళ్ళు నిల్వ ఉండి పోస్టు ఉండటంతో చాలా గ్రామాలలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి పారిశుధ్యం విషయంలో చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.



# సిపిఐ ఆధ్వర్యంలో 6నుండి 15 వరకు వార్డ్ పర్యటన

**బద్వేల్ ఆగస్టు 04నంది పత్రిక :** ఈ నెల 12 న బద్వేల్ పట్టణంలో సిపిఐ బహిరంగ సభ జయప్రదం చేయాలి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్, సిపిఐ ఏరియా కార్యదర్శి పిడుగు మస్తాన్ లు కార్యకర్తలకు పిలుపునిచ్చారు.స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయం జేవి భవనం నందు కామ్రేడ్ పడిగే వెంకటరమణ అధ్యక్షతన మంగళవారం పట్టణ సమావేశం జరిగింది అనంతరం వారు మాట్లాడుతూ బద్వేల్ పట్టణం అభివృద్ధికి అమర దూరంలో కనపడుతుందని, ఏ వీధి వైపుకు వెళ్ళినా దోమలతో సంగీతం, పందులతో సహజీవనం అన్న విధంగా బద్వేల్ పట్టణ అభివృద్ధి ఉన్నదని అన్నారు.బద్వేల్ మున్సిపాలిటీ అధికారులు ప్రజల ఆరోగ్యం పై దృష్టి పెట్టి, అంటువ్యాధులు ప్రబలకుండా దోమలకు నివారణ స్ప్రేయింగ్, పాగింగ్, బ్లీచింగ్ చేసి ప్రజలకు అంటువ్యాధులు ప్రబలకుండా చూడాలన్నారు అలాగే మెడికల్ వైద్యులు ప్రతి రెండు వార్డ్ కు కలిపి ఒకచోట మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని వారు కోరారు, ఒకపక్క చిన్నపాటి జ్వరం వచ్చిన రకరకాల టెస్టుల పేరుతో ప్రజలను నిలువు దోపిడికి పాల్పడుతున్న హాస్పిటల్ యాజమాన్యం, ఈ విధంగా పట్టణంలో సమస్యలు రోజురోజుకు ఎక్కువైతున్నాయి తప్ప తక్కువ చేయాలన్న అధికారులు లేకుండా పోయిందని వారు తెలిపారు. కనీసం ప్రజల ఆరోగ్యం కోసం పార్కు , ఫ్రెష్ క్లబ్, వాహనదారులకు ఆర్టీవో ఆఫీసు, పేదలు నివాసం ఉన్న కాలనీలకు సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువలు, అభివృద్ధి ఎక్కడ అని మున్సిపల్ అధికారులను ప్రశ్నించారు. అలాగే ఈనెల 6 నుండి 15 వరకు వార్డుల పర్యటన, 12వ తేదీ నాలుగు రోడ్ల సర్కిల్ లో భారీ బహిరంగ సభ, కు అధిక సంఖ్యలో నియోజకవర్గంలోని ప్రజానీకం అందరు కూడా పాల్గొని విజయవంతం చేయాలని ప్రజలకు, పార్టీ సభ్యులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి బాలు, సహాయ కార్యదర్శి పి నాగరాజు, విజయమ్మ, నాగ సుబ్బయ్య జి ఎల్ నరసింహ, నాగేష్, సలోమి,, ఓబుల పతి, మునిరత్నం, భాష, రవి, రామ సుబ్బారెడ్డి, లక్ష్మి, భాను, ఏసన్న, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు



# హజ్-2027 యాత్ర కోసం 2830 దరఖాస్తులు

**ఏపీ నుంచి ఎంపికైన 2792 మంది హాజీలు**

**విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రంకు "రెట్టింపు" స్పందన**

**గన్నవరం నుండి వెళ్లేందుకు 637 మంది దరఖాస్తు**

**షార్ట్ హాజ్ కోసం 460 మంది దరఖాస్తు**

**కూటమి ప్రభుత్వం చర్యలతో భారీగా పెరిగిన హజ్ యాత్రికుల సంఖ్య**

**రాష్ట్ర మైనారిటీ సంక్షేమ,న్యాయ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్**

**అమరావతి ఆగస్టు 04. నంది పత్రిక:** పవిత్ర హజ్-2027 యాత్ర కోసం రాష్ట్రం నుండి 2830 మంది యాత్రికులు గడువు ముగిసే నాటికి ఆన్ లైన్ లో కేంద్ర హజ్ కమిటీకి దరఖాస్తు చేసుకున్నారని రాష్ట్ర మైనారిటీ సంక్షేమ, న్యాయ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. ఇందులో 2792 మంది అర్హత పొందారని అమరావతి లో మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. సౌదీ అరేబియా ప్రభుత్వంతో కుదిరిన ద్వైపాక్షిక ఒప్పందం మేరకు భారత దేశానికి కేటాయించిన మొత్తం హజ్ కోటా 1,75,025 కాగా, ఇందులో హజ్ కమిటీ ఆఫ్ ఇండియాకు 1,22,518, ప్రైవేటు టూర్ ఆపరేటర్లకు 52,507 సీట్లు కేటాయించడం జరిగిందని మంత్రి తెలిపారు. ఇందులో భాగంగా హజ్ కమిటీ ఆఫ్ ఇండియా లాటరీ విధానంలో ఎంపిక చేసిన వారిలో ఏపీ నుండి సరిగా దరఖాస్తు చేసుకున్న 2792 మంది ఉన్నారని మంత్రి తెలిపారు. ఎంపికైన వారందరూ మొదటి విడతగా రూ.1,52,300 మొత్తాన్ని ఈనెల 10 వ తేది లోపు చెల్లించాల్సి ఉందన్నారు. చెల్లించిన మొత్తానికి సంబంధించిన ధ్రువీకరణ పత్రం, ఆన్ లైన్ దరఖాస్తు కాపీ, స్క్రీనింగ్ సర్టిఫికెట్, ఇటీవల తీయించుకున్న పాస్ పోర్ట్ సైజు ఫోటో, నివాస ధ్రువీకరణ పత్రం నకలు,పాస్ పోర్ట్ మొదటి, చివరి పేజీల నకలు, బ్యాంకు పాస్ బుక్కు లేదా క్యాన్సిల్ చేసిన చెక్కు నకలు కాపీలకు సంబంధించిన సెట్ ను విజయవాడ లబ్బీపేట లోని రాష్ట్ర హజ్ కమిటీకి సమర్పించాలని మంత్రి ఫరూక్ సూచించారు. దరఖాస్తుదారులకు ఏదైనా సమాచారం అవసరమైనా, సందేహాలు ఉన్నా టోల్ ఫ్రీ నంబరు 1800-425-7873 కు లేక ఈమెయిల్ అడ్రస్: ఖజూష్టుయిఎశీఎఙవవఏస్త్రఝఅశ్రీ.ఎశీఎ లేక రాష్ట్ర హజ్ కమిటీ కార్యాలయాన్ని సంప్రదించవచ్చునని మంత్రి పేర్కొన్నారు.



**విజయవాడ నుంచి "రెట్టింపు" దరఖాస్తులు** ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వం లోని కూటమి ప్రభుత్వం తీసుకున్న మైనారిటీ సంక్షేమ చర్యలతో విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రం కు మొదటి ప్రాధాన్యత ఇచ్చిన హాజీల సంఖ్య భారీగా పెరిగిందని మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడించారు. విజయవాడ గన్నవరం విమానాశ్రయం నుండి నుంచి వెళ్లే వారికి రూ. లక్ష ఆర్థిక సాయం అందిస్తామని సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రకటించడమే కాకుండా, గన్నవరం నుండి వెళ్లి విజయవంతంగా యాత్ర పూర్తి చేసుకుని వచ్చిన వారందరికీ హామీ మొత్తాన్ని నేరుగా వారి అకౌంట్ లకు జమ చేయడం జరుగుతుండడంతో ప్రభుత్వం పై హాజీల నమ్మకం రెట్టింపు అయిందన్నారు.హజ్ -2026 యాత్ర కు విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రాన్ని మొదటి ప్రాధాన్యతగా ఎన్నుకొని యాత్ర పూర్తి చేసిన 331 మంది హాజీలకు రూ. 3.31 కోట్లు మొత్తాన్ని లబ్ధిదారులకు అందజేశామన్నారు. రాష్ట్రం నుండి హజ్ - 2027 యాత్ర కోసం గడువు ముగిసే నాటికి 2830 మంది దరఖాస్తు చేసుకున్నారని, ఇందులో 460 మంది షార్ట్ హజ్ కోసం దరఖాస్తు చేసుకున్న వారు ఉన్నారని మంత్రి ఫరూక్ తెలిపారు. విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రం ను మొదటి ప్రాధాన్యత కేంద్రంగా మొత్తం 637 మంది హాజీలు ఎన్నుకున్నారని తెలిపారు. 2026 హజ్ యాత్ర లో గన్నవరం నుండి 331 వెళితే,2027 హజ్ యాత్ర కు రెట్టింపు సంఖ్యలో గన్నవరంను యాత్రికులు ఎంచుకోవడం జరిగిందన్నారు.మైనారిటీల పట్ల కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న సంక్షేమ విధానాలు, గన్నవరం నుంచి వెళ్లే ప్రయాణికులకు అన్ని మౌళిక సదుపాయాలు, సహకారం అందించడమే ఇందుకు ప్రధాన కారణమని మంత్రి ఫరూక్ స్పష్టం చేశారు. హజ్- 2027 యాత్రకు రాష్ట్రం నుంచి గుంటూరు, కర్నూలు, అన్నమయ్య జిల్లాల నుండి అత్యధికంగా, శ్రీకాకుళం, కోనసీమ, అనకాపల్లి జిల్లాల నుండి అత్యల్పంగా దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. విజయవాడ నుండి వెళ్లే ప్రతి హజ్ యాత్రికునిపై అదనపు ఛార్జీల భారం పడకుండా రూ. లక్ష ఆర్థిక సాయం ను కూటమి ప్రభుత్వం అందజేస్తుందని, హజ్ కు వెళ్లే వారంతా ఈ అవకాశాన్ని మున్ముందు ఇంకా ఎక్కువ సంఖ్యలో ఉపయోగించుకొని సద్వినియోగం చేసుకోవాలనిమైనారిటీ, న్యాయ శాఖల మంత్రి ఫరూక్ విజ్ఞప్తి చేశారు.విజయవాడ కేంద్రాన్ని తమ మొదటి ప్రాధాన్యత కేంద్రంగా ఎన్నుకుంటే ప్రభుత్వం నుండి రూ.లక్ష ఆర్థిక సహాయంతో పాటు,యాత్రకు అవసరమైన అన్ని వసతులు ప్రభుత్వం నుండి పగడ్బందీగా పొందడానికి వీలవుతుందని, రాష్ట్రానికి ఒక ప్రత్యేక గుర్తింపు కూడా లభిస్తుందని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు.

# వైఎస్ఆర్సిపి విమర్శలపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తిన మంత్రులు ఎన్ఎండి ఫరూక్, బిసి జనార్ధన్ రెడ్డి

**నారా లోకేష్ రాజీనామా చేయాలని కోరడానికి**

**వైఎస్ఆర్సిపి నాయకులకు అర్హత లేదు**

**రాయలసీమ ప్రాజెక్టులపై అసెంబ్లీ వేదికగా చర్చకు**

**సిద్ధం: బహిరంగ సవాల్**

**నంద్యాల ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో**

**విలేకరుల సమావేశం**



**నంద్యాల సిటీ బ్యూరో ఆగష్టు 04 ( నంది పత్రిక )** ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని వైఎస్ఆర్సిపి నాయకులు కోరడం హాస్యాస్పదమని, ఆయన రాజీనామా చేయడానికి గల కారణాలు ఏంటో వైఎస్ఆర్సిపి నాయకులు స్పష్టం చేయాలని రాష్ట్ర మంత్రులు ఎన్ఎండి ఫరూక్, బిసి జనార్దన్ రెడ్డి డిమాండ్ చేశారు. నంద్యాలలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.ఈ సందర్భంగా మంత్రులు ఎన్ఎండి ఫరూక్, బిసి జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు మిమ్మల్ని ప్రతిపక్షంలో కూర్చోబెట్టినా మీకు బుద్ధి రాలేదు. ప్రభుత్వం లేదా నారా లోకేష్ గారు ఏ తప్పూ చేయకపోయినా అడ్డమైన వాదనలతో విమర్శలు చేయడం తగదని . అసలు లోకేష్ గారి గురించి మాట్లాడే అర్హత వైఎస్సార్సీపీ నాయకులకు లేదని అన్నారు. విద్యాశాఖలోనూ, పరిశ్రమల సాధనలోనూ నారా లోకేష్ విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారని మంత్రులు కొనియాడారు. "దేశ విదేశాలు తిరిగి రాష్ట్రానికి వేల కోట్ల పెట్టుబడులు, పరిశ్రమలు తీసుకురావడానికి లోకేష్ గారు రాత్రింబవళ్లు కష్టపడుతున్నారని . గత ప్రభుత్వంలో 'నాడు-నేడు' పేరిట కేవలం గోడలకు రంగులు పూసి, ముగ్గులు వేసి కోట్ల రూపాయల ప్రజాధనాన్ని తిని వదిలేశారని అన్నారు . కానీ మా ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు సన్నబియ్యంతో కూడిన పౌష్టికాహారాన్ని అందిస్తోంది" అని తెలిపారు.

**సాగునీటి ప్రాజెక్టులపై బహిరంగ సవాల్:**

గత ఐదేళ్ల వైఎస్సార్సీపీ పాలనలో రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో (2014-19) రూ. 54 కోట్లతో గోరుకల్లు ప్రాజెక్టును పూర్తి చేసి 11-12 టీఎంసీల నీటిని సమర్థవంతంగా నిల్వ చేశామన్నారు . అలగనూరు రిజర్వాయర్ విషయాన్ని గత ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్లే బడ్జెట్ అంచనాలు పెరిగి ప్రభుత్వంపై భారం పడిందని అన్నారు . అవసరం లేకపోయినా కమిషన్లు, లైనప్ కోసం రూ. 1600 కోట్లతో జిఎన్ఎస్ఎస్ పనుల పేరిట నిధులు దుర్వినియోగం చేశారు." అని విమర్శించారు. గత ఐదేళ్ల వైఎస్సార్సీపీ పాలనలో ప్రాజెక్టులకు పెట్టిన ఖర్చు ఎంత? తెలుగుదేశం ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి ఎంత? అనే అంశంపై అసెంబ్లీ సాక్షిగా చర్చకు సిద్ధమని, రమ్మని సవాల్ విసిరారు. సాగునీటి ప్రాజెక్టులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చిన ఘనత ఒక్క తెలుగుదేశం ప్రభుత్వానికే దక్కుతుందని స్పష్టం చేశారు.

# సమాజ మార్పు కోసం షడ్రక్ స్ఫూర్తితో కృషి చేయాలి



**- మాజీ శాసన సభ్యులు ఎంఏ గఫూర్**

**కర్నూలు సిటీ నందిపత్రిక** కామ్రేడ్ షడ్రక్ 6వ వర్ధంతి కార్యక్రమాన్ని సిపిఎం పార్టీ న్యూ సిటీ కమిటీ ఆధ్వర్యంలో టి. రాముడు అధ్యక్షతన కార్మిక కర్షక భవన్ నందు నిర్వహించారు. ప్రజానాట్యమండలి కళాకారుల బృందం కామ్రేడ్ షడ్రక్ సేవలను స్మరించుకునేలా విప్లవ గీతాలను ఆలపించారు. ముఖ్య అతిథులుగా హాజరైన సిపిఎం పార్ట సీనియర్ నాయకులు మాజీ శాసనసభ్యులు ఎం ఏ. గఫూర్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే. ప్రభాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పియస్. రాధాకృష్ణ, జి.రామకృష్ణ, యండి.అంజిబాబు నగర కార్యదర్శి వర్గ సభ్యులు కలసి షడ్రక్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఎం.ఏ. గఫూర్ సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు మాజీ శాసనసభ్యులు, కే .ప్రభాకర్ రెడ్డి, సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, కే .అరుణ జిల్లా కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఐటిఐ పూర్తిచేసుకు కర్నూల్ నగరంలో పేపర్ మిల్లులో కార్మికుడిగా తన జీవితాన్ని మొదలుపెట్టిన టి. షడ్రక్ యాజమాన్యం ప్రయోగించిన నిర్బంధంలో ఉద్యోగాన్ని కోల్పోయి పేపర్ మిల్లులో ఉద్యోగులు కార్మికులపై యాజమాన్యం ప్రయోగించిన పీడన దోపిడీకి వ్యతిరేకంగా కార్మికుల పక్షాన నిలబడి మొత్తం జీవితాన్నే కష్టజీవులు కార్మికులు కోసం చివరి శ్వాస వరకు పనిచేశారని కొనియాడారు. మేనేజర్ గా పని చేస్తున్న టీ జీ వెంకటేష్ ఆనాడు షడ్రక్ నీ పిలిచి కార్మికుల కోసం ఎర్రజెండాను పేపర్ మిల్లులో తీసుకురావడానికి ఆపాలని దానికోసం ఎంత డబ్బులు కావాలో అడుగు అంటే ఆ ప్రతిపాదనను తిరస్కరించి కార్మికుల పక్షాన నిలబడి పనిచేస్తానని చెప్పిన వ్యక్తి చెప్పినట్లే సంవత్సరకాలం తిరిగే లోపు ఎర్రజెండాను పేపర్ మిల్లులో రెపరెపలాడించారని తెలిపారు. జిల్లాలో పేపర్ మిల్లు ఉద్యమము, విద్యార్థి ఉద్యమంలో కీలకంగా వ్యవహరించడం వల్లే సిపిఎం పార్టీ జిల్లాలో విస్తరించిందని తెలిపారు. కష్టజీవుల రాజ్యం కోసం పనిచేస్తున్న సిపిఎం పార్టీ విస్తరణలో ట్రేడ్ యూనియన్ అయినా, సామాజిక ఉద్యమమైన ఏ ఉద్యమం బాధ్యత ఇస్తే ఆ ఉద్యమం కోసం అహర్నిశలు కృషిచేసిన వ్యక్తి అని తెలిపారు. సిపిఎం పార్టీ కర్నూలు జిల్లా ఉద్యమంలో కొద్దిమంది ప్రముఖుల్లో టి.షడ్రక్ ఒకరు అని తెలిపారు. టి.షడ్రక్ వదిలి వెళ్ళిన ఆశయ సాధన కోసం కార్యకర్తలంతా కృషి చేయాలని పిలుపునిచ్చారు. నేడు ప్రతి మనిషి పుట్టుక సమాజ పరిణామంలో బయాలజికల్ గా ఉంటుంది. కానీ ఒకే ఒక్కడు నరేంద్ర మోడీ మాత్రం నేను నాన్ బయాలజికల్ అని చెప్పుకుంటున్నాడు. ఇది వాస్తవా ప్రకృతి ధర్మానికి విరుద్ధం అయింది. ఈ నాన్ బయాలజికల్ అని చెప్పుకునే వ్యక్తి నేడు సమాజాన్ని అభివృద్ధి, పురోగమనం వైపు కాకుండా తిరోగమనం వైపు, అభివృద్ధి నిరోధానికి, ప్రజలకు కష్టాలు తెచ్చే విధంగా, ప్రజలపై భారాలు పడి, బడా కార్పొరేట్లకు ఉపయోగపడే విధంగా చర్యలు ఉంటున్నాయని తెలిపారు. ఇలాంటి తరుణంలో కార్మికులు కర్షకులు వ్యవసాయ కూలీలు వారి హక్కుల కోసం ఆగస్టు 10వ తేదీ జరిగే జైల్ బరో కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం మన ధర్మ శాస్త్రాన్ని అమలు చేయడానికి ప్రయత్నం చేస్తుంది అందులో భాగంగానే సమాజంలో సగం బాగమైనా మహిళలు, 22% పైనే ఉన్న దళితులు ఆదివాసీలు, మైనార్టీల పై తీవ్రమైన దాడులు చేయడం, వారి హక్కులను హరించడం చేస్తుందని తెలిపారు. అలాగే విద్యార్థులు యువకులు పాలకుల యొక్క వైఫల్యాలను ప్రశ్నిస్తూ పెద్ద ఉద్యమాన్ని చేస్తే మోడీ ప్రభుత్వం వారిపైన నిర్బంధాన్ని ప్రయోగించడం అనేక అబండాలని మోపడం చేస్తుందని తెలిపారు. నేడు సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న కార్మికులు రైతులు వృత్తిదారులు కష్టజీవుల యొక్క హక్కుల కోసం క్విట్ ఇండియా ఉద్యమస్ఫూర్తితో ఆగస్టు 10వ తేదీ జరిగే జైలు బరో కార్యక్రమంలో వేలాదిమంది పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. వర్ధంతి కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పియస్.రాధాకృష్ణ, జి.రామకృష్ణ .యండి.అంజిబాబు జిల్లా కమిటీ సభ్యులు వై.నగేష్ .ఎన్ .అలివేలు, సి.గురు శేఖరు, అబ్దుల్లా, నగర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్. సాయి బాబా, ఆర్. నరసింహులు, కె.సుధాకరప్ప .కే. ప్రభాకర్, నగర కమిటీ సభ్యులు యస్.మహ్మద్ రఫీ.యస్.హుస్సేన్ భాష, బి.రాధాకృష్ణ, యస్.శ్యామల, జి.ధనలక్ష్మి, జి.యోసు.యం.భాస్కర్,వి. శంకర్, సి.శేషాద్రి మహిళా సంఘం జిల్లా నాయకులు సుజాత, నగర నాయకులు సావిత్రి, సావిత్రమ్మ, లక్ష్మీదేవి కార్మిక సంఘం జిల్లా నాయకులు ఎం. గోపాల్ రజక వృత్తిదారుల సంఘం నాయకులు సి.శ్రీనివాసులు ట్రేడ్ యూనియన్ నాయకులు నాగన్న, వెంకటస్వామి గోవిందు మోహన్ పరమేశు మధు తదితరులు పాల్గొన్నారు.



# అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న రైతును ఆదుకోవాలి

**- కుటుంబానికి 10 లక్షల ఆర్థిక సాయం చేయాలి**

**- ఏపీ రైతు సంఘం డిమాండ్.**



**కొత్తపల్లి - నంది పత్రిక :** మండలంలోని కొత్త మాడుగుల గ్రామంలో అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న బాల స్వామి గౌడు కుటుంబానికి ప్రభుత్వం 10 లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందించాలని ఏపీ రైతు సంఘం నాయకులు జిల్లా అధ్యక్షుడు ఏ.రాజశేఖర్,జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు మంగళవారం వారి కుటుంబ సభ్యులను పరమర్శించి వారికి ధైర్యం చెప్పారు అనంతరం మాట్లాడుతూ బాల స్వామి గౌడ్ తనకున్న రెండు ఎకరాల సొంత పొలంతో కౌలుకు తీసుకొని మరొక 40 ఎకరాల భూమిలో మొక్కజొన్న మినుము తదితర పంటలు వేసి లక్షలాది రూపాయలు పెట్టుబడి పెట్టి నా సరైన పంటలు రాక పోవడంతో వచ్చిన పంటలకు గిట్టుబాటు ధర లేక నష్టపోయాడన్నారు అప్పులు చేయడం అప్పులకు వడ్డీలు పెరగడంతో ఈ సంవత్సరం మళ్లీ అప్పులు చేసి పంటలు వేసిన వర్షాలు లేకపోవడంతో పంటలు వచ్చే పరిస్థితి లేదని అప్పులు తీర్చేఅవకాశంలేదనీభావించి ఆత్మహత్య చేసుకున్నడన్నారు బాలస్వామి గౌడ్ కు భార్య,కుమారుడు, కూతురు ఉన్నారని బ్యాంకు లోన్స్ తోపాటు ప్రైవేటు అప్పులు కలిపి 12 లక్షలు అస్సలు పాటు వడ్డీ ఉందనీ కుటుంబ సభ్యులు తెలిపారన్నారు అప్పులతో పాటు కుటుంబాన్ని పోషించుకోవాల్సిన అవసరం ఉందని పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఆత్మహత్య చేసుకున్న బాలస్వామి గుడ్ కుటుంబానికి 10 లక్షల నష్టపరిహారం వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు వీరితోపాటు రంగస్వామి,అశోక్ గ్రామ పెద్దలు చిన్న పుల్లారెడ్డి శేఖర్ తదితర రైతులు పాల్గొన్నారు.

# తవిసికొండ పాపసాని కొట్టాల లో ఎంఎల్ఎ కోట్ల డోర్ టు డోర్ ప్రచారం.



**బేతంచెర్ల ఆగస్టు 4 ( నందిపత్రిక ).** తెలుగుదేశం పార్టీ చేపట్టిన -"2 ఏళ్ల నమ్మకం సంక్షేమం, అభివృద్ధి ఇంటింటికి తెలుగుదేశం"లి కార్యక్రమంలో భాగంగా 9వ రోజు బేతంచర్ల మండలంలోని పాపసాని కొట్టల,తవిసి కొండ మరియు హుసేనాపురం గ్రామాలలో గౌరవ డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి పాల్గొని ఇంటింటికీ వెళ్లి రాష్ట్ర ప్రభుత్వము గత రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల గురించి మంగళవారం ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో డోన్ నియోజకవర్గ అబ్జర్వర్ గోవర్ధన్ రెడ్డి తవిసికొండ వెంకటేశ్వర రెడ్డి,టిడిపి నాయకులు, కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొని విజయవంతం చేశారు.

## తల్లిపాలే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం. అంగన్వాడీ టీచర్లు



**మహానంది,ఆగస్టు 04 (నంది పత్రిక):-** తల్లిపాలే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం అని అంగన్వాడీ టీచర్లు లక్ష్మీనారాయణమ్మ, మహేశ్వరి పేర్కొన్నారు. మంగళవారం మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని ఎస్సీ కాలనీ, మెట్ట వద్ద అంగన్వాడి కేంద్రాల్లో ప్రపంచ తల్లి పాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తల్లిపాలే పిల్లలకు అమృత తుల్యమని, బిడ్డ శారీరక ఎదుగుదలకు ఎంతో తోడ్పడతాయి అన్నారు. పుట్టిన వెంటనే ముర్రుపాలు తాగేలా చూడాలన్నారు. తల్లి ఇచ్చే పాలల్లో రోగ నిరోధక శక్తి పెంచే అంశాలు ఉంటాయని, బిడ్డ పలు రకాల వ్యాధుల బారిన పడకుండా ఎంతగానో దోహదపడుతుందన్నారు.ఆరు నెలల వరకు తల్లి పాలను మాత్రమే అందించాలని, తర్వాత మంచి పౌష్టికాహారిన్న ఇవ్వడం ద్వారా పిల్లలు ఆరోగ్యంగా ఎదుగుతారన్నారు. బిడ్డ ఎదుగుదలకు కావాల్సిన ప్రోటిన్లు, పోషకాలు, మాంసకృత్తులు, పిండి పదార్థాలన్ని సమతుల్యంగా తల్లిపాలల్లో లభిస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఏ రమేష్, మహిళా పోలీస్ రమాదేవి, ఆశా వర్కర్ నాగలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.తిమ్మాపురం, అబ్బిపురం,మరియు మండలంలోని పలు అంగన్వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు.

# మండలి వెంకట కృష్ణారావుకు ఘన నివాళి

**కర్నూల్ సిటీ నంది పత్రిక** ప్రఖ్యాత గాంధేయవాది, సంఘసేవకుడు, తెలుగు భాషాసంస్కృతికి విశిష్ట సేవలందించిన దివంగత మండలి వెంకట కృష్ణారావు జయంతి సందర్భంగా మంగళవారం కర్నూలు నగరపాలక సంస్థ కార్యాలయంలో కమిషనర్ చల్లా ఓబులేసు ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. కృష్ణారావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మండలి వెంకట కృష్ణారావు తెలుగు భాష, సంస్కృతి పరిరక్షణకు, గ్రామీణాభివృద్ధికి, సమాజ సేవకు చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. మొదటి ప్రపంచ తెలుగు మహాసభల నిర్వహణలో ఆయన పోషించిన పాత్ర విశేషమని, దివిసీమ ప్రాంత ప్రజల అభ్యున్నతి కోసం ఆయన చేసిన సేవలు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. నేటి తరానికి ఆయన జీవితం స్ఫూర్తిదాయకమని, ప్రజాసేవలో నిబద్ధత, మానవతా విలువలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, కార్యదర్శి నాగరాజు, మేనేజర్ జునైద్, ఎస్ఈ రమణమూర్తి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం.రఘు, సూపరింటెండెంట్ రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



# నగర ప్రగతిలో మరో కీలక మైలురాయి

**రేపు చౌరస్తా బైపాస్, ఆధునికీకరించిన గడియారం ఆసుపత్రి ప్రారంభోత్సవం**

**నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు**

**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు నగరంలో ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించే లక్ష్యంతో నగరపాలక సంస్థ మరో కీలక మైలురాయిని చేరుకోనుందని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు పేర్కొన్నారు. మంగళవారం ఆయన నగరంలో పూర్తి అయిన కీలక అభివృద్ధి పనులను పరిశీలించి, తుది ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా నగరపాలక సంస్థ అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతోందన్నారు. ఆధునికీకరించిన చారిత్రాత్మక గడియారం ఆసుపత్రి, చౌరస్తా వద్ద ట్రాఫిక్ రద్దీని తగ్గించి వాహనాల రాకపోకలను మరింత సులభతరం చేసేందుకు ఆంజనేయస్వామి ఆలయం వెనుక నిర్మించిన నూతన బైపాస్ రహదారి, అలాగే కొండారెడ్డి బురుజు ఓపెన్ థియేటర్ పార్కులో ఏర్పాటు చేసిన ఔట్‌డోర్ ప్రొజెక్షన్ స్క్రీన్‌ను రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య, ఆహార ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి. భరత్ బుధవారం ప్రారంభించనున్నట్లు తెలిపారు. గడియారం ఆసుపత్రి ఆధునికీకరణతో ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని, నూతన బైపాస్ రహదారితో ట్రాఫిక్ రద్దీ తగ్గి ప్రయాణ సమయం ఆదా కావడంతో పాటు ప్రజలకు సౌకర్యవంతమైన రాకపోకలు కలుగుతాయని పేర్కొన్నారు. కొండారెడ్డి బురుజు ఓపెన్ థియేటర్ పార్కులో ఏర్పాటు చేసిన ఔట్‌డోర్ ప్రొజెక్షన్ స్క్రీన్ ద్వారా ప్రజలకు అవగాహన కార్యక్రమాలు, సాంస్కృతిక, వినోదాత్మక ప్రదర్శనలు నిర్వహించే అవకాశం కలుగుతుందన్నారు. అదేవిధంగా విజయలక్ష్మి నగర్‌లో డ్రైనేజీ సమస్యను పరిశీలించి, శాశ్వత పరిష్కారం కోసం నూతన డ్రైనేజీ కాలువ నిర్మించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం పరిమళ నగర్‌లోని అన్న



క్యాంటీన్‌ను తనిఖీ చేసి, ప్రజలకు నాణ్యమైన ఆహారం, పరిశుభ్రమైన వాతావరణంలో సేవలు అందేలా చర్యలు కొనసాగించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం. రఘు, ఏసీపీ నాగరాజు, డీఈఈ శ్రీనివాసన్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు రవి, మునిస్వామి, వలి, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉలిందకొండ పోలీసు స్టేషన్ ను తనిఖీ చేసిన కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్

**రోడ్డు ప్రమాదాల నివారణకు సమర్థవంతమైన చర్యలు చేపట్టాలి జిల్లా ఎస్పీ**

**సైబర్ మోసాల పట్ల ప్రజలను అప్రమత్తం చేయండి .**



**కర్నూల్ సిటీ నంది పత్రిక** ఉలిందకొండ పోలీసు స్టేషన్ ను కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ మంగళవారం తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసుల్లో పెండింగ్ కేసులు వాటి స్థితిగతులు, నిందితుల అరెస్టు, కేసుల దర్యాప్తులు, వాటి పురోగతి పై కేసుల ఫైళ్ళను క్షుణ్ణంగా పరిశీలించారు. రోడ్డు ప్రమాదాల నివారణ చర్యల గురించి ఆరా తీశారు.డ్రంకెన్ డ్రైవ్, ఒపెన్ డ్రింకింగ్ లపై ప్రత్యేక దృష్టి సారించి తనిఖీలు చేపట్టాలన్నారు.ప్రాపర్టీ కేసులను చేధించి రికవరీలు చేయాలన్నారు. విజిబుల్ పోలీసింగ్ చేయాలన్నారు. బాధితులు పోలీసుస్టేషన్ ను ఆశ్రయించినప్పుడు వారి సమస్యలకు పరిష్కారం చూపాలన్నారు. సైబర్ నేరాలపై, మహిళల పై జరిగే నేరాల గురించి, మహిళల రక్షణ చట్టాల పై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లా ఎస్పీ తో పాటు కర్నూలు రూరల్ సిఐ చంద్రబాబు నాయుడు, ఉలిందకొండ ఎస్సై నిరంజన్ రెడ్డి ఉన్నారు.

## వరి పంటలో ఎకరాకు ముడి జింకు వాడాలి




**మహానంది,ఆగస్టు 04 (నంది పత్రిక):-** వరి పంటలో ఎకరాకు ఇరవై కిలోల ముడి జింకు తప్పనిసరిగా వాడాలని మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఏవో మాట్లాడుతూ..పైపాటుగా కాంప్లెక్స్ ఎరువులు, భాస్వరం ఎరువులు వాడరాదన్నారు. ముడి జంకును భాస్వరం ఎరువులతో కలిపి వాడరాదని, వరి నారు వేర్లను సూడోమోనాస్ ద్రావణంలో ముంచి నాటుట ద్వారా అగ్గి తెగులును నివారించుకోవచ్చు అన్నారు.వరి నారు కొసలను తుంచి నాటుట ద్వారా కాండం తొలుచు పురుగును నివారించుకోవచ్చు అని,వరి నారు ను ఆలస్యంగా నాటుకున్నట్లైతే ఎకరానికి 20 నుండి 25 కేజీలు నత్రజనిని అదనంగా వేసుకోవాలన్నారు.పంట వేసిన ప్రతి రైతు రైతు సేవా కేంద్రం సిబ్బందిని కలిసి పంట నమోదు చేయించుకోవాలని,ఈనెల 15లోగా వరి, మొక్కజొన్న, మినుము పంటలకు పంట బీమా తప్పనిసరిగా చేయించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి వెంకటేశ్వర్లు, గ్రామ ఉద్యాన అధికారి సుభాష్ చంద్రబోస్, రైతులు పాల్గొన్నారు.

# రైతులకు శాశ్వత నీటి భద్రత కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**రాయలసీమ అభివృద్ధి, సాగునీటి ప్రాజెక్టుల పూర్తి ప్రభుత్వ లక్ష్యం**

**రాష్ట్ర మంత్రులు ఎన్ఎండీ ఫరూక్, బీసీ జనార్దన్ రెడ్డి**

**ప్రస్తుత పరిస్థితుల్లో వరి కంటే ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**




**నంద్యాల బ్యూరో, ఆగస్టు 04(నంది పత్రిక):-** రాయలసీమ ప్రాంత సమగ్ర అభివృద్ధితో పాటు సాగునీటి ప్రాజెక్టులను వేగవంతంగా పూర్తి చేసి రైతులకు శాశ్వత నీటి భద్రత కల్పించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బి.సి. జనార్దన్ రెడ్డి తెలిపారు. మంగళవారం నంద్యాల పట్టణంలోని స్టేట్ గెస్ట్ హౌస్‌లో రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్‌తో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గోరుకల్లు జలాశయానికి గతంలో చేపట్టిన పనులను ప్రస్తుతం మరింత బలోపేతం చేస్తూ రూ.53 కోట్లతో నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచే పనులు చేపట్టినట్లు తెలిపారు. రిజర్వాయర్‌లో లీకేజీల నివారణ కోసం రూ.54 కోట్లతో పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. అలగనూరు రిజర్వాయర్‌కు గతంలో ప్రతిపాదించిన మరమ్మతుల కంటే ప్రస్తుతం విస్తృత స్థాయిలో పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. శ్రీశైలం, గోరుకల్లు, అలగనూరు తదితర సాగునీటి ప్రాజెక్టుల మరమ్మతులు, అభివృద్ధి కోసం రూ.610 కోట్లతో పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. రాయలసీమకు కృష్ణా జలాలను సమర్థవంతంగా అందించేందుకు అవుకు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, హంద్రీ-నీవా, గండికోట, ఎస్ఆర్‌బీసీ వంటి ప్రాజెక్టులకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. 2024-25 సంవత్సరంలో గండికోటకు 60 టీఎంసీలు, ఎస్ఆర్‌బీసీకి 7 టీఎంసీల నీటిని అందించామని, 2025-26లో కూడా ఎస్ఆర్‌బీసీకి 6 టీఎంసీల నీటిని విడుదల చేసి సాగుతో పాటు పరిశ్రమలకు అవసరమైన నీటి సరఫరాను కూడా కొనసాగిస్తున్నామని తెలిపారు. దీంతో పరిశ్రమలు, సిమెంట్ కర్మాగారాల అభివృద్ధికి ఊతం లభిస్తుందని పేర్కొన్నారు. రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులపై గత రెండేళ్లలో రూ.12,484 కోట్లు ఖర్చు చేశామని, 2026-27 బడ్జెట్‌లో మరో రూ.10,014 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. రాబోయే మూడేళ్లలో రూ.35,313 కోట్లతో 36 ప్రాధాన్యత ప్రాజెక్టులను పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని, వాటిలో 14 ప్రాజెక్టులు రాయలసీమకు చెందినవేనని వివరించారు. రాయలసీమ హార్టీకల్చర్ కోసం లక్ష కోట్ల రూపాయలతో ప్రాజెక్టు తయారవుతోందన్నారు. తుంగభద్ర గేట్లను 5 రోజుల్లో బిగించి 30 టిఎంసిల నీటిని కాపాడడం జరిగిందని మంత్రి వివరించారు. జిల్లాలో డ్రోన్ హబ్, గోరుకల్లు దగ్గర ఇండస్ట్రియల్ హబ్... అనేకమైన పరిశ్రమలు వస్తున్నాయని, బనగానపల్లె నియోజకవర్గంలో అల్ట్రాటెక్ సెకండ్ యూనిట్ ను దాదాపుగా 4,000 కోట్లతో కొలిమిగుండ్లలో ఏర్పాటు చేస్తున్నామని, రామ్కో విస్తరణ కూడా చేపట్టడం జరుగుతోందని మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, శ్రీశైలం జలాశయం పూర్తి సామర్థ్యం 885 అడుగులు (215 టీఎంసీలు) కాగా, ప్రస్తుతం ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాల కారణంగా 860 అడుగుల (105 టీఎంసీలు) వరకు నీటి నిల్వ ఉన్నట్లు తెలిపారు. జిల్లాలో ఏడాది పొడవునా గ్రామీణ, పట్టణ ప్రాంతాలకు తాగునీటి సరఫరా నిరంతరాయంగా కొనసాగించేందుకు సుమారు 9 టీఎంసీల నీరు అవసరమవుతుందని, రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లను నింపి తాగునీటి కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామని కలెక్టర్ తెలిపారు. ఖరీఫ్ సీజన్‌లో ప్రస్తుతం వరి సాగుకు అవసరమైనంత సాగునీరు అందుబాటులో లేకపోవడం, వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో రైతులు నష్టపోకుండా మినుము, కంది, పెసర, జొన్న, కొర్రలు, ఆముదం వంటి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని కలెక్టర్ సూచించారు. రైతులందరూ తప్పనిసరిగా పంటల బీమా నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలో ఏ గ్రామానికీ తాగునీటి ఎద్దడి తలెత్తకుండా, ఏ రైతుకూ ఇబ్బందులు కలగకుండా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పరిస్థితులను నిరంతరం సమీక్షిస్తూ అవసరమైన అన్ని ముందస్తు చర్యలు చేపడుతున్నామని కలెక్టర్ తెలిపారు.

## 6న సామాజిక న్యాయం ప్రజాస్వామ్య, రాజ్యాంగ హక్కుల పరిరక్షణపై రాష్ట్రస్థాయి రౌండ్ టేబుల్ సమావేశం




**కర్నూల్ సిటీ నంది పత్రిక** జిల్లా కాంగ్రెస్ కమిటీ, కర్నూలు ఆధ్వర్యంలో ఈ నెల ఆగస్టు 6, 2026 (గురువారం) ఉదయం 10:30 గంటలకు కళా వెంకట్రావు భవనం, కర్నూలులో "సామాజిక న్యాయం ప్రజాస్వామ్య, రాజ్యాంగ హక్కుల పరిరక్షణ" అంశంపై రాష్ట్రస్థాయి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు అడ్వకేట్ క్రాంతి నాయుడు బోయ తెలిపారు. ఈ సమావేశానికి ఆల్ ఇండియా దళిత్ సేన జాతీయ అధ్యక్షులు, మాజీ ఐఐఎస్ అధికారి, ప్రముఖ అంబేద్కర్‌వాది జె.బి. రాజు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. అలాగే ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ వివిధ విభాగాల రాష్ట్ర చైర్మన్లు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, వివిధ సామాజిక వర్గాల రాష్ట్ర నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు, మేధావులు, న్యాయవాదులు, విద్యావేత్తలు, యువజన నాయకులు పాల్గొని సామాజిక న్యాయం, రాజ్యాంగ విలువల పరిరక్షణ, వెనుకబడిన వర్గాల హక్కుల సాధనపై చర్చించనున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంఘాల ప్రతినిధులు, ప్రజాసంఘాల నాయకులు, మేధావులు, విద్యార్థులు, యువత, ప్రజాస్వామ్య పరిరక్షణకు కట్టుబడి ఉన్న ప్రతి ఒక్కరూ ఈ సమావేశానికి విచ్చేసి విజయవంతం చేయాలని అడ్వకేట్ క్రాంతి నాయుడు బోయ కోరారు.

## యజమానులు ముందుకు రాకపోతే స్వాధీనం చేసుకున్న 29 వాహనాల బహిరంగ వేలం.





**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ కేసులకు సంబంధించి గత కొన్ని సంవత్సరాలుగా పోలీసుల స్వాధీనంలో ఉన్న 29 ద్విచక్ర వాహనాలు ప్రస్తుతం పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో ఉన్నాయి.ఈ వాహనాలను రవాణా శాఖ అధికారులచే పరిశీలించి, వాటి ప్రస్తుత స్థితి ఆధారంగా వాల్యుయేషన్ సర్టిఫికెట్ జారీ చేసి, స్క్రాప్ వాహనాలుగా విలువ నిర్ధారణ చేశారు.ఈ 29 వాహనాలకు సంబంధించిన నిజమైన యజమానులు ఎవరైనా ఉంటే, వాహన యాజమాన్యాన్ని నిరూపించే రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ (ఆర్సీ ), బీమా పత్రాలు, గుర్తింపు కార్డు, ఇతర సంబంధిత ధ్రువపత్రాలతో కర్నూలు నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్‌ను వెంటనే సంప్రదించాలి.నిర్దేశిత గడువులోగా ఎవరూ వాహన యజమాని నిరూపించుకోని పక్షంలో, చట్టపరమైన నిబంధనల మేరకు పోలీసుల స్వాధీనంలో ఉన్న 29 ద్విచక్ర వాహనాలను త్వరలో బహిరంగ వేలం (ఆక్షన్ ) ద్వారా విక్రయించనున్నట్లు తెలియజేయడమైనది. అందువల్ల, సంబంధిత వాహనాల యజమానులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని, ఆలస్యం చేయకుండా అవసరమైన ధ్రువపత్రాలతో కర్నూలు నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని కర్నూలు నాలుగో పట్టణ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ విక్రమసింహ మంగళవారం తెలిపారు.

## సుఖ వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలి..




**చాగలమర్రి ఆగస్టు 4 నంది పత్రిక** ప్రతి ఒక్కరూ సుఖ వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలని సి ఇ ఆర్ డి ఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ కౌన్సిలర్ నాగమల్లిక తెలిపారు. మంగళవారం కొత్త ఎస్సీ కాలనీలో ఎన్జీవో ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్జీవో కౌన్సిలర్ మాట్లాడుతూ గ్రామస్థాయిలో సంచార వాహనం ద్వారా సుఖ వ్యాధులకు సంబంధించి హెచ్ఐవి పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. 18 సంవత్సరాలు పైబడిన వారు వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. హెచ్ఐవి ఉన్నట్లయితే మందుల ద్వారా జీవించే కాలాన్ని పొడిగించుకునే అవకాశం ఉందని ఆమె తెలిపారు. అవగాహన సదస్సులో ల్యాబ్ టెక్నీషియన్ బాలాజీ రావు,ఓ ఆర్ డబ్ల్యు మల్లేశ్వరి, రుబీనా, షబానా, చందన, తదితరులు పాల్గొన్నారు.

## నెమక్కల్ దళితులపై జరిగిన ఘటనకు సంబంధించిన బాధితులను పరామర్శించిన టిడిపి ఎమ్మెల్యేలు, ఇంచార్జ్

**కర్నూల్ సిటీ నంది పత్రిక** దళిత మహిళపై ఆలూరు ఎమ్మెల్యే వీరుపాక్షి వారి అనుచరులు దాడి చేయడాన్ని ఖండిస్తూ మడకశిర ఎమ్మెల్యే యం యస్ రాజు ,నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య , ఆలూరు టీడీపీ ఇంచార్జి వైకుంఠం జ్యోతి , కర్నూలు జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ తో పాటు కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి నేమకల్ గ్రామానికి వెళ్లి భాధిత మహిళను పరామర్శించి అండగా ఉంటామని తెలియజేయడమైనది . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దళిత మహిళపై దాడి హేయమైన చర్యగా పేర్కొన్నారు . కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వ అభివృద్ధిని చూసి ఓర్వలేకనే వైసీపీ నాయకులు దాడులకు పాల్పడుతున్నారని కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆలూరు నియోజకవర్గం చిప్పగిరి మండలంలోని నెమకల్లు గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త నాగరాజు భార్య అయిన సుచిత్ర పై వైసీపీ ఎమ్మెల్యే వీరుపాక్షి, వారి తనయుడు, సోదరుడు వారి అనుచరులు సుమారు 200 మంది దాడి చేయడం అమానుషమని ఖండించారు. ప్రజాస్వామ్యంలో రాజకీయ కక్షలతో మహిళలు, దళితులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలపై వైసీపీ వర్గీయులు దాడులకు దిగడం దారుణమని పేర్కొన్నారు. రాజకీయంగా ఎదుర్కోలేకనే వైసీపీ నాయకులు భౌతిక దాడులకు పాల్పడటం వారి బలహీనతకు నిదర్శనమన్నారు. అంబేద్కర్ ఆశయాలను నినదించే వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు దళితులపై జరిగిన దాడులను అరికట్టడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు.దళిత మహిళ వస్త్రాన్ని చించివేసి దారుణంగా ప్రవర్తించి ఆ నెపాన్ని ఆమె భర్త మీద మోసి వైసీపీ వారి సోషల్ మీడియాలో వేసుకుంటూ నిజాన్ని వక్రీకారుస్తున్నారని అన్నారు.ప్రస్తుత కూటమి ప్రభుత్వం బాధితులకు అండగా నిలుస్తుందని, చట్టం ముందు ఎవరైనా సమానమేనని స్పష్టం చేశారు. దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను కోరారు.గతంలో వైసీపీ ప్రభుత్వం రాజారెడ్డి రాజ్యాంగం అమలు పరచి దళితుల అణిచివేతకు గురి చేస్తే ఇప్పుడు కూటమి ప్రభుత్వం అంబేద్కర్ రాజ్యాంగాన్ని అమలు పరచి దళితులకు అండగా నిలుస్తుందన్నారు.ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ శాంతి భద్రతలను పరిరక్షించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి పేర్కొన్నారు.



## జిల్లా డి సి ఇ బి సెక్రెటరీ నియామకం సీనియారిటీ ప్రతిపాదికన జరగాలి - కర్నూలు జిల్లా ఫ్యాప్టో




**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు జిల్లా యందు ఖాళీగా ఉన్న డిస్ట్రిక్ట్ కామన్ ఎగ్జామినేషన్ బోర్డు సెక్రటరీ ని నియమావళి ప్రకారం సీనియారిటీ ప్రతిపాదికన జరగాలి అని మంగళవారం కర్నూలు జిల్లా ఫ్యాప్టో కార్యదర్శి భాస్కర్ నాయకత్వం లో జిల్లా విద్యాధికారి కి ప్రాతినిధ్యం చేయడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి కర్నూలు జిల్లా డి సి ఇ బి సెక్రెటరీ నియామకం సీనియారిటీ ప్రతిపాదికన ప్రభుత్వ నియమావళి ప్రకారం జరుగుతుందని ఈ విషయం లో ఎటువంటి అపోహల కు తావు లేకుండా పారదర్శకంగా ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా ఫ్యాప్టో కార్యదర్శి భాస్కర్, యు టి ఎఫ్ నాయకులు రవి కుమార్, ఎ పి టి ఎఫ్ 1938 నాయకులు ఇస్మాయిల్,ప్రధానోపాధ్యా య సంఘము నాయకులు హుస్సేన్, శ్రీనివాస్ యాదవ్, ఆప్టా నాయకులు సేవా లాల్ నాయక్, డి టి ఎఫ్ నాయకులు భీమన్న, బి టి ఎ నాయకులు వెంకటేష్ మండల విద్యాధికారుల సంఘం నాయకులు రమేష్ పాల్గొన్నారు

## కేవీపీఎస్ సీఐటీయూ ఆధ్వర్యంలో బేతంచెర్ల నగర పంచాయతీ కార్యాలయం ఎదుట ధర్నా

**బేతంచెర్ల ఆగస్టు 4 ( నందిపత్రిక ).** బేతంచెర్ల పట్టణంలోని దళితవాడల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కేవీపీఎస్, సీఐటీయూ ఆధ్వర్యంలో బేతంచెర్ల నగర పంచాయతీ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ కార్య క్రమానికి మద్దిలేటి, జార్జి అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఆర్.మద్దయ్య, వై. ఎల్లయ్య, బి.రామాంజనేయులు మాట్లాడుతూ, దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 76 సంవత్సరాలు గడిచినా, దళితవాడల్లో ఇప్పటికీ మౌలిక సదుపాయాల సమస్యలు కొనసాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.14వ వార్డులో మార్కెట్‌ను తొలగిస్తామని దాదాపు పది సంవత్సరాలుగా చెబుతున్నప్పటికీ,ఇప్పటికీ తొలగించలేదని,అక్కడ పేరుకు పోయిన చెత్త, దుర్వాసన కారణంగా ప్రజలు అనారోగ్యానికి గురై ఆసుపత్రుల పాలవుతున్నారని తెలిపారు. అలాగే ఆ ప్రాంతంలో రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయని, మంచినీటి కొరత తీవ్రంగా ఉందన్నారు.17వ వార్డులో మరుగుదొడ్ల కొరత, డ్రైనేజీ సమస్యలు, రోడ్ల దుస్థితి తీవ్రంగా ఉన్నాయని పేర్కొన్నారు. ఇంటింటికీ వచ్చే కొళాయిల నీటిలో మట్టి వాసన వస్తోందని, ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అనంతరం దళితవాడల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ బేతంచెర్ల నగర పంచాయతీ మేనేజర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఖాజా బాషా, కె.రామాంజ నేయులు, చిన్న కిట్టయ్య,చంద్రశేఖర్,జొళ్ళు మద్దయ్య,రవి పాల్గొన్నారు.



# దళితులకు ఎక్కడా అన్యాయం జరగకూడదు..!



## జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశంలో రాజంపేట సబ్ కలెక్టర్ హెచ్.ఎస్. భావన

**కడప, బ్యూరో చీఫ్ ఆగస్టు 4 నంది పత్రిక** దళితులకు ఎక్కడా అన్యాయం జరగకుండా చూడడమే కాకుండా జిల్లాలో సామాజిక రుగ్మతలను సమూలంగా తొలగించడమే.. విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ లక్ష్యం అని రాజంపేట సబ్ కలెక్టర్ హెచ్.ఎస్.భావన పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో.. సాంఘీక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ (డీవీఎంసీ) సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాజంపేట సబ్ కలెక్టర్ హెచ్.ఎస్.భావన తోపాటు డిఆర్వో మల్లికార్జునుడు, గౌరవ అతిథిగా బద్వేలు ఎమ్మెల్యే డా. సుధా హాజరయ్యారు.ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీకి సంబందించిన కేసులలో బాధితులకు న్యాయంతో పాటు త్వరితగతిన పరిహారం అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతోందన్నారు. సమావేశంలో అజెండాలో పొందుపరిచిన ప్రతి అంశాన్ని విడివిడిగా పరిశీలిస్తూ అధికారుల నుంచి పూర్తి వివరాలు సేకరించి, అవసరమైన సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఎస్సీ, ఎస్టీ కింద నమోదయ్యే ప్రతి కేసులో బాధితులకు సత్వర న్యాయం అందించడంతో పాటు, ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని రకాల సహాయ, పునరావాస, ఉపాధి అవకాశాలు నిబంధనల ప్రకారం ఎలాంటి జాప్యం లేకుండా అందేలా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు. చట్టం అమలులో అలసత్వానికి తావులేకుండా ప్రతి కేసును బాధ్యతాయుతంగా పర్యవేక్షించాలని ఆమె స్పష్టం చేశారు. జిల్లాలో ఎస్సీ, ఎస్టీ (పీఓఏ) చట్టం కింద నమోదైన పెండింగ్, దర్యాప్తులో ఉన్న కేసుల పురోగతిని సబ్ కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. పులివెందుల, కడప, ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, మైదుకూరు, రాజంపేట పోలీసు ఉపవిభాగాలు, మహిళా పోలీసు స్టేషన్ల పరిధిలో నమోదైన కేసుల వివరాలను సమీక్షిస్తూ, దర్యాప్తు ఆలస్యానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఫోరెన్సిక్ నివేదికలు, న్యాయస్థానాల్లో ఉన్న స్టేలు, ఇతర పరిపాలనా కారణాల వల్ల పెండింగ్‌లో ఉన్న కేసులను వేగవంతంగా పూర్తి చేసి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.బాధితులకు ఆర్థిక సహాయం విషయంలో ఎలాంటి ఆలస్యం ఉండకూడదని స్పష్టం చేసిన సబ్ కలెక్టర్, 2026 జనవరి 1 నుంచి జూలై 20 వరకు ఎస్సీ, ఎస్టీ (పీఓఏ) చట్టం కింద మంజూరైన ఆర్థిక సహాయం సంబందిత అంశాలపై సమీక్షించారు. ఈ పీరియడ్ న్ 34 కేసులకు చెందిన 46 మంది బాధితులకు రూ.74,31,250 ఆర్థిక సహాయం అందించిన వివరాలను పరిశీలిస్తూ, అర్హులైన ప్రతి బాధితుడికి నిబంధనల ప్రకారం సకాలంలో పరిహారం అందేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. బద్వేలు ఎమ్మెల్యే డా. సుధా.. తమ నియోజకవర్గ పరిధిలోని ఎస్సి ఎస్టి అట్రాసిటీ కేసుల ఆలస్యంపై సమీక్షించారు. డెడ్ సందర్భంగా బాధితుల కుటుంబాలకు ప్రభుత్వం కల్పిస్తున్న ఉపాధి, ఉద్యోగ అవకాశాలు, పింఛన్లు, పునరావాస చర్యలు కూడా నిబంధనల ప్రకారం పూర్తిస్థాయిలో అమలయ్యేలా సంబంధిత శాఖలు



ప్రత్యేక దృష్టి సారించాలని కమిటీ సభ్యులను కోరారు. బాధిత కుటుంబాల జీవనోపాధి మెరుగుపడేలా అవసరమైన ప్రతి చర్యను వేగవంతం చేయాలన్నారు.ప్రత్యేక ఎస్సీ, ఎస్టీ కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసుల విచారణ పురోగతి, కేసుల పరిష్కారం, శిక్షల శాతం తదితర అంశాలను కూడా కమిటీ సమగ్రంగా సమీక్షించింది. ప్రత్యేక ప్రభుత్వ న్యాయవాది సమర్పించిన నివేదిక ఆధారంగా కేసుల స్థితిగతులను పరిశీలించిన సబ్ కలెక్టర్, నాణ్యమైన దర్యాప్తు, సమగ్ర ఆధారాల సేకరణ ద్వారా నిందితులకు చట్టపరంగా కఠిన శిక్షలు పడేలా పోలీసు, అభియోగ శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను సంబంధిత శాఖలు నిర్దేశిత గడువులో అమలు చేయాలని, ప్రతి కేసుపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని, బాధితులకు న్యాయం జరిగే వరకు అన్ని శాఖలు సమిష్టిగా పనిచేయాలని సబ్ కలెక్టర్ హెచ్.ఎస్. భావన స్పష్టం చేశారు. కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు చింతామణి, ఎస్డీసి నీలమయ్య, ఎంప్లాయిమెంట్ అధికారి సురేష్ కుమార్, కడప, జమ్మలమడుగు, పులివెందుల, బద్వేలు డివిజన్ల ఆర్.డి.ఓ లు మురళి, శిరీష, చిన్నయ్య, చంద్రమోహన్, డివిజనల్ పోలీసు అధికారులు (ఎస్డీపీఓలు), ప్రత్యేక ప్రభుత్వ న్యాయవాది శైలజ, తదితర కమిటీ సభ్యులు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహానంది దేవస్థానం పాలక మండలి సభ్యుడుగాఎన్నికైన యం. కాశీనాయక్ కు ఘన సన్మానం



**నంది పత్రిక ఆత్మకూరు..** మహానంది దేవస్థానం పాలక మండలి సభ్యుడుగా ఎన్నికైన ఆత్మకూరు మండలం, ముష్టపల్లి గ్రామానికి చెందిన యం.కాశీ నాయక్ కు వివిధ గిరిజన సంఘాల నాయకులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాశీ నాయక్ మహానంది దేవస్థానం పాలక మండలి సభ్యుడుగా ఎన్నిక కావడం హర్షించదగ్గ విషయమని,సౌమ్యుడు, స్నేహశీలి,మృధుస్వభావి, అందరి వాడు,యం. కాశీ నాయక్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ అవకాశం కల్పించిన గౌరవనీయులు పెద్దలు శ్రీశైలం నియోజకవర్గం శాసన సభ్యులు బుడ్డా రాజశేఖర్ రెడ్డి కి గిరిజనులు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాజు నాయక్, జవహర్ నాయక్, రవి నాయక్,యస్.కె.బాలనాయక్, రాంబాలాజీ నాయక్, నాగస్వామి నాయక్, హనుమంతు నాయక్, ముష్టపల్లి గ్రామ నాయకులు వెంకట రాముడు, రాం నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలలో వ్యాధి నిరోధక శక్తి ఉంటుంది : అంగన్వాడి టీచర్ భారతి



**జూపాడుబంగ్లా ఆగష్టు 4(నంది పత్రిక )** ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జూపాడుబంగ్లా మండలము పోతులపాడు గ్రామం నందు అంగన్‌వాడీ కేంద్రం 2 లో మంగళవారం అంగన్వాడి టీచర్ భారతి బాలింతలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పుట్టిన గంటలోపు ముర్రుపాలు పట్టించాలని, మొదటి ఆరు నెలలు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, అలా చేయడంవల్ల పిల్లల్లో వ్యాధి నిరోధక శక్తి పెరిగిబిడ్డ ఆరోగ్యంగా ఉంటుందని, తల్లికి శిశువుకు బంధం బలపడుతుందని విషయాలు తల్లుల గమనించాలని సూచించారు. పుట్టిన వెంటనే శిశువుకు ముర్రుపాలు పట్టించడం ఎంతో అవసరమన్నారు. పుట్టిన తొలి ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని ఆమె సూచించారు. అదేవిధంగా క్రమం తప్పకుండా చిన్నారులను అంగన్వాడి కేంద్రాలకు పంపించాలని ఆమె చిన్నారుల తల్లులకు సూచించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఆయాలు,చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

# ‘సీమ’కు నీరివ్వకుండా కిందికి వదిలితే ఖబడ్దార్

## శ్రీశైలంలో ఎఫ్ఆర్ఎల్ వచ్చాకే దిగువకు నీరు
## తాగు, సాగునీటికే తొలి ప్రాధాన్యత లేదంటే తీవ్ర స్థాయిలో ఆందోళనలు
## వైఎస్సార్ సీపీ నేతల స్పష్టీకరణ

శ్రీశైలం జలాశయంలో నీటి మట్టం పూర్తి స్థాయికి చేరకుండా, రాయలసీమ ప్రాజెక్టులకు సాగునీరు అందించకుండా విద్యుత్ ఉత్పాదన పేరిట నీటిని కిందికి వదిలితే తీవ్ర స్థాయిలో ఆందోళనలు చేపడతామని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మంగళవారం కడప నగరంలోని ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తొలుత మాజీ ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి మాట్లాడుతూ ఏ ప్రాజెక్టు అయినా నిండకుండా కిందికి నీరు వదలరని తెలిపారు. కర్నాటక, మహారాష్ట్రలో కురిసిన వర్షాల వల్ల అల్మట్టి, నారాయణపూర్; జూరాల ప్రాజెక్టులు నిండిన తర్వాతే 2,16,762 క్యూసెక్కుల వరద ప్రవాహం శ్రీశైలం జలశయానికి చేరుతోందని పేర్కొన్నారు. ప్రస్తుతం 857 అడుగులకు నీటిమట్టం చేరిందన్నారు. ఎఫ్ఆర్ఎల్ 885 అడుగులకు చేరే వరకు విద్యుత్ ఉత్పాదన పేరుతో నీటిని కిందికి వదలకుండా చూడాల్సిన బాధ్యత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుపై ఉందన్నారు. జిల్లాలో పలు గ్రామాలు తాగునీటి ఎద్దడితో విలవిలలాడుతున్నాయని తెలిపారు. పెన్నానది పూర్తిగా ఎండిపోవడంతో జమ్మలమడుగు, ప్రొద్దుటూరు, కడప నియోజకవర్గాల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందన్నారు. బ్రహ్మంసాగర్‌లో నీరు డెడ్ స్టోరేజీకి చేరిందన్నారు. 10 టీఎంసీల నికర జలాలు కలిగి 90 వేల ఎకరాల ఆయకట్టు ఉన్న కేసీ కెనాల్ కింద ఖరీఫ్ పంటలు సాగు కాలేదన్నారు. ఈ పరిస్థితుల్లో 854 ఎండీడీఎల్ నుంచి పోతిరెడ్డిపాడు ద్వారా శ్రీశైలం నీటిని కేసీ కెనాల్, తెలుగుగంగ, గండికోట, ఎస్ఆర్‌బీసీలకు తరలించాలని డిమాండ్ చేశారు. శ్రీశైలంలో 800 నుంచి 854 అడుగుల వరకు 32 టీఎంసీల నీరు అందుబాటులో ఉంటుందన్నారు. తొలుత తాగు, సాగునీటికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఆ తర్వాతే విద్యుత్ ఉత్పాదన చేపట్టాల్సి ఉంటుందన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో చేపట్టిన రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసి ఉంటే ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో ఎంతో ఉపయుక్తంగా ఉండేదన్నారు. కానీ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు దాటినా ఆ దిశగా చర్యలు చేపట్టకపోవడం విచారకరమన్నారు.




**బాబు హయాంలోనే అన్యాయం ఎమ్మెల్యే సుధ**

చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయిన ప్రతిసారి సాగునీటి విషయంలో రాయలసీమకు అన్యాయం జరుగుతూనే ఉందని బద్వేలు ఎమ్మెల్యే డాక్టర్ దాసరి సుధ విమర్శించారు. బాబు హయాంలోనే కర్నాటక ప్రభుత్వం అల్మట్టి ఎత్తు పెంచుతోందన్నారు. తెలంగాణ ప్రభుత్వం శ్రీశైలంలో 800 అడుగుల నుంచే నీటి తరలింపు చేపడుతోందన్నారు. అయినా చంద్రబాబుకు చీమకుట్టినట్లు కూడా లేదన్నారు. ఎల్‌నినో నేపథ్యంలో తాగునీటికి తీవ్ర సమస్యగా ఉందని, శ్రీశైలం నుంచి నీటిని విడుదల చేయాలని కోరారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తి చేసి ఉంటే 800 అడుగుల నుంచే నీరు తీసుకునే సౌలభ్యం ఉండేదన్నారు

**సీమ’ ప్రాజెక్టులు నింపాలి మాజీ డిప్యూటీ సీఎం అంజద్‌బాష** : జూరాల నుంచి రెండు లక్షల క్యూసెక్కుల పైబడి వరద ప్రవాహం వస్తోందని, మాజీ డిప్యూటీ సీఎం ఎస్‌బీ అంజద్‌బాష అన్నారు. ప్రస్తుతం శ్రీశైలంలో 100 టీఎంసీలకు నీటిమట్టం చేరిందన్నారు. రాయలసీమలో తాగు, సాగునీటికి తీవ్ర కటకట ఏర్పడిన నేపథ్యంలో వెలిగోడు, బ్రహ్మంసాగర్, గోరకల్లు, అవుకు, గండికోట, కేసీ కెనాల్‌కు నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో బ్రహ్మంసాగర్ నుంచి 1.5 టీఎంసీల నీటిని కడప తాగునీటి అసవరాలకు వినియోగించేందుకు రూ. 575కోట్ల అంచనా వ్యయంతో ఓ బృహత్తర పథకాన్ని చేపట్టి టెండరు కూడా పిలిచారన్నారు. అయితే కూటమి వచ్చాక నిర్లక్ష్యం చేసి ఇప్పుడు ఎమ్మెల్యే మాధవీ రెండవసారి భూమి పూజ చేయడం ఆశ్చర్యంగా ఉందన్నారు. కడపలో తాగునీరు మూడు రోజులకు ఒకసారి కూడా రావడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. మైలవరం నుంచి 200 క్యూసెక్కులు వదిలామని చెబుతున్నప్పటికీ ఇంకా కడపకు చేరలేదన్నారు. ఈ నేపథ్యంలో శ్రీశైలం నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

**ప్రత్యక్ష పోరాటాలు చేపడతాం మాజీ మేయర్ సురేష్‌బాబు** : రాయలసీమకు సాగునీటిని అందించిన ఘనత వైఎస్ కుటుంబానిదేనని మాజీ మేయర్ కె.సురేష్‌బాబు అన్నారు. చంద్రబాబు హయాంలో సీమ ప్రాజెక్టులకు నిధులు ఇవ్వడం లేదన్నారు. ప్రాజెక్టుల స్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నాయన్నారు. వెయ్యి కోట్లు ఖర్చు చేసి గండికోటలో 24 టీఎంసీల నీటిని నిల్వ చేసిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డిదేనన్నారు. కానీ, చంద్రబాబు రాయలసీమ వాసి అయినప్పటికీ ఈ ప్రాంతానికి ద్రోహం చేస్తున్నారన్నారు. తక్షణమే శ్రీశైలం నీటిని విడుదల చేయకపోతే ప్రత్యక్ష పోరాటాలకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రైతు విభాగం జిల్లా అధ్యక్షులు సంబటూరు ప్రసాద్‌రెడ్డి, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు దాసరి శివప్రసాద్, నాయకులు రమేష్‌రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు, ప్రచార విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సీహెచ్ వినోద్‌కుమార్, చెన్నూరు ఎంపీపీ చీర్ల సురేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కలచట్ల, ఎస్.రాయంపేట గ్రామాల్లో జోరుగా ‘డోర్ టు డోర్’ ప్రచారం



**నందిపత్రిక –ప్యాపిలి** డోన్ శాసనసభ్యులు కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శ్రీమతి కోట్ల సుజాతమ్మ, నియోజకవర్గ యువ నాయకులు కోట్ల రాఘవేందర్ రెడ్డిల ఆదేశాల మేరకు ప్యాపిలి మండలంలో తెలుగుదేశం పార్టీ విస్తృత ప్రచారం నిర్వహిస్తోంది. మంగళవారం ప్యాపిలి మండలం కలచట్ల గ్రామపంచాయతీ పరిధిలోని కలచట్ల, ఎస్.రాయంపేట గ్రామాలలో డోర్ టు డోర్ (ఇంటింటి ప్రచారం) కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ప్యాపిలి మండల టిడిపి సీనియర్ నాయకులు బత్తుల రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బత్తుల రమేష్ రెడ్డి మాట్లాడుతూ కోట్ల కుటుంబం అడుగుజాడల్లో డోన్ నియోజకవర్గ అభివృద్ధియే ధ్యేయంగా పనిచేస్తున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల సమస్యలను పరిష్కరిస్తూ, సంక్షేమ ఫలాలను ప్రతి ఒక్కరికీ అందించేలా ప్రభుత్వం ముందుకెళ్తోందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్వనాథ్, రామాంజినేయులు, బీమన్నా పాల్గొన్నారు.



# ఆరోగ్యశ్రీకి కోతలు ప్రజలపై భారంగా మారుతున్నాయి

## మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి

**పోరుమామిళ్ల,ఆగస్టు 4: ( నంది పత్రిక )**రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ పథకానికి కోతలు విధించడం వల్ల సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి ఆరోపించారు.మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, గత రెండు సంవత్సరాల్లో ఆరోగ్యశ్రీ పథకం బలహీనపడే పరిస్థితులు ఏర్పడ్డాయని అన్నారు. దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర రెడ్డి సామాన్య ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందుబాటులోకి తీసుకురావడానికి ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టారని గుర్తు చేశారు.



ప్రస్తుతం ప్రజలకు అత్యంత అవసరమైన కొన్ని వైద్య విధానాలను ఆరోగ్యశ్రీ పరిధి నుంచి తొలగించే దిశగా చర్యలు జరుగుతున్నాయని, సాధారణ సిజేరియన్ ప్రసవాలు, కొన్ని కంటి వైద్య (ఆఫ్తాల్మాలజీ) చికిత్సలు ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఆరోగ్యశ్రీ ద్వారా పొందే అవకాశం తగ్గుతోందని పేర్కొన్నారు.

ఆరోగ్య ఆసరా పథకం నిలిపివేయడం వల్ల గత రెండేళ్లలో లబ్ధిదారులకు భారీ నష్టం వాటిల్లిందని ఆయన ఆరోపించారు. అలాగే అనేక కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఆరోగ్యశ్రీ సేవలు నిలిపివేయడం వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు.రాష్ట్రంలోని పలు జిల్లాల్లో కోవిడ్, డెంగీ, మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులు వ్యాప్తి చెందుతున్న సమయంలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు, సిబ్బంది, మందుల కొరత కారణంగా ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించి అప్పుల పాలవుతున్నారని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో స్పెషలిస్ట్ వైద్యులు, సిబ్బందిని నియమించి అవసరమైన మందులు అందుబాటులో ఉంచారని, ప్రస్తుతం ఆరోగ్యశ్రీ ట్రస్ట్ కూడా ఆర్థిక ఇబ్బందుల్లో ఉందని పేర్కొన్నారు.ఆరోగ్యశ్రీపై ప్రభుత్వ వ్యయం గత ప్రభుత్వాలతో పోలిస్తే తగ్గిందని పేర్కొంటూ, ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలోని పలు రంగాల్లో ప్రభుత్వం విఫలమైందని ప్రజలు గమనిస్తున్నారని, భవిష్యత్తులో ప్రజలే తగిన నిర్ణయం తీసుకుంటారని పోతిరెడ్డి నాగార్జున రెడ్డి అన్నారు.

## ప్రశాంత్ కిశోర్ విజయంతో మారనున్న సమీకరణాలు

బీహార్‌లో బిజెపి తీరును ప్రజలు వ్యతిరేకిసక్తున్నారనడానికి బాంకీపూర్ ఉప ఎన్నిక ఫలితమే నిదర్శనమని చెప్పాలి. బిజెపి కంచుకోటను వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ బద్దలు కొట్టారు. నిజానికి అక్కడ ప్రజలు బిజెపి పట్ల అదే విధేయతను ప్రకటించడం లేదని తేలింది. బాంకీపూర్‌ను నిలబెట్టుకోవడం కోసం బీజేపీ అన్ని అడ్డదారులూ తొక్కిందని, పోలీసు ఉన్నతాధికారులు దానికి ఏజెంట్లుగా పనిచేశారని, తన పార్టీ కార్యకర్తలను జైళ్ళలో కుక్కారని ప్రశాంత్ కిశోర్ పెద్ద పెద్ద ఆరోపణలు చేశారు. అయినా బిజెపి గెలవలేక పోయిందని విమర్శించారు. ఐదేళ్ళక్రితం ఎన్నికల వ్యూహకర్త పాత్రకు స్వస్తిచెప్పి, రెండేళ్ళపాటు బిహార్ అంతా కాలినడకన కలయదిరిగి, ఒక ఆదర్శవంతమైన మేనిఫెస్టోతో ఆయన రాజకీయ రంగప్రవేశం చేశాడు. తాను ఎన్నికల్లో నిలబడకుండా, ఓ ఐదు అసెంబ్లీ స్థానాలు మినహా అన్నింటిలోనూ తన పార్టీ అభ్యర్థులను నిలబెట్టాడు. ఓ మూడున్నరశాతం ఓటువాటా దక్కింది కానీ, ఒక్కరంటే ఒక్కరు కూడా గెలవలేదు. ఆ ఘోర పరాజయం నుంచి ఏడాది తిరిగేసరికి ఇప్పుడు దక్కిన విజయం ఆయనకు పెద్ద ఉపశమనం. తాను ఇప్పుడు ఓడినా పోయేదేమీ లేదని, ఒకవేళ నెగ్గితే, ఏకంగా బీజేపీ అధ్యక్షుడి కుటుంబాన్ని ఢీకొని, కంచుకోటను స్వాధీనం చేసుకున్న ఘనత దక్కుతుందని పీకే అనుకొనివుంటారు. ఒక ఎమ్మెల్యే సీటు కంటే, దేశంలో కొద్దినెలలుగా చోటుచేసుకుంటున్న పరిణామాల ప్రభావం ఓటర్లమీద ఏ స్థాయిలో ఉన్నదో, బిహార్ ఓటర్లు ప్రత్యామ్నాయం .

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com

# పీఎం సూర్య ఘర్ పథకం అమలును వేగవంతం చేయాలి

### ఆన్‌లైన్ ప్రక్రియలు, ఇన్‌స్టాలేషన్లు నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల బ్యూరో, ఆగస్టు 04(నంది పత్రిక):–** పీఎం సూర్య ఘర్ పథకం కింద ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు సంబంధించిన ఆన్‌లైన్ ప్రక్రియలు, సోలార్ యూనిట్ల ఇన్‌స్టాలేషన్ పనులను వేగవంతం చేసి నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఎపిఎస్పీడిసిఎల్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత శాఖల అధికారులతో పథకం అమలు పురోగతిపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పీఎం సూర్య ఘర్ పథకం కింద ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు సంబంధించిన ప్రతి దరఖాస్తు, ప్రక్రియను తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ప్రభుత్వం ఆన్‌లైన్‌లో నమోదైన వివరాలనే పరిగణనలోకి తీసుకుంటుందని, ఎలాంటి జాప్యానికి తావు లేకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. జిల్లాలో మొత్తం 4,824 మంది లబ్ధిదారులకు సంబంధించి ఇప్పటివరకు 1,001 దరఖాస్తులు మాత్రమే ఆన్‌లైన్‌లో పూర్తి అయ్యాయని, మిగిలిన అన్ని దరఖాస్తులను వేగంగా ఆన్‌లైన్‌లో నమోదు చేసి ప్రక్రియను పూర్తిచేయాలని ఆదేశించారు. అదేవిధంగా, సోలార్ యూనిట్ల ఏర్పాటు కోసం అవసరమైన మెటీరియల్ అందిన అన్ని లబ్ధిదారుల వద్ద ఈ నెల 8వ తేదీ నాటికి ఇన్‌స్టాలేషన్ పనులు పూర్తయ్యేలా అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో సుమారు 5,000 ఇన్‌స్టాలేషన్‌లకు అవసరమైన మెటీరియల్ అందుబాటులో ఉన్నందున వాటి ఏర్పాటు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పథకం అమలులో ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించి, అర్హులైన లబ్ధిదారులు కేంద్ర ప్రభుత్వ పథకం ప్రయోజనాలను సకాలంలో పొందేలా సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ఎపిఎస్పీడిసిఎల్ ఎస్ఈ సుధాకర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ట్రంప్ సుంకాల నిర్ణయాలపై చిక్కులు

సుంకాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల తీసుకున్న నిర్ణయం ఇప్పుడు న్యాయపరమైన చిక్కుల్లో పడింది. భారత్‌తో సహా 60 భాగస్వామ్య దేశాలపై ట్రంప్ విధించిన కొత్త పన్నులను సవాలు చేస్తూ.. అమెరికాలోని 25 డెమొక్రటిక్ పార్టీ నేతృత్వంలోని రాష్ట్రాలు కోర్టును ఆశ్రయించాయి. ట్రంప్ ప్రభుత్వం తమ చట్టబద్ధమైన పరిమితులను దాటి వ్యవహరిస్తోందని ఆరోపిస్తూ దావా వేశాయి. న్యూయార్క్‌లోని 'యుఎస్ కోర్ట్ ఆఫ్ ఇంటర్నేషనల్ ట్రేడ్'లో 25 రాష్ట్రాల కూటమి ఈ పిటిషన్‌ను దాఖలు చేసింది. వెట్టి చాకిరీ ద్వారా తయారుచేసిన వస్తువుల దిగుమతులపై సరైన నిషేధం అమలు చేయడం లేదనే ఆరోపణలతో గత నెలలో ట్రంప్ ప్రభుత్వం సుంకాలను విధించింది.

## ఆరుతడి పంటల పై రైతులకు అవగాహన కల్పించారున... శాస్త్రవేతలు

ఎల్ నినొ అన్నదాతలను కంటిమీద తనుకు లేకుండా చేస్తుంది. నెలలు గడుస్తున్న ఒక మోస్తరు వర్షాలు కూడా లేకపోవడంతో రైతులకు దిక్కుతోచడం లేదు. వర్షాలు కురువాలని రకరకాల ప్రయత్నాలు, పూజలు చేస్తున్న వరుణుడు కరుణించడం లేదు. ఆగస్టు నెల వచ్చిన కూడా మేఘాలు మొఖం చాటేయడంతో తమ పరిస్థితి ఏమిటని అన్నదాతలు ఆందోళనకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో రైతులకు వ్యవసాయ అధికారులు ఆరుతడి పంటపై రైతులకు అవగాహన కల్పిస్తున్నారు.




**జూపాడు బంగ్లా, ఆగస్టు: 4: (నంది పత్రిక )** మండలం పరిధిలోని మండ్లేము మరియు తంగడంచ గ్రామాలను సందర్శించి ఎల్ ని'నో'ప్రభావమును తగ్గించుకోవడానికి తగిన సూచనలు సలహాలను ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం నంద్యాల జిల్లా పి.కవిత, ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ .ఏ. మల్లేశ్వర రెడ్డి సీనియర్ శాస్త్రవేత్త మరియు శ్రీమతి పీవీ గీతా శిరీష, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఏజిసి ఎం. ఎన్. డి లు చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సంవత్సరం ఎల్ నీనో ప్రభావం కారణంగా వర్షాభావ పరిస్థితులు తీవ్రంగా ఉన్నాయని తెలియజేశారు. తద్వారా ఇప్పటికే విత్తనాలు పత్తి, మొక్కజొన్న, మినుము, పంటలు గిడస బారిపోతున్నాయని, తీవ్ర నీటి ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయని వివరించారు. తాత్కాలికంగా మొక్కలను బెట్ట నుంచి తట్టుకోవడానికి ఒక లీటరు నీటికి పొటాషియం నైట్రైట్ లేదా 19:19:19 లేదా 13:0:45 ఇందులో ఏదో ఒక ద్రావణాన్ని కలుపుకొని పిచికారి చేసుకోవాల్సిందిగా కోరారు. అంతేకాకుండా పంటలో రెండు మూడు సార్లు అంతర్ సేద్యం చేయడం వల్ల భూమిలోని నీరు ఆవిరి కాకుండా అరికట్ట వచ్చునని తెలియజేశారు. ఇప్పుడు ఖాళీగా ఉన్నటువంటి పొలాలలో తగినంత తేమ ఉన్నట్లయితే కొర్ర ( రకాలు :సూర్యనంది, మహానంది ) సజ్జలు , మినుము పంట వేసుకోవచ్చని తెలియజేశారు. ఒకవేళ కంది పంట విత్తాల్సి వస్తే సాళ్లకు సాళ్లకు మధ్య దూరం 75–90 సెంటీమీటర్లు మరియు మొక్కకు మొక్కకు మధ్య దూరం 20 సెంటీమీటర్లు ఉండే విధంగా వితుక్కోవాలని తెలిపారు.ఇందులో మండల వ్యవసాయదికారి క్రిష్ణా రెడ్డి, ఏ ఈ ఓ బిచ్చారెడ్డి మరియు వి హెచ్ ఏ లు చంద్రకళ, ప్రసన్న, రైతులు తదితరులు పాల్గొనడం జరిగింది.




## తల్లిశిశు ఆరోగ్య సంరక్షణకు ఆశా కార్యకర్తలు కీలకం

### తొట్టిగారిపల్లిలో ఆశా సమావేశంలో డాక్టర్ జి. రాజేష్ కుమార్



**బద్వేల్ , ఆగస్టు 4:( నంది పత్రిక )**బద్వేల్ మండలం తొట్టిగారిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జి. రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ జి. రాజేష్ కుమార్ మాట్లాడుతూ, ఈ నెల అజెండాలో భాగంగా తల్లిపాల వారోత్సవాలు, నవజాత శిశు సంరక్షణ, ప్రభుత్వం అందజేస్తున్న నవజాత శిశు కిట్ల ప్రాముఖ్యతపై ఆశా కార్యకర్తలకు అవగాహన కల్పించారు. పిల్లల ఎదుగుదలను ఎప్పటికప్పుడు పరిశీలించి, ఏవైనా ఆరోగ్య లోపాలు గుర్తిస్తే వెంటనే మెడికల్ ఆఫీసర్లకు సమాచారం అందించాలని సూచించారు.మాతాశిశు సంరక్షణలో ప్రతి గర్భిణీ, బాలింత మరియు చిన్నారుల ఆరోగ్యంపై ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది ప్రత్యేక బాధ్యతతో పనిచేయాలని తెలిపారు. గ్రామాల్లో అమలవుతున్న అన్ని ఆరోగ్య కార్యక్రమాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి చేరేలా కృషి చేయాలని సూచించారు.అదేవిధంగా చంద్రన్న చికిత్స, 108 అంబులెన్స్, తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్ సేవలు, సంక్రమణ వ్యాధుల సర్వే, రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం ( ఆర్ బి ఎస్ కే ) ద్వారా ప్రతి చిన్నారికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని ఆశా కార్యకర్తలకు ఆదేశాలు జారీ చేశారు.డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి. వెంగయ్య మాట్లాడుతూ బాల్య వివాహాల నివారణ మరియు లింగ నిర్ధారణ నిషేధ చట్టంపై అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కె. చంద్రావతి, హెల్త్ సూపర్వైజర్ సులోచన, హెల్త్ అసిస్టెంట్ వి. జనార్దన్ రావు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు మరియు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## యాదవులపై దాడుల పట్ల ఆగ్రహం.



**వెలుగోడు ఆగస్టు 04 నంది పత్రిక :** రాష్ట్రము లో యాదవులపై దాడులు ఎక్కువ గా జరుగుతున్నాయని , యాదవులపై జరుగుతున్న దాడులపై ప్రభుత్వం ఏ మాత్రం స్పందించడం లేదని , నిందితులపై కఠిన చర్యలు తీసుకోవడం లేదని అఖిల భారత యాదవ మహాసభ జిల్లా నాయకులు ఎస్. రఘు రాముడు యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. చిప్పగిరి మండలం సంగాల గ్రామ టిడిపి నేత నక్కలదొడ్డి శేఖర్ యాదవ్ పై దాడి చేయడం దుర్మార్గమని , దాడి చేసిన ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి ని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.ఇటీవల రాష్ట్రము లో యాదవులపై దాడులు పెరుగుతున్నాయని , ఈదు ముడి లో గొర్రెల కాపరులపై దాడులు చేస్తే చర్యలు లేవు. గొర్రెల కాపరి ఈదయ్య యాదవ్ ను బైక్ తో కొట్టి చంపితే చర్యలు లేవు. సంగాల గ్రామం లో ఒక ఎమ్మెల్యే స్థాయి వ్యక్తి ఇంటిలో అనుచరులతో శేఖర్ యాదవ్ పై దాడి చేస్తే చర్యలు లేవు. యాదవుల ఓట్ల కోసం నాయకులు తా పత్రయం తప్ప వారి రక్షణ కొరకు ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని అన్నారు. ఈ విదంగా దాడులు జరుగుతున్నందున బి. సి రక్షణ చట్టం వెంటనే అమలు లోకి తేవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను కోరారు.

## ఎమ్మెల్యే గౌరుచరితమ్మ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఏబీఎం పాలెం టీడీపీ నాయకులు



**నందికొట్కూరు ఆగస్టు 4(నంది పత్రిక )** పాణ్యం నియోజకవర్గం ఎమ్మెల్యే గౌరు చరితావెంకటరెడ్డి పుట్టినరోజు సందర్భంగా మాధవి నగర్ లోని వారి స్వగృహం నందు నందికొట్కూరు పట్టణము ఏబీఎం పాలెం చెందిన టిడిపి నాయకులు టిడిపి సీనియర్ నాయకుడు నిమ్మకాయల మోహన్,యూనిట్ ఇంచార్జ్ కళాకర్ , 80వ బూత్ ఇంచార్జ్ రాజకుమార్ (సన్నీ )యువ నాయకులు శరత్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి పూలకుండీని అందజేస్తూ ఎమ్మెల్యే చరిత వెంకటరెడ్డికి వారు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా పాణ్యం నియోజకవర్గం యువ నాయకుడు గౌరు జనార్ధన్ రెడ్డి ని కలిశారు. అనంతరం నిమ్మకాయల మోహన్, కళాకర్ లు మాట్లాడుతూ గౌరు దంపతులు వారి కుటుంబం నియోజకవర్గ ప్రజల అభివృద్ధి కోసం, నియోజవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిన ప్రజలు మెచ్చిన నాయకులుగా వెలుగుందారని, ఆ భగవంతుని ఆశీస్సులు గౌరు కుటుంబం పై ఎల్లప్పుడూ ఉండాలని వారు ఆకాంక్షించారు.

## వేసిన పైరును కాపాడికోండి .. వ్యవసాయా ధికారులు

**బనగానపల్లె ఆగస్టు 4నందిపత్రిక** ఈ ఏడు ఎల్నినో సమస్య ఉన్నప్పటికీ ఆడప దడప కురిసిన వర్షానికి వేసిన పైర్లను ఎలా కాపాడుకోవాలి అనే అంశంపై వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతులకు అవగహన కల్పించారు.మంగళవారం బనగానపల్లె మండలంలోని పసుపుల, పాతపాడు మరియు యాగంటి పల్లి గ్రామాలలో పొలం పిలుస్తుంది. కార్యక్రమం నిర్వహించటమైనది మరియు "ఎలనినో" ఎదుర్కోవటం గురించి ప్రాంతీయ వ్యవసాయ పరిశోదనాస్తానం , నంద్యాల మరియు శాస్త్రవెత్తలు మరియు మహనంది వ్యవసాయ కళాశాల శాస్త్రవెత్తలు పాల్గొని రైతులలో మాట్లాడుతూ ఇప్పటి వరకే వేసిన పంటలు ఎలనినో సమస్య నుండి ఎలా కాపాడు కొవాలో తెలయ చేశారు , వర్షదార పైర్లు ను బెట్ట పరిస్థితులును అధిగమించుట కొరకు 19:19:19 మరియు పోటాషియం నైట్రిట్ దావణాన్ని పైరుపై పిచికారి చేయాలని కొరియున్నారు. రబి లో ముందస్తు గా "ఎలనినో" ఎదురు కొనటానికి కంది ,ఆముదము మరియు జొన్న, సద్ద లాంటి పైర్లు వేయాలని సూచించారు..రైతులు పెట్టుబడులను జాగ్రత్తగా పెట్టాలని వర్షాభావ పరిస్థితులు నెలకొన్న కారణంగా అధిక పెట్టుబడులు పెట్టడం వల్ల నష్టపోయే ప్రమాదం ఉందని మరియు ఆర్థికంగా నష్టపోయిన ప్రమాదం ఉందని రైతులు ఈ విషయాన్ని గమనించుకొని జాగ్రత్తలు మరియు అధికారుల సూచనలు పాటించాలని చెప్పి కోరారు.. ఇందులో మహానంది వ్యవసాయ కళాశాల నుంచి డాక్టర్ .సుబ్బరామిరెడ్డి నంద్యాల వ్యవసాయ పరిశోధన స్థానం నుంచి ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ అశోక్ కుమార్ మరియు శాస్త్రవేత్త డాక్టర్ రవి కుమార్ రెడ్డి ,శాస్త్రవేత్త డాక్టర్ పుల్లిబాయ్ మేడం రైతు సోదరులు రైతు సేవ కేంద్రం సిబ్బంది మరియు పాతపాడు గ్రామ సర్పంచ్ శ్రీ మహేష్ రెడ్డి పాల్గొన్నారు..అదేవిధంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ పంటల బీమాకు ప్రీమియం చెల్లింపుల గడువు ఈనెల 15 వరకు పొడిగించబడినది ని రైతు సోదరులు అందరు కూడా పంటల బీమా చేయించుకోవాలని తెలియజేశారు.



# కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి





## ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ 20 లక్షలు తో నిర్మించిన భవిత భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

**ఆళ్లగడ్డ ప్రతినిధి ఆగష్టు4 నంది పత్రిక** కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని అభివృద్ధిలో ఎక్కడా రాజీ పడే ప్రసక్తి ఉండదని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు. మంగళవారం నాడు ఎమ్మెల్యే డోర్ టు డోర్ కార్యక్రమంలో ప్రజలతో మమేకమై ఆత్మీయ పలకరింపుతో క్షేమ సమాచారాలు అడుగుతూ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనుల గురించి మరియు ఆళ్లగడ్డలో జరుగుతున్న అభివృద్ధి పనులపై వివరిస్తూ ముందుకు సాగారు అనంతరం ప్రభుత్వం తరపున ఆరు మండలాలకు సంబంధించి 20 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన భవిత నూతన భవనాన్ని ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, భవిత భవనంలో 22 మంది పిల్లలు, ఇద్దరు టీచర్స్ మరియు ఆయా ఉంటారన్నారు, పిల్లలందరికీ శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు.ఈ భవిత భవనంలో వికలాంగుల పిల్లలందరికీ ప్రభుత్వం ద్వారా ఇద్దరు టీచర్స్ మరియు ఆయా, అన్ని సౌకర్యాలతో పిల్లలను చూసుకోవడం అనేది చాలా ఆనందంగా ఉందని ప్రభుత్వం ఇలాంటి మంచి కార్యక్రమాలు చేయడం వల్ల పిల్లలు చదువుల్లో ఇంకా ముందుకు వెళ్తారని అన్నారు ఆళ్లగడ్డ నియోజకవర్గానికి సంబంధించి ఆర్ టి జి సెంటర్ 40 లక్షల రూపాయలతో మంజూరు అయిందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శోభా వివేకవతి మాజీ కౌన్సిలర్ హుస్సేన్ భాష నాగాంజనేయులు, శేఖర్ రెడ్డి ,ప్రసాద్ రెడ్డి ,టిడిపి నాయకులు కార్యకర్తలు, భూమా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# పోలియో బాధితురాలికి వీల్ చైర్ అందజేత

### దివ్యాంగుల సంక్షేమ కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాల అమలు చేస్తుంది

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం ఆగస్టు 4 నంది పత్రిక** పోలియో బాధితురాలికి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా వీల్‌చైర్ అందజేత. వికలాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోడూరు మండలం పోడూరు అప్పన చెరువు శివారు సబ్బేవారి పేటకు చెందిన బుంగ కృష్ణకుమారి పోలియో బాధితురాలికి మంగళవారం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి వీల్ చైర్ అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరూ వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దివ్యాంగులకు అవసరమైన సహాయక ఉపకరణాలను ప్రభుత్వం అందజేస్తుందన్నారు. ఈ సందర్భంలో జాయింట్ కలెక్టర్ కె.ఆర్ కల్పశ్రీ, దివ్యంగుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ బి.రామ్ కుమార్ ఉన్నారు.



# ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా లను కుటుంబ సమేతంగా కలిసిన కేంద్ర సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ





## న్యూఢిల్లీలో ఘనంగా భూపతిరాజు శ్రీనివాస వర్మ జన్మదిన వేడుకలు

### శ్రీనివాస వర్మ నివాసానికి విచ్చేసి శుభాకాంక్షలు తెలిపిన కేంద్ర మంత్రి కుమారస్వామి, పలువురు ఎంపీలు

### శుభాకాంక్షలు తెలిపిన పలువురు సీఎంలు, గవర్నర్లు, కేంద్ర మంత్రులు మరియు ప్రముఖులు

**న్యూఢిల్లీ, బ్యూరో చీఫ్ ఆగస్టు 4 నంది పత్రిక** కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ జన్మదిన వేడుకలు మంగళవారం న్యూఢిల్లీలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కుటుంబ సమేతంగా మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు అందుకున్నారు. ప్రధాని మోదీ ఆప్యాయంగా పలకరించి శ్రీనివాస వర్మ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రధాని మోదీతో ఆత్మీయ భేటీ తన జీవితంలో ఎప్పటికీ మరువలేని మధుర క్షణంగా నిలిచిపోతుందని శ్రీనివాస వర్మ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారానికి ప్రధానమంత్రి మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. ప్రధాని మోదీ ఆశీస్సులు, స్ఫూర్తి, మార్గదర్శకత్వం ప్రజాసేవలో మరింత అంకితభావంతో పనిచేసే శక్తిని అందిస్తాయని అన్నారు. ప్రధాని నాయకత్వంలో వికసిత్ భారత్ నిర్మాణ లక్ష్య సాధనలో ఆయన అడుగుజాడల్లో నడుస్తూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తన బాధ్యతలను మరింత నిబద్ధతతో నిర్వర్తిస్తానని స్పష్టం చేశారు. అనంతరం కేంద్ర హోం మంత్రి అమిత్ షాను కలిసి జన్మదిన శుభాకాంక్షలు, ఆశీస్సులు అందుకున్నారు. దేశ భద్రత, జాతీయ సమైక్యత, సుస్థిర అభివృద్ధి పట్ల అమిత్ షాకు ఉన్న అచంచలమైన అంకితభావం, దూరదృష్టి నాయకత్వం దేశానికి స్ఫూర్తిదాయకమని శ్రీనివాస వర్మ అన్నారు. తదుపరి కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్.డి. కుమారస్వామిని పార్లమెంట్‌లోని కార్యాలయంలో కలిసి ఆశీస్సులు అందుకున్నారు. అనంతరం కుమారస్వామి స్వయంగా శ్రీనివాస వర్మ నివాసానికి విచ్చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోలార్ పార్లమెంట్ సభ్యుడు మల్లేష్ బాబు, స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ సీఎండీ డా. అశోక్ కుమార్ పండా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. భూపతిరాజు శ్రీనివాస వర్మకు దేశవ్యాప్తంగా పలువురు కేంద్ర మంత్రులు, రాష్ట్రాల ముఖ్యమంత్రులు, గవర్నర్లు, పార్లమెంట్ సభ్యులు, పారిశ్రామికవేత్తలు, ఇతర ప్రముఖులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్, ఛత్తీస్‌గఢ్ గవర్నర్ రమేన్ దేకా, అస్సాం గవర్నర్ లక్ష్మణ్ ప్రసాద్ ఆచార్య, మిజోరాం గవర్నర్ విజయ్ కుమార్ సింగ్ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్, హర్యానా ముఖ్యమంత్రి నాయబ్ సైనీ, ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి, గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్, ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా, ఒడిశా ఉప ముఖ్యమంత్రి కనక్ వర్ధన్ సింగ్ దేవ్, ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి పర్వేశ్ సాహిబ్ సింగ్ తదితర ప్రముఖులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, అన్నపూర్ణా దేవి, సహాయ మంత్రులు బి.ఎల్. వర్మ, డా. పెమ్మసాని చంద్రశేఖర్, ప్రొఫెసర్ ఎస్.పి. సింగ్ బఘేల్, మురళీధర్ మోహోల్, భగీరథ్ చౌదరి, పార్లమెంట్ సభ్యులు హర్షవర్ధన్ శ్రింగ్లా, ఆశిష్ దూబే, పరిమల్ నత్వాని, రాజిందర్ గుప్తా తదితరులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వీరితో పాటు ఎన్ఎండీసీ లిమిటెడ్ సీఎండీ అమితవ ముఖర్జీ ( రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ గ్రూప్ ప్రెసిడెంట్ వి. బాలసుబ్రహ్మణ్యం, ఐటీసీ లిమిటెడ్ ప్రెసిడెంట్ (కార్పొరేట్ అఫైర్స్) అనిల్ రాజ్‌పుత్, జేఎస్ఎల్ జిందాల్ స్టెయిన్‌లెస్ ప్రతినిధి రతన్ జిందాల్, శ్యామ్ మెటాలిక్స్ సీఎండీ బి. భూషణ్ అగర్వాల్ తదితర పారిశ్రామిక, వ్యాపార ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే అమెరికాలోని టెక్సాస్ టెక్ యూనివర్సిటీ హెల్త్ సైన్సెస్ సెంటర్ (ఖఖనూజ) అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. భరత్ భూషణ్, ఐఎంసీ (×వీజ) డైరెక్టర్ జనరల్ అజిత్ మంగ్రుల్కర్, మారుతీ, బజాజ్ డీలర్ పాసీ, నేషనల్ న్యూస్ సర్వీస్ జాతీయ బ్యూరో చీఫ్ విశ్వేంద్ర కుమార్, జన్ సంసద్ న్యూస్ సీనియర్ జర్నలిస్ట్ శేఖర్ కపూర్ తదితరులు కూడా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు, రాష్ట్రాల ముఖ్యమంత్రులు, గవర్నర్లు, ప్రజాప్రతినిధులు, పారిశ్రామిక ప్రముఖులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు, ప్రజలందరికీ భూపతిరాజు శ్రీనివాస వర్మ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.





# నేటి మొక్కలే రేపటి వృక్షాలు

## ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ



**ఆళ్లగడ్డ ప్రతినిధి ఆగష్టు 4 నంది పత్రిక** నేటి మొక్కలే రేపటి వృక్షాలని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు శ్రీకారం చుట్టాలని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు. మంగళవారం నాడు ఆళ్లగడ్డ పట్టణ సమీపంలోని టిడ్కో గృహాల వద్ద ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు శ్రీకారం చుట్టారు. అనంతరం స్థానిక నివాసితులకు మొక్కలను పంపిణీ చేస్తూ ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటాలని ఆమె పిలుపునిచ్చారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మాట్లాడుతూ, "పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత. నేడు మనం నాటే ఒక మొక్క రేపటి తరాలకు స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందిస్తుంది. ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షిస్తే పచ్చని ఆళ్లగడ్డ నిర్మాణం సాధ్యమవుతుంద ని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు. పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రభుత్వం చేపడుతున్న హరిత కార్యక్రమాలకు ప్రజలు భాగస్వాములు కావాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొని మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు సహకారం అందించారు.



## రూ 1.93 కోట్లతో నూతన ప్రాథమిక ఆరోగ్యకేంద్రం భవనానికి శంకుస్థాపన పనులకు శ్రీకారం.

### రాష్ట్ర మంత్రులు వై.సత్య కుమార్ యాదవ్, కొలుసు పార్థసారథి జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి



**ఏలూరు బ్యూరో చీఫ్ ఆగస్టు4 నంది పత్రిక:** చాట్రాయి మండలం చనుబండ గ్రామంలో మంగళవారం రాష్ట్ర వైద్య,ఆరోగ్య & కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాలు శాఖ మంత్రి కొలుసు పార్థసారథి సంయుక్తంగా రూ 1.93 కోట్లతో ప్రాథమిక ఆరోగ్యకేంద్ర భవనానికి భూమిపూజలు చేసి, శంకుస్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. నూతన విలేజీ హెల్త్ క్లినిక్ భవన తాళాలను వైద్యాధికారికి రాష్ట్ర మంత్రులు అందించారు. రాష్ట్ర మంత్రులతో పాటు జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టరు బొల్లిపల్లి వినూత్న, ఏపి అగ్రికల్చర్ మిషన్ వైస్- చైర్మన్ మరియు నూజివీడు నియోజకవర్గ పరిశీలకులు మారెడ్డి శ్రీనివాసరెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.యు.శోభ, డిసిహెచ్ఎస్ డా.సి.హెచ్.బేబీకమల, వివిధ శాఖలు అధికారులు, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# చట్ట వ్యతిరేకంగా రిజిస్ట్రేషన్ అనుమతి లేకుండా నిర్వహిస్తున్న చైల్డ్ కేర్ సంస్థలపై కఠిన చర్యలు తప్పవు



## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం బ్యూరో చీఫ్ ఆగస్టు 4 నంది పత్రిక** చట్ట వ్యతిరేకంగా, రిజిస్ట్రేషన్ లేకుండా నిర్వహిస్తున్న చైల్డ్ కేర్ సంస్థలపై కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. భీమవరం జిల్లా కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరంలో మంగళవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధ్యక్షతన చైల్డ్ కేర్ ఇన్‌స్టిట్యూట్‌లకు రిజిస్ట్రేషన్ల పొడిగింపు, మంజూరు చేసేందుకు జిల్లా స్థాయి సిఫార్సు కమిటీ సమావేశంపై నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె సంబంధిత శాఖ అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పశ్చిమ గోదావరి జిల్లాలో జువెనైల్ జస్టిస్ (పిల్లల సంరక్షణ మరియు రక్షణ) చట్టం, 2015 నిబంధనలను ఉల్లంఘిస్తూ, ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా నడుస్తున్న చైల్డ్ కేర్ ఇన్‌స్టిట్యూషన్‌లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆమె అన్నారు. 0 నుండి 18 సంవత్సరాల వయస్సు గల అనాథలు, వీధి పిల్లలు, బాల కార్మికులు, వేధింపులకు గురైన పిల్లలు మరియు చట్టపరమైన కేసుల్లో చిక్కుకున్న బాలల రక్షణే ధ్యేయంగా ఎప్పటికప్పుడు సంబంధిత శాఖ అధికారులు సమన్వయంతో తనిఖీలు నిర్వహించాలన్నారు. తల్లిదండ్రులు లేని పిల్లలను గుర్తించి వారికి ఒక రిజిస్టర్ సిద్ధం చేసి వారి పూర్తి వివరాలు ఎక్కడ నివసిస్తున్నారు, ఎవరి సంరక్షణలో ఉన్నారు, అనే వివరాలను రిజిస్టర్ లో పొందుపరచడంతో వారి జాడను కనుగొనే అవకాశం దొరుకుతుందని వారు ఎటువంటి హ్యూమన్ ట్రాఫిక్ చేతుల్లో పడకుండా సంరక్షించుకునే అవకాశం ఉంటుందని ఆమె అన్నారు. జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన తాజా సమీక్ష ప్రకారం, మొత్తం 12 బాలల సంరక్షణ సంస్థలకు మాత్రమే తుది రిజిస్ట్రేషన్ లభించిందని. ఇందులో 11 చిల్డ్రన్ హోమ్స్ (10 స్వచ్ఛంద సంస్థలు, 1 ప్రభుత్వ హోమ్) మరియు ఒక ప్రభుత్వ ప్రత్యేక దత్తత సంస్థ ఉన్నాయి. కాగా, నిబంధనల ఉల్లంఘనలు మరియు జేజే చట్టం పరిధిలోకి రాకపోవడం వల్ల జిల్లాలోని మరో 11 సంస్థలను కమిటీ తిరస్కరించిందన్నారు. నరసాపురం పరిధిలో రిజిస్ట్రేషన్ లేకుండా నడుస్తున్న రెండు సంస్థలపై ప్రత్యేక నిఘా పెట్టడం జరిగిందన్నారు. ఫెయిత్ విజన్ చిల్డ్రన్స్ హోమ్ లో మొత్తం 9 మంది పిల్లలు ఉండగా వారిలో 6 గురు బాలికలు, 3 గురు బాలురు గా ఉన్నారని వివరించారు. వీరిలో కృష్ణా జిల్లాకు చెందిన వారు ఐదుగురు, తెలంగాణకు చెందిన వారు ఇద్దరు ఉన్నారని తెలిపారు. కాథ్లీన్ హోమ్ ఫర్ ఆర్ఫన్స్ అండ్ విడోస్ సంస్థలో మొత్తం 63 మంది పిల్లలు ఉండగా వారిలో 25 మంది బాలికలు, 38 మంది బాలురు ఆశ్రయం పొందుతున్నారు. వీరిలో తూర్పు గోదావరి నుండి ముగ్గురు, కృష్ణా జిల్లా నుండి ఇద్దరు, యానాం నుండి ఒకరు ఉన్నారని వివరించారు. సదరు సంస్థల నిర్వాహకులు జేజే చట్టం కింద రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి నిరాకరిస్తున్న నేపథ్యంలో, జేజే చట్టం సెక్షన్ 31 మరియు రూల్ 18 ప్రకారం ఆయా సంస్థల్లోని పిల్లలందరినీ తక్షణమే చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు ప్రవేశపెట్టి, వారికి సురక్షిత ప్రాంతాలలో వసతి కల్పించాలని ఆదేశించడం జరిగిందని, చట్ట నిబంధనలు ఉల్లంఘించే సంస్థలపై కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి హెచ్చరించారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న జిల్లాలో నాలుగు పిల్లల సంరక్షణ ఇన్‌స్టిట్యూట్ లను మూసివేసామని ఆమె వివరించారు. జిల్లాలో అన్ని రకాల నిబంధనలు పాటించి, తనిఖీలలో ఎటువంటి ప్రతికూల నివేదికలు లేని ది సాల్వేషన్ ఆర్మీ , గాడ్స్ చిల్డ్రన్ హోమ్ చైల్డ్ కేర్ సంస్థలకు తుది రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ మంజూరు చేయాలని కమిటీ సిఫార్సు చేసిందని ఆమె తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఆర్ కల్పశ్రీ, ఏ ఎస్ పి డి విశ్వనాథ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఏవో పి విజయలక్ష్మి, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఏడి బి రామ్ కుమార్, సి డబ్ల్యు సి చైర్పర్సన్ పి వెంకటేశ్వరరావు, జె జె బి మెంబర్ డి పద్మ, జిల్లా బాలల సంరక్షణ అధికారి పి రాజేష్, సంస్థాగత సంరక్షణ మరియు రక్షణాధికారి డి సి పి యు పి మమతా శ్రీ, డీఎస్డబ్ల్యు ఈవో ఎన్ వై అరుణకుమారి, డి ఎస్ టి డబ్ల్యూ ఈవో డి పుష్ప రాణి, డీఈవో ఈ నారాయణ, జాయింట్ సబ్ రిజిస్టర్ భీమవరం టి ప్రసాదరెడ్డి పాల్గొన్నారు.



# మరో బాదుడుకు సిద్ధం అవుతున్న ట్రంప్

వలసలపై ఉక్కుపాదం మోపుతున్న ట్రంప్ సర్కారు మరో వీసా ఫీజును తెరపైకి తెచ్చింది. బడా కార్పొరేషన్ల హెచ్-1బీ, ఎల్-1 పిటిషన్ల రెన్యువల్స్‌పై అదనపు ఫీజు విధించేలా ప్రతిపాదనలను సిద్ధం చేస్తుంది. ఈ దిశగా 9-11 రెస్పాన్స్ అండ్ బయోమెట్రిక్ ఎంట్రీ-ఎగ్జిట్ ఫీజును వీసా రెన్యూవల్స్‌కు వర్తించేలా రూపొందించిన నిబంధనలు తుది రూల్ మేకింగ్ దశకు చేరుకున్నట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఇది అమల్లోకి వస్తే కంపెనీలకు హెచ్-1బీ వీసాదారులను కొనసాగించడం మరింత భారంగా మారుతుందన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. సగానికి పైగా హెచ్-1బీ వీసాదారులు, ఎల్-1వీ వీసాదారులు ఉన్న అమెరికన్ కంపెనీలపై ఈ అదనపు ఫీజును విధించేందుకు డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ, కార్మిక శాఖ, విదేశాంగ శాఖ కసరత్తు చేస్తున్నాయి. ప్రస్తుతం ఇలాంటి బడా సంస్థలు కొత్త విదేశీ వర్కర్లను స్పాన్సర్ చేసే సమయంలో హెచ్-1బీ, ఎల్-1 పిటిషన్లపై అదనంగా 4 వేల డాలర్ల ఫీజును చెల్లిస్తున్నాయి. ఇకపై విదేశీ ఉద్యోగిని కొనసాగించేందుకు చేసే రెన్యూవల్స్ విషయంలోనూ ట్రంప్ సర్కారు అదనపు ఫీజు విధించే అవకాశం ఉంది. అమెరికా పౌరసత్వ, వలస సేవల శాఖ లెక్కల ప్రకారం, ప్రభుత్వం జారీ చేసే హెచ్-1బీ అనుమతుల్లో అధిక శాతం రెన్యువల్స్‌కు సంబంధించినవే. 2025 సెప్టెంబర్ 30తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో 4.06 లక్షల హెచ్-1బీ అప్లికేషన్లను .

# సరైన వైద్యం అందక ఏ ఒక్కరూ మరణించ కూడదనేదే

# లక్ష్యంగా ఎన్డీయే ప్రభుత్వం ప్రత్యేక దృష్టి .





**రెండేళ్ల పాలనకు నిండేన అభివృద్ధి,**
**సంక్షేమానికి చిరునామా కూటమి ప్రభుత్వం.**
**ఐదేళ్ల విధ్వంస పాలనకు, రెండేళ్ల వికాస పాలనకు ప్రజలే సాక్ష్యం.**
**సంక్షేమం, అభివృద్ధి పట్ల ప్రజల్లో సంతృప్తి**
**రాష్ట్ర మంత్రులు వై.సత్య కుమార్ యాదవ్, కొలుసు పార్థసారథి ...**
**జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి .**

**ఏలూరు బ్యూరో చీప్ ఆగస్టు 4 నంది పత్రిక** చాట్రాయి మండలం చనుబండ గ్రామంలో మంగళవారం రాష్ట్ర వైద్య,ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి వై.సత్య కుమార్ యాదవ్, రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాలు శాఖ మంత్రి కొలుసు పార్థసారథి కలసి రూ 1.93 కోట్లతో ప్రాథమిక ఆరోగ్యకేంద్రభవనానికి భూమిపూజలు, శంకుస్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరణ, నూతన విలేజీ హెల్త్ క్లినిక్ భవనతాళాలను రాష్ట్ర మంత్రులు వైద్యఅధికారులకు అందజేశారు. రాష్ట్ర మంత్రులతో పాటు జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి పాల్గొన్నారు. అనంతరం శ్రీ కోదండ రామస్వామి కళ్యాణమండపంలో సభను నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వైద్యఆరోగ్య శాఖ మంత్రి వై.సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ సరైన వైద్యం అందక ఏ ఒక్కరూ మరణించ కూడదనేదే లక్ష్యంగా ఎన్డీయే ప్రభుత్వం ప్రత్యేక దృష్టిపెట్టిందని అన్నారు. గత ప్రభుత్వం వైద్యారంగాన్ని నిర్వీర్యం చేసి, పేదలు ఆరోగ్యానికి తూట్లు పొడిచారని అన్నారు. శంకుస్థాపన చేసిన ఈ ప్రాథమిక వైద్యశాలను 2027 మార్చి నాటికి పూర్తిచేసి, ప్రజలు వాడుకులోకి తెస్తామని అన్నారు. ఇదే ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని గత ప్రభుత్వం మూడుసార్లు శంఖుస్థాపనలు, మూడు జీవోలు ఇచ్చారని, కాని ఒక్కరూపాయి నిధులు మంజూరు చెయ్యలేక పోయారని అన్నారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో వైద్యదేవాలయంగా రూపుదిద్దుతామని అన్నారు. కేంద్రప్రభుత్వ సహకారంతో రాష్ట్ర వ్యాప్తంగా రూ 1,200 కోట్లతో 100 ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు, ఆరోగ్య మౌళికవసతులు అభివృద్ధి పనులు చేపట్టడంతో పాటు, గత రెండేళ్లలో 12 వేలకుపైగా ఆరోగ్య సిబ్బందిని, 3 వేలు మంది వైద్యులు, స్పెషలిస్ట్ వైద్యులు నియామక ప్రక్రియ చేపట్టామని తెలిపారు. కొన్ని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు పూర్తి అయ్యాయని, కొన్ని నిర్మాణ దశల్లో ఉన్నాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం మరో రూ 350 కోట్లతో రాష్ట్రంలో ఆయుష్ హాస్పిటల్స్ నిర్మాణాలు చేస్తున్నామని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతినిరుపేద, మధ్యతరగతి కుటుంబానికి ఉచితమైన, నాణ్యమైన ఆరోగ్యసేవలు అందేలా కూటమి ప్రభుత్వం ప్రత్యేకకృషి చేస్తోందని అన్నారు. గత ప్రభుత్వంలో కన్నా ఓపి, ఇన్ పేషెంట్లు సంఖ్య డబుల్ అయ్యిందని, వైద్యసేవలుపై ప్రజలు సంతృప్తిస్థాయి మరింత పెరిగిందన్నారు. ఐవిఆర్ఎస్ ఫోనుకాల్స్ ద్వారా ప్రజా అభిప్రాయం గత ప్రభుత్వం ఐదుఏళ్లలో 61 శాతం ఉంటే రెండు ఏళ్లలో కూటమి ప్రభుత్వం 76 శాతం ప్రజలు సంతృప్తిని వ్యక్తం చేశారని అన్నారు. మహిళలకు స్త్రీశక్తి ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యంవలన నిరుపేదలు వైద్యసేవలు పొంది ఆరోగ్య వంతులుగా విద్య,ఉపాధి,ఉద్యోగ అవకాశాలు అందిపుచ్చుకోవడం మంచి శుభపరిణామం అన్నారు. ప్రభుత్వవైద్యులు, సిబ్బంది ప్రజలకు మంచి వైద్యసేవలు అందించవలసిన సామాజిక బాధ్యత మీపై ఉందని, అమ్మ జన్మనిస్తే మీరు పునర్జన్మనిస్తారని గుర్తుతెరగాలని కోరారు. సంజీవిని కార్యక్రమం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 950 మెడికల్ మొబైల్ వ్యాన్లు ద్వారా పట్టణ, గ్రామీణ ప్రజలకు మూడువేలు విలువచేసే వివిధ రకాలు పరీక్షలు ఉచితంగా చేసుకోవచ్చునని అన్నారు. మూత్రపిండాలు వ్యాధి నుండి ప్రజలను రక్షించేందుకు డయాబెటిస్, హైపర్ టెన్షన్ సర్వేలను చేస్తున్నామని, ప్రతి ఒక్కరికి ఆరోగ్య ముందే గుర్తించడం ద్వారా ముందస్తు వైద్యం అందించి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దే అవకాశం కల్పిస్తున్నామని అన్నారు. ప్రస్తుత జీవనశైలి కారణంగా క్యాన్సర్ వంటి రోగాలను నిరోధించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా వైద్యపరీక్షలు చేసామని, అవసరమైన వారికి వైద్యసలహాలు మందులను అందజేశామని తెలిపారు. దేశప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వైద్యరంగానికి అందించే సహాయములో ప్రధాన భూమిక పోషిస్తున్నారని తెలిపారు.

ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ విద్య, వైద్యానికి వేలాదికోట్లు వేచ్చిస్తూ కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టిపెట్టిందని తెలిపారు. చాట్రాయి మండలం చనుబండ చరిత్రలో ప్రాథమిక వైద్యశాల భవనం వైద్యదేవాలయంగా రూపుదిద్ద కుంటుందని అన్నారు. కూటమి ప్రభుత్వం రెండేళ్లలో నూజివీడు నియోజక వర్గానికి వైద్యరంగానికి రూ 10 కోట్లు వెచ్చించామని అన్నారు. ఎన్నారైలు శ్రీనివాసరావు, శేషగిరిరావు కుటుంబ సభ్యులు ప్రాథమిక వైద్యశాలకు స్థలాన్ని ఇవ్వటం అభినందనీయం అని,ఈ సందర్భంగా వారిని అభినందించారు. రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం నిధులతో 100 ప్రాథమిక వైద్యహాస్పిటల్స్ నిర్మాణాలు చేయటం, నిరుపేదలు, మధ్యతరగతి కుటుంబాలకు వైద్యసేవలు అందించుటకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. వైద్యం అందక ఏ ఒక్కరూ మరణం సంభవించ కూడదని కూటమి ప్రభుత్వం అత్యంత బాధ్యతతో ఎన్నో కార్యక్రమాలు అమలు చేస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం రెండేళ్లపాలనలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు పట్ల ప్రజలు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం అమలు జరుగుతున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రతి ఇంటికి ఒకటి నుంచి మూడు వరకు లబ్ది అందుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యత నిస్తూ కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని అన్నారు. గత ప్రభుత్వం ఐదుఏళ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమం కూటమి ప్రభుత్వం రెండు ఏళ్లలో చేసామని అన్నారు. ఐదేళ్ల గొడ్డలి పార్టీ పాలనకు, రెండేళ్ల కూటమి ప్రభుత్వ పాలనకు ఉన్న స్పష్టమైన తేడాను ప్రజలు గమనిస్తున్నారని, అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని మంత్రి ప్రజలకు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టరు బొల్లిపల్లి వినూత్న, ఏపి అగ్రికల్చర్ మిషన్ వైస్- చైర్మన్ మరియు నూజివీడు నియోజకవర్గ పరిశీలకులు మారెడ్డి శ్రీనివాసరెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.యు.శోభ, డిసిహెచ్ఎస్ డా.సి.హెచ్.బేబీకమల, జిల్లా బిజెపి అధ్యక్షులు సి.హెచ్.విక్రమ కిషోర్, నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్చి బర్మా ఫణిబాబు, వివిధ శాఖలు అధికారులు, స్వర్ణగ్రామ సచివాలయ ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, పట్టణ ప్రముఖులు, మండల, గ్రామ నాయకులు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణకు మొక్కలే శరణ్యం

**ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ**

**పోలీస్ అధికారులను సిబ్బందిని అభినందించిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ**



**ఆళ్లగడ్డ ప్రతినిధి ఆగస్టు 4 నంది పత్రిక** పర్యావరణకు మొక్కలే శరణ్యమని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు .మంగళవారం నాడుఆళ్లగడ్డ పట్టణంలోని టిట్కో నివాస గృహాల వద్ద జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఆదేశాల మేరకు సీఐ నాగరాజురావు ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పాల్గొని పట్టణ సీఐ నాగరాజారావు పోలీసు సిబ్బంది, విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఈ సందర్భంగా ఆమె పిలుపునిచ్చారు. మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించిన పట్టణ సీఐ నాగరాజరావు పోలీస్ సిబ్బందిని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అభినందించారు.



## బిజెపి ఆత్మపరిశీలనకు ఇదే సమయం !

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మేల్కోవాల్సిన సమయం వచ్చింది. ఇక్కడ బిజెపి అంటే మోడీ, అమిత్ షా మాత్రమే అని చెప్పుకోవాలి. ఎందుకంటే అధకారంలోనూ, పార్టీలోనూ ఈ ఇద్దరిదే పెత్తనం కనుక వీరిద్దరు మేల్కొంటే బిజెపి మేల్కొన్నట్లుగానే చూడాలి. ఎందుకంటే బిజెపి పాలనలో ప్రజల పట్ల మెల్లగా వ్యతిరేక పవనాలు వీస్తున్నాయి. వీటిని ఆ ఇద్దరు ఎంత త్వరగా గుర్తిస్తే అంతమంచిది. ఉప ఎన్నికలు జరిగిన మూడు రాష్ట్రాల్లో బిజెపి కేవలం గుజరాత్‌లో ఒక్కసీటు మాత్రమే గెల్చుకోలిగింది. బీహార్, మధ్యప్రదేశ్‌లలో అధికారంలో ఉన్నా, అక్కడ గెలవలేదు. సాధారణంగా అధికారంలో ఉన్నచోట ఉప ఎన్నికల్లో అధికార పార్టీ అభ్యర్థులే గెలుస్తారు. కానీ అనూహ్యంగా బిజెపి పట్ల ప్రజలు తీవ్ర వ్యతిరేకత కనబర్చారు. మొన్నటికి మొన్న నీట్ పేపర్ లీక్‌పై విద్యార్థులు గళమెత్తారు. విద్యార్థుల పార్లమెంటు ముట్టడి గర్జనకు విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామానే చేయక తప్పని పరిస్థితి వచ్చింది. ఇది తమ ఎత్తుగడే అని బిజెపి నేతలు సమర్థించుకున్నా అంతిమంగా విజయం విద్యార్థుల వైపే ఉంది. తాము ఎన్నుకున్న ప్రభుత్వాలే తమ భవిష్యత్తును నట్టేట ముంచుతుంటే ఓపిక, సహనం నశించి తీవ్రమైన ఆవేదన, ఆవేశం, ఆక్రోశంతో యువత రగిలి చేసిన పోరాటంగా దీనిని చూడాలి. ప్రారంభంలో విద్యార్థుల పోరాటాన్ని బేఖాతరు చేసిన ప్రధాన మీడియా చానెళ్లు కూడా తదనంతరం తప్పనిసరి పరిస్థితుల్లో మేల్కొన్నాయి. వారి పోరాటాన్ని గుర్తించక తప్పలేదు. ఈ పోరాటం వెనక ఎవరు ఉన్నారన్నది తెలుసుకుంటూనే, విద్యార్థుల్లో ముఖ్యంగా యువతలో నిద్రాణంగా ఉన్న ఆక్రోశాన్ని కూడా గుర్తించాలి. అందుకే బిజెపి నేతలు విదేశీ హస్తం ఉంటే గుర్తించి చర్యలు తీసుకోవడం ఒక ఎత్తయితే..యువతలో నివురుగప్పిన నిప్పులా ఉన్న ఆందోళనలను కూడా గుర్తించాలి. విద్యార్థులు చేసిన ఏ ఉద్యమం కూడా విఫలమైనట్టు ప్రపంచ చరిత్రలో లేదు. అది వివిధ దేశాల స్వాతంత్య్ర ఉద్యమాల నుంచి ప్రత్యేక తెలంగాణ ఉద్యమంతో పాటు ఇప్పుడు కాక్రోచ్‌ల ఉద్యమం వరకు రుజువైంది. విద్యార్థులు, యువతతో పెట్టుకున్న ఏ ప్రభుత్వాలూ, పార్టీలూ మనుగడ సాగించలేవు. ఎంతటి బలమైన నియంతృత్వ ప్రభుత్వమైనా విద్యార్థుల పోరాటానికి తారుమారైన చరిత్ర ఉంది. విద్యార్థులే కదా అని అలుసుగా తీసుకుంటే అధికారం గల్లంతవుతుంది. బంగ్లాదేశ్, నేపాల్, శ్రీలంక, ఇతర ఆఫ్రికా దేశాల్లో జరిగిన అనేక ప్రజా ఉద్యమాలను చూసిన తరవాత మనం కూడా జాగ్రత్త పడాలి. అలాంటి పరిస్థితి ప్రజాస్వామ్య దేశమైన భారత్‌లో భవిష్యత్తులో రాకుండా ఉండాలంటే సమస్యలను పక్షపాత ధోరణితో సాగదీయకుండా పాలకులు, ప్రభుత్వాలు పరిష్కరించాలి. అధికారం శాశ్వతం అనుకుంటే... వారి రాజకీయ మనుగడకు ప్రమాదం వాటిల్లుతుంది. భవిష్యత్తులో ఇంతకంటే తీవ్ర స్థాయిలో విద్య, ఉద్యోగ, రాజకీయంగా అణచివేయబడ్డ అనేక సామాజిక వర్గాల నుంచి ప్రతిఘటనలు ఎదుర్కోవాల్సి వస్తుందని గుర్తించాలి. ఇకపోతే ఇదొక్కటే అనుకుంటే పొరపాటు. ఎన్నికల్లో కూడా ప్రజలు మెల్లగా మోడీ పాలనపై వ్యతిరేకత వ్యక్త పరుస్తున్నారు. గత సార్వత్రిక ఎన్నికల్లో బిజెపిని 242 సీట్లకు పరిమితం చేశారు. ఇదే మొదటి హెచ్చరిక. ఇక ఇప్పుడు తాజా ఉప ఎన్నికల ఫలితాలు మరో హెచ్చరికగా చూడాలి. చాపకింద నీరులా ప్రజల్లో నివురుగప్పిన అసంతృప్తిని గుర్తించాలి. పాలనలో మూస పద్ధతి నుంచి బయటపడాలి. ధరల పెరుగుదల, నిరుద్యోగం, పన్నులు వంటివి ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి. ఆస్పత్రులు, విద్యారంగం మరీ దిగజారి పోతున్నాయి. సమాజంలో ప్రతి ఒక్క రంగం జనాలను జలగల్లా పీల్చి పిప్పి చేస్తున్నాయి. వీటిని తక్షణం సమీక్షించుకోక పోతే ఇది పెను ఉప్పెనలా విరుచుకు పడడం ఖాయం. ఎందుకంటే ఉప ఎన్నికలు, విద్యార్థుల ఆందోళనలను బిజెపి నేతలు సీరియస్‌గా తీసుకుని సమీక్షించుకోవాల్సిన అత్యవసర పరిస్థితి ఇది. బిహార్‌లోని బాంకీపూర్ శాసనసభ స్థానానికి జరిగిన ఉపఎన్నికలో జన్ సురాజ్ పార్టీ అధినేత, ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ విజయం రాష్ట్ర, దేశ రాజకీయాల్లో విస్తృత చర్చకు దారితీసింది. ఉప ఎన్నికలో ఆయన నీరజ్‌కుమార్ సిన్హా అనే బీజేపీ అభ్యర్థిపై విజయం సాధించి ఉండవచ్చు. కానీ, నిజానికి ఆయన ఓడించింది బీజేపీ అధ్యక్షుడు నితిన్ నబీన్‌నే అని గుర్తించాలి. ఒక్క నితిన్‌నే కాదు మోడీ, అమిత్ షాలను అని కూడా గుర్తించాలి. పదిహేనేళ్ళ క్రితం వరకూ పాట్నా వెస్ట్‌గా ఉన్న ఈ అర్బన్ అసెంబ్లీ స్థానాన్ని వరుసగా ఐదుసార్లు ఘనంగా నెగ్గుకొచ్చిన నితిన్ నబీన్ రాజ్యసభకు తరలడంతో ఈ ఉపఎన్నిక అనివార్యం అయ్యింది. దీనికితోడు, బీజేపీ అధ్యక్షుడి కంటే ముందు ఆయన తండ్రి కిశోర్ ప్రసాద్‌సిన్హా సైతం ఏకబిగిన పలుమార్లు గెలుచుకున్నస్థానం కావడంతో ఈ శాసనసభ ఉపఎన్నిక ఫలితం యావత్ దేశాన్ని ఆకర్షించింది. బిహార్‌లో సామ్రాట్ చౌదరి నేతృత్వంలోని తొలి బీజేపీ ప్రభుత్వానికి ఎదురైన తొలి ఎన్నికల పరీక్ష ఇది. కాయస్థ, భూమిహార్, రాజ్‌పుట్ ఇత్యాది అగ్రకులాల సంఖ్యాబలం గణనీయంగా ఉన్న ఈ స్థానం చేజారిపోవడం కచ్చితంగా ఆ పార్టీ పెద్దలకు ఆందోళన కలిగించే అంశం. గత ఏడాది ఎన్నికల్లో ఆర్జేడీ అభ్యర్థిపై నితిన్ నబీన్ యాభైవేల మెజారిటీతో గెలిచారన్నది దృష్టిలో ఉంచుకుంటే ఇప్పటి పరాజయం తీవ్రత అర్థమవుతుంది. నీట్ పరీక్షలో అవకతవకలు, పిల్లల ఆత్మహత్యలు, ఉధృతంగా సాగిన జెన్‌జీ ఉద్యమం, ఉద్యోగ ఉపాధి అవకాశాల లేమి వంటివి ఈ ఫలితాలను ప్రభావితం చేశాయని చెప్పకతప్పదు. బీజేపీకి గుణపాఠం నేర్పాలన్న లక్ష్యంతో యువతతో పాటు, వారి మనోభావాలకు అనుగుణంగా మధ్యవయసువారు, వృద్ధులు కూడా ఓట్లేశారని, అన్ని కులాలవారు, రంగాలవారు ఏకరీతిన నడిచారని విశ్లేషణలు చెబుతున్నాయి. దేశంలో ప్రతిపక్షపార్టీలు బలహీనంగా ఉండవచ్చు, కానీ, ప్రతిపక్ష స్థానం మాత్రం బలంగానే ఉంది అంటూ పీకే చేసిన వ్యాఖ్యను ఈ సందర్భంగా గుర్తుచేసుకోవాలి. ఇవి కొన్ని హెచ్చరికలు మాత్రమే.

# జిల్లాలో ఎనమిల్లి కేటరికి చెందిన ఓటర్లందరికి నోటీసులు జారీ చేయాలి






**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**

**భీమవరం, బ్యూరో చీప్ ఆగస్టు 4 నంది పత్రిక** జిల్లాలో ఎనమిలి ( పెండింగ్) కేటగిరీకి చెందిన ఓటర్లందరిదిన మొత్తం 1,92,591 కేసుల పరిష్కారం కోసం అధికారులు చర్యలు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి జిల్లా అధికారులను ఆదేశించారు.మంగళవారం జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో ఆర్డీఓ, మండలం తహసీల్దార్ లు, మండల భూమి సర్వేయర్ లతో సర్ ప్రక్రియ, రెవిన్యూ, భూసర్వే, 22ఎ కేసులు పరిష్కారం అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎనమిలి ( పెండింగ్) కేటగిరీకి చెందిన ఓటర్లందరికీ వెంటనే నోటీసులు జారీ చేయాలని అన్నారు.పెండింగ్‌లో ఉన్న 1,92,591 కేసులను ఈ నెలాఖరులోగా పూర్తి స్థాయిలో పరిశీలించి క్లోజ్ చేయాలన్నారు. ఎనమిలి, నో మ్యాపింగ్ ఓటర్లు వారి బందువుల ఆధార్ తో పాటు 14 రకాల డాకుమెంట్స్ లలో ఏదైనా ఆధారంతో బి ఎల్ ఒ లకు అందజేసి ఆన్లైన్ లో నమోదు చేసుకోవాలని అన్నారు. లేని పక్షంలో ఫారం 7 జనరేట్ అవుతుందని అన్నారు. నోటీసు లు అందుకున్న ఓటర్లు తప్పనిసరిగా బి ఎల్ ఒ లను సంప్రదించాలని అన్నారు. ఓటరు నమోదు కు ప్రతి ఒక్కరు సహకరించాలని అన్నారు. బూత్ లెవెల్ ఆఫీసర్లు (దీూా) మారిన ప్రాంతాల్లో నూతన దీూా వివరాలను సిస్టమ్‌లో వెంటనే అప్‌డేట్ చేయాలన్నారు. ఎటువంటి లింక్ లేదా ఆధారాలు సరిగ్గా లేని కేసులను ప్రత్యేకం పర్యవేక్షించి, తగిన ఆధారాలు సేకరించి నిబంధనల ప్రకారం వేగంగా పరిష్కరించాలన్నారు.ఓటర్ జాబితా పరిశీలన ప్రక్రియలో ఎలాంటి ఆలస్యం జరగకుండా, నిర్దేశించిన గడువులోగా లక్ష్యాన్ని పూర్తి చేయాలని బి.ఎల్.ఓ లు, సంబంధిత అధికారులకు తెలియచేశారు.జిల్లాలో భూమి రీ సర్వే ప్రక్రియపై మండలాలు వారిగా సంబంధిత అధికారులతో సమీక్షించారు. రీ సర్వే ప్రక్రియను ఇచ్చిన గడువులోగా పూర్తి చేయాలని అధికారులకు తెలియజేశారు. రైతులకు తప్పులు లేని పట్టాదారు పాసుపుస్తకాల జారీకి కృషి చేయాలని అన్నారు. నాలుగవ దశ రీ సర్వేలో రైతులందరికీ అడ్వాన్స్ నోటీసులు ఇచ్చి భూమిపై సర్వే చేపట్టాలని అధికారులకు తెలియజేశారు. నాలుగవ దశ రీసర్వే జరిగిన భూముల రైతులకు సర్వే నోటీసులు జారీ ప్రక్రియ వెంటనే పూర్తి చేయాలని అన్నారు. సర్వే నోటీసులు జారీ చేసిన వెంటనే ఈ కేవైసీ ప్రక్రియను కూడా పూర్తి చేయాలని అధికారులకు తెలియజేశారు. సెప్టెంబర్ మాసంలో పట్టాదారు పాసుపుస్తకాల జారీకి ఇప్పటినుంచే ఈ కేవైసీ ప్రక్రియను పూర్తి చేయాలని తెలియజేశారు. జిల్లాలో ఇంకను పెండింగులో ఉన్న 22 ఏ కేసులను సత్వరమే పరిష్కరించి పోర్టల్ లో నమోదు చేయాలని రెవెన్యూ అధికారులకు సూచించారు. కేసుల పరిష్కారంలో రెవెన్యూ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి అనంతరం పూర్తిస్థాయిలో సమస్యలు పరిష్కరించాలని అన్నారు. పి జి ఆర్ ఎస్ లో వచ్చిన ప్రతి అర్జీని త్వరితగతిన పారదర్శకతతో పరిష్కరించి పూర్తి చేయాలన్నారు. జిల్లాలో ఎక్కడైనా ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించి అక్రమ లేఅవుట్లు వేసిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. పిజిఆర్ ఎస్ లో వచ్చిన అర్జీలపై ఎండాస్మెంట్లు వేసే ప్రక్రియలో జాగ్రత్త వహించాలని అన్నారు. దరఖాస్తులను తదుపరి స్టేజీలకు పంపుతూ అర్జీలను సత్వరమే పరిష్కరించాలని అన్నారు. జిల్లా అధికారులు అందరూ సమన్వయంతో పనిచేసి మంచి ఫలితాలు వచ్చేలా కృషి చేయాలని అన్నారు.

వీడియో కాన్ఫరెన్సో జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఆర్ కల్పశ్రీ, డిఆర్ఓ పి. ప్రభాకర్, ఎలక్షన్ సెల్ సూపర్నెంట్ సోమశేఖర్, జిల్లాలోని ఆర్డీవోలు ఎమ్మార్వోలు, సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.





# క్రీడాకారులకు పెట్టింది పేరు తూర్పు మన్యం






## మరింత ప్రోత్సాహం అందిస్తే మెరుగ్గా రాణించగలరు

## రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్, ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి

**విజయవాడ బ్యూరో చీఫ్ ఆగస్టు 4 నంది పత్రిక** మన్యంలో మంచి క్రీడాకారులు ఉన్నారని వారికి మరింత ప్రోత్సాహం అందిస్తే పేరుప్రఖ్యాతులు తేగలరని రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్, ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి అన్నారు. రంప చోడవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో మంగళవారం వ్యాయామ ఉపాధ్యాయ ప్రతినిధి కె. సతీష్ కుమార్ సౌజన్యంలో అమరావతి ఛాంపియన్ క్రీడా ఎంపిక పోటీలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆమెకు ఆహ్వాన కమిటి వారు సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు గెలు పోటములను సమానంగా స్వీకరించాలన్నారు. అమరావతి ఛాంపియన్ క్రీడాకారుల ఎంపిక పోటీలు పారదర్శకంగా నిర్వహించాలన్నారు. క్రీడాకారులు మంచి స్ఫూర్తితో పోటీల్లో పాల్గొని, గెలు పోటములను సమానంగా స్వీకరించాలని సూచించారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని పెంపొందించేందుకు ఎంతగానో దోహదపడతాయన్నారు. క్రీడాకారులు కుల, మత, వర్గ, ప్రాంత భేదాలకు అతీతంగా ఐకమత్యంతో తమ ప్రతిభ ప్రదర్శించాలని సూచించారు. గెలిచిన వారిని అభినందించడంతో పాటు ఓడిన క్రీడాకారులను ప్రోత్సహించాలన్నారు. ఈ ఏడాది ఓడిపోయిన వారు వచ్చే ఏడాది మరింత పట్టుదలతో కృషి చేసి విజయం సాధించవచ్చని సూచించారు. రంప చోడవరం నియోజకవర్గానికి చెందిన ఏ క్రీడాకారుడు విజయం సాధించినా అది మొత్తం నియోజకవర్గానికే గర్వకారణమని పేర్కొన్నారు. ఈ క్రీడా ఎంపిక పోటీల్లో 17 సం - నుండి 23 సంవత్సరాల వయసు గల ఆసక్తి గల క్రీడాకారులకు 12 రకాల పోటీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. మొదట నియోజక వర్గ స్థాయిలో తరువాత జిల్లా స్థాయిలో తదనంతరం రాష్ట్ర స్థాయిలో ఈ పోటీల నిర్వహణ ఉంటుందన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. శారీరక దృఢత్వం, ఆరోగ్యం, మానసిక ఉల్లాసం ఉంటే జీవితంలో మరిన్ని విజయాలు సాధించే అవకాశం ఉంటుందన్నారు. శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండటం వల్లే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వంటి నాయకులు అవిశ్రాంతంగా ప్రజా సేవలో పనిచేస్తున్నారని ఆమె పేర్కొన్నారు. ఇప్పటికే మన మన్యం నుండి మంచి క్రీడాకారులు వివిధ స్థాయిల్లో రాణించారన్నారు. ఇలాంటి పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. పోటీల్లో పాల్గొన్న వారు మన పోలవరం జిల్లాకు మంచి గుర్తింపు తేవాలని తద్వారా ఉజ్వల భవిష్యత్తు కాంక్షించాలని కోరారు. కేవలం క్రీడలను ఒక పోటీలుగా కాకుండా స్నేహపూర్వక వాతావరణంలో నిర్వహణ చేయాలన్నారు. ఇక్కడ ఎవరు గెలిచినా మన వారే అనేకోణంలో చూడాల్సిన బాధ్యతతో పాటూ మంచి ప్రతిభకు మంచి గుర్తింపు అవసరమన్నారు. ఏది ఏమైనా మన జిల్లాకు అమరావతి ఛాంపియన్ క్రీడా పోటీల్లో పాల్గొని మంచి బహుమతులు సాధించాలని సూచించారు. అలాగే క్రీడలు మానవ జీవనంలో ఒక భాగమే అని పేర్కొన్నారు. క్రీడాకారులకు మంచి ఆరోగ్యకరమైన జీవన శైలి ఉంటుందన్నారు. క్రీడాకారులను ప్రోత్సాహం అందించడం మన ప్రభుత్వ పరంగా అన్ని విధాలుగా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు.

కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి సభ్యులు , ఎమ్మెల్యే రేగం మత్సలింగం , రంపచోడవరం రెవెన్యూ డివిజనల్ అధికారి స్వాతి, ఏపీ ఐఐసి డైరెక్టర్ గొల్లపూడి పెద్దిరాజు, రాష్ట్ర దూదేకుల కార్పొరేషన్ సభ్యులు షేక్ సుభానీ, సంయుక్త కార్యదర్శి సుబ్బారెడ్డి, సహాయ కార్యదర్శి నాగ మునియ్య, ఐటిడిఎ ఏపీవో జనరల్ రమణ, రామతులసి, గిరిజన సంక్షేమ శాఖ విద్యా విభాగం ఉప సంచాలకులు రుక్మంగడయ్య, తహసీల్దార్ బాలాజీ, జల్లి శంభుడు, వ్యాయామో పాద్యాయులు కె.మంగ, నియోజక వర్గ ఎస్టీ విభాగం అధ్యక్షులు పండా బాపన్న దొర అనే బాబీ, ప్రధాన కార్యదర్శి కోసు నాగన్న దొర, క్లస్టర్ ఇంచార్జీ కారం సింహాచలం , సీతపల్లి దేవస్థానం గడి బాపనమ్మ తల్లి ధార్మిక మండలి చైర్మన్ బాపన్నదొర, ప్రాంతీయ ఆసుపత్రి అభివృద్ధి కమిటి సభ్యులు షేక్ చోటు, బుడ్డిగ రాజేంద్ర ప్రసాద్, బలిజ నాగిరెడ్డి, మాజీ సర్పంచ్ వై. నిరంజనీదేవి , సిద్దా వెంకన్నదొర, కడబాల గణపతిరెడ్డి, పతివాడ రమణ, తదితరులు పాల్గొన్నారు.





# కాక్రోచ్ వెనుక 'లాఫ్టివిజం' వ్యూహం!

సెర్బియా అధ్యక్షుడు స్లోబోడాన్ మిలోషెవిచ్‌ను అధికారం నుంచి తొలగించిన ఒట్పోర్ ఉద్యమం ప్రధాన నాయకుల్లో స్ర్జా పోపోవిచ్ ఒకరు. ఆయన అభిప్రాయం ప్రకారం తాము నిరంకుశ పాలనగా భావించే ప్రభుత్వంపై కోపాన్ని ప్రదర్శిస్తే, దానికి ప్రతిగా ఆ ప్రభుత్వం కఠిన చర్యలకు దిగే అవకాశం ఉంటుంది. కానీ పోస్టర్లు, మీమ్స్, వ్యంగ్యం, జోకులకు పాలకులు భయపడటం ప్రారంభిస్తే, అదే ప్రభుత్వం ప్రజల దృష్టిలో హాస్యాస్పదంగా, బలహీనంగా కనిపించడం మొదలవుతుంది. ఈ భావనను 'లాఫ్టివిజం' అని పోపోవిచ్ పేర్కొన్నాడు (ఙుబస్త్రష్ట్రఱ-జఱంఎ = ఙుబస్త్రష్ట్ర + ా్ఱఙఱజఱంఎ). అంటే, నవ్వును ఒక రాజకీయ ఆయుధంగా మార్చడం. 2013లో 'ఫారిన్ పాలసీ' పత్రికలో ప్రచురితమైన తన వ్యాసంలో, "డిలెమా యాక్షన్స్" (ణఱశ్రీవఎఎ్ఞు ా్ఱఙఱశీఅం) అనే సిద్ధాంతాన్ని పోపోవిచ్ ప్రతిపాదించాడు. అనంతరం, తన 'బ్లూ ప్రింట్ ఫర్ రివల్యూషన్' (దీశ్రీబవజూతీఱఅ్ టశీతీ =వజశీశ్రీబ్ఱశీఅ) అనే పుస్తకంలో దీనిని మరింత వివరంగా చర్చించాడు. తన రచనల్లో స్ర్జా పోపోవిచ్ చెప్పేదేమిటంటే 'లాఫ్టివిస్టులు' ప్రజలకు ప్రాధాన్యమున్న ఒక సమస్యను సృష్టించాలి లేదా గుర్తించాలి. ఆ తర్వాత, ప్రత్యర్థి ఒక సంకటస్థితిలో పడే విధంగా కార్యాచరణను రూపొందించాలి. అంటే అహింసాత్మక ఉద్యమాన్ని కొనసాగనివ్వడం లేదా ప్రజాదరణ లేని ఆంక్షలను అమలు చేయాల్సిరావడం వంటి రెండు ఎంపికల మధ్య ప్రత్యర్థిని నిలబెట్టే విధంగా చర్యలు చేపట్టాలి. ప్రభుత్వానికి "గెలిచినా ఓటమే, ఓడినా ఓటమే" అనే పరిస్థితులను సృష్టించటం, ప్రభుత్వం అంటే భయం పోగొట్టడం, మూకుమ్మడిగా ఎదిరిస్తే ప్రభుత్వాలు ఏమీ చేయలేవని నిరూపించడం, అధినేతలను మీమ్స్ ద్వారా గేలిచేయడం "లాఫ్టివిజం" కార్యాచరణలో ముఖ్యమైన అంశాలు. ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్నా, దాని ప్రతికూల ప్రభావం ప్రభుత్వానికే తగిలేలా చూడాలి. ప్రభుత్వం జోకులు లేదా మీమ్‌లను పట్టించుకోకపోతే, ఉద్యమానికి ఆదరణ పెరిగి అది విస్తరిస్తుంది. మరోవైపు, ప్రభుత్వం వాటికి ఆగ్రహించి చట్టపరమైన చర్యలు తీసుకున్నా లేదా అణచివేతకు దిగినా, అదే ప్రభుత్వం అసహనంతో కూడినదిగా, పిరికిదిగా ప్రజల దృష్టిలో కనిపిస్తుంది. దీనినే 'బ్యాక్‌ఫైర్ ఎఫెక్ట్' (దీుఙఎటఱతీవ జుటటవష్) అంటారు. సీజేపీ నిరసనల్లో జరిగిన పరిణామాలతో దీనికి ఉన్న పోలికను విస్మరించడం కష్టం. మోదీ ప్రభుత్వం మొదట సీజేపీని పట్టించుకోలేదు. అనంతరం, సీజేపీ ఇన్‌స్టాగ్రామ్ పేజీని తాత్కాలికంగా బ్లాక్ చేయాలని ఆదేశించింది. దీంతో కాక్రోచ్‌లకు వారి మొదటి విజయం లభించింది. కొద్దిరోజుల్లోనే ఇన్‌స్టాగ్రామ్‌లో సుమారు 20మిలియన్ల ఫాలోవర్స్‌ను సంపాదించిన సీజేపీ... ఫాలోవర్స్ పోటీలో బీజేపీని అధిగమించామని పేర్కొంది. ప్రభుత్వ నిషేధాన్ని, యువ కాక్రోచ్‌లంటే కేంద్ర ప్రభుత్వం భయపడుతున్నదనటానికి సంకేతంగా సీజేపీ చిత్రీకరించింది. తర్వాత సీజేపీ ఇన్‌స్టాగ్రామ్ పేజీపై విధించిన ఆంక్షను తొలగించడం కూడా కేంద్ర ప్రభుత్వానికి తప్పిదంగానే మారింది. మొదట విధించిన నిషేధం ప్రభుత్వాన్ని ఎగతాళికి గురిచేస్తే, తర్వాత ఆ నిషేధాన్ని వెనక్కి తీసుకోవటం 'ఫాసిస్టు' ప్రభుత్వం నష్టనివారణ చర్యలకు దిగిందని ప్రచారం చేయడానికి సీజేపీకి అవకాశం కల్పించింది. పోపోవిచ్ కార్యాచరణ నమూనాకు అనుగుణంగానే కాక్రోజ్ జనతా పార్టీ ప్రజలకు చర్చనీయాంశమైన నీట్ ప్రశ్నపత్రం లీక్ అంశాన్ని ఉద్యమానికి ఎంచుకుంది. 2026 జూన్ మొదటి వారానికి, విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలంటూ సీజేపీ నిర్వహించిన ఆన్‌లైన్ ప్రచారం, క్షేత్రస్థాయి 'అహింసాత్మక' నిరసనగా మారింది. అనేక వారాలపాటు కేంద్ర ప్రభుత్వం సీజేపీ నిరసనను కనీసం గుర్తించలేదు. అలా వదిలేస్తే ఈ 'ఉద్యమం' సహజంగానే క్రమంగా ముగుస్తుందని ప్రభుత్వం భావించి ఉండవచ్చు. అయితే, ప్రభుత్వ ఈ నిర్లక్ష్య ధోరణి సీజేపీకి తనను తాను సిద్ధం చేసుకోవడానికి, మద్దతుదారులను సమీకరించడానికి, పూర్తి శక్తితో ప్రభుత్వంపై దాడి చేయడానికి అవకాశాన్ని కల్పించింది. సీజేపీ ఎప్పుడైతే నీట్ ప్రశ్న పత్రం లీక్ అంశాన్ని తీసుకుందో పిల్లలు, పెద్దలు అందరూ దానికి కనెక్ట్ అయ్యారు. మతం, కులం, ప్రాంతం, జాతి, పార్టీలకు అతీతంగా మద్దతు లభించింది. సీజేపీ కూడా ఇంత మద్దతు లభిస్తుందని ఊహించి ఉండదు. ఇదే అదనుగా బీజేపీ వ్యతిరేక, జాతి వ్యతిరేక శక్తులు సీజేపీ వెంట నిలిచాయి. 'నీట్' అక్రమాలు బయటపడగానే ప్రభుత్వం కఠినమైన చర్యలకు ఉపక్రమించి ఉంటే సీజేపీ ఆందోళనకు ఇంత మద్దతు లభించి ఉండేది కాదు. నాడు వ్యవసాయ చట్టాలపై ఆందోళన, నేడు నీట్ అక్రమాలపై ఆందోళన రెండూ మోదీ ప్రభుత్వం మెడలు వంచాయి. ఇప్పటికైనా కొత్త తరం కొత్త రకపు నిరసన పద్ధతులను ఎంచుకొంటున్నదన్న విషయాన్ని ప్రభుత్వం గ్రహించాలి. యువతరం ఆకాంక్షలకు, ఆశలకు తగ్గట్లుగా పాలనా సంస్కరణల ద్వారా పారదర్శకతను, జవాబుదారీతనాన్ని తీసుకువచ్చేందుకు పాలకులు కృషి చేస్తారని ఆశిద్దాం.

# పోలికల రొంపిలో పిల్లలే కాదు, పెద్దలూ!

ఒకప్పుడు పిల్లలను పక్కింటి పిల్లాడితో, క్లాస్‌మేట్‌తో, ఎక్కువలో ఎక్కువ చుట్టాల పిల్లలతో మాత్రమే పోల్చేవారు. అది కూడా అరుదుగానే, ఆ తర్వాత మర్చిపోయేవారు. ఇప్పుడు ప్రపంచం మొత్తం అరచేతిలో ఇమిడిపోయింది. నిద్ర లేవగానే మనం చూసేది ఎవరో ఒకరి విజయం, ఎవరో ఒకరి కొత్త ఇల్లు, ఎవరో ఒకరి పిల్లాడి ర్యాంకు. ఇక్కడ సమస్య పోటీ కాదు; ప్రతి క్షణం ఇతరులతో పోలికకు గురయ్యే జీవితం. కానీ ఈ నిరంతర అంచనా యాదృచ్ఛికంగా ఏర్పడటం లేదు. దాని వెనుక ఒక వ్యవస్థ పని చేస్తోంది. ఇది కేవలం 'మనం చూసేది' కాదు, ఎవరో 'మనకు చూపించేది.' సోషల్ మీడియా వేదికలు మనకు కంటెంట్‌ను తటస్థంగా చూపించవు; వాటి వెనుక ఉన్న అల్గారిథమ్‌లు ఉద్దేశపూర్వకంగా ఇటువంటి పోస్టులనే ఎక్కువగా మన ముందుకు తెస్తాయి. ఎందుకంటే అలాంటి కంటెంట్ మనల్ని ఎక్కువసేపు స్క్రీన్ మీద ఉంచుతుంది, ఎక్కువ రియాక్షన్లు తెప్పిస్తుంది. అంటే... మనం చూసేది 'మనం ఎంచుకున్నది' కాదు; వ్యాపార లాభం కోసం రూపొందించిన ఒక వ్యవస్థ దీని వెనుక ఉంది. ఈ వేదికల ప్రధాన లక్ష్యం నిజాన్ని ప్రతిబింబించడం కాదు; మన దృష్టిని వీలైనంత ఎక్కువసేపు తమ వద్ద నిలిపి ఉంచుకోవడమే. పిల్లల మనోభావాలు, తల్లిదండ్రుల ఆందోళన ఇవే ఆ వ్యాపార నమూనాకు ముడిసరుకు. మరో కోణం ఏంటంటే, మనం చూసేది ఎవరి జీవితంలోనైనా ఉత్తమ క్షణం మాత్రమే. ఆ ఫొటో వెనుక దాగి ఉన్న శ్రమ, ఒత్తిడి, వైఫల్యాలు కనిపించవు. కానీ మన మెదడు దాన్ని మన మామూలు, రోజువారీ జీవితంతో పోల్చేస్తుంది. వాస్తవానికి ఇది సమాన పోలిక కాదు; ఒకరి ఉత్తమ క్షణానికి, మరొకరి సాధారణ దినచర్యకు మధ్య జరిగే అసమాన పోలిక. అమెరికన్ సైకలాజికల్ అసోసియేషన్ ప్రచురించిన పలు సమీక్షలు... సోషల్ మీడియా వినియోగం పెరిగే కొద్దీ సామాజిక పోలికలు, ఆందోళన, ఆత్మన్యూనత భావనలు పెరగవచ్చని సూచిస్తున్నాయి. మన మెదడు సహజంగానే తనను ఇతరులతో పోల్చుకొని అంచనా వేసుకుంటుంది. సోషల్ మీడియా ఆ సహజ స్వభావాన్ని వేల రెట్లు పెంచుతుంది. నేటి డిజిటల్ ఆర్థిక వ్యవస్థలో మన దృష్టి కూడా ఒక వస్తువే. మనం ఎంత ఎక్కువసేపు స్క్రీన్ ముందుంటే, అంత ఎక్కువ ప్రకటనలు చూపించవచ్చు. అందుకే ఆశ్చర్యం, అసూయ, భయం వంటి బలమైన భావోద్వేగాలను రేకెత్తించే కంటెంట్‌కు అల్గారిథమ్‌లు ప్రాధాన్యం ఇస్తాయి. 2024లో ప్రపంచ డిజిటల్ ప్రకటనల మార్కెట్ విలువ సుమారు 700 బిలియన్ డాలర్లకు చేరింది. ఈ ఆదాయం వినియోగదారుల దృష్టిని ఎక్కువసేపు నిలిపే వ్యాపార నమూనాపైనే ఆధారపడి ఉంది. మనం ఎంత ఎక్కువసేపు ఈ అంచనా ఒరవడిలో మునిగిపోతే, ఆ వ్యాపార నమూనాకు అంత ఎక్కువ లాభం. ఈ ఒరవడి ఇప్పుడు పిల్లలకు మాత్రమే పరిమితం కాలేదు. ఇతర తల్లిదండ్రులు తమ పిల్లల ర్యాంకులు, అవార్డులు, విదేశీ విద్యావకాశాలు గర్వంగా పోస్టు చేస్తుంటే, ఆ ఒత్తిడి.. ముందు తల్లిదండ్రుల మనసుల్లో మొదలవుతుంది. ఆ ఆందోళన 'నువ్వు ఎందుకు అలా చేయలేకపోతున్నావు?' అనే ప్రశ్నగా పిల్లలపైకి బదిలీ అవుతుంది. తల్లిదండ్రుల ఆందోళన పిల్లలపై ఒత్తిడిగా మారుతుంది; ఆ పిల్లలు పెద్దయ్యాక తమ సొంత సోషల్ మీడియా పోలికల్లో మరింత చిక్కుకుపోతారు. అంటే పిల్లలపై పడుతున్న ఒత్తిడికి కారణం చాలాసార్లు వారి ప్రతిభ లోపం కాదు; పెద్దలు కూడా చిక్కుకున్న ఈ పోలికల సంస్కృతి. ఈ ఆందోళన గురించి జీశీఅ్ష్ట్రుఅ ఝుఱస్ తన ్తష్ట్రవ ా౧అ×ఱశీబం +వఅవతీఞఱశీఅ గ్రంథంలో స్పష్టంగా విశ్లేషించారు. స్మార్ట్‌ఫోన్ ఆధారిత బాల్యం, సోషల్ మీడియా వినియోగం యువతలో ఆందోళన, సామాజిక పోలికలు, ఒంటరితనాన్ని పెంచుతున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. మరి లాభాల కోసం ఈ నిరంతర అంచనా ఒరవడిని పెంచే వ్యవస్థలో, కుటుంబాలు తమ పిల్లల మానసిక ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవాలి? పాఠశాలల్లో డిజిటల్ మీడియా లిటరసీని బోధించాల్సిన అవసరం ఉంది. సోషల్ మీడియాలో కనిపించేదంతా వాస్తవం కాదని చిన్నప్పటి నుంచే పిల్లలు అర్థం చేసుకోవాలి. పిల్లలను ఎక్కువసేపు స్క్రీన్‌కు కట్టిపడేసే డిజిటల్ వేదికలపై ఎక్కువ పారదర్శకత, బాధ్యత తీసుకురావాల్సిన అవసరం కూడా ఉంది. తల్లిదండ్రులు ముందుగా తమను తాము ప్రశ్నించుకోవాలి మనం ఎవరితోనైనా మన పిల్లాడిని పోల్చుతున్నామా అని. పిల్లలకు 'హైలైట్ రీల్'కు, వాస్తవ జీవితానికి మధ్య ఉన్న తేడాను వివరించాలి. ప్రతి విజయం వెనుక ఎన్నో విఫల ప్రయత్నాలు ఉంటాయని అర్థం చేసుకోవడానికి వారికి సహాయపడాలి. ఇంట్లో విజయాన్ని కేవలం ర్యాంకులతోనే కాకుండా, ప్రయత్నం, ఎదుగుదల, నేర్చుకునే తత్వంతో కొలవాలి. పిల్లల బాల్యాన్ని దెబ్బతీస్తున్నది మార్కుల పోటీ ఒక్కటే కాదు; నిరంతరం అంచనా వేయించే డిజిటల్ సంస్కృతి. ఆ చక్రంలో చిక్కుకున్నది పిల్లలు మాత్రమే కాదు; పెద్దలూ. అందుకే, పిల్లలను మార్చడం కంటే ముందు, తామూ ఈ వ్యవస్థ ప్రభావానికి అతీతులం కాదని పెద్దలు .

# మోదీ సర్కార్‌కు మరో పాఠం

కాక్రోచ్ జనతా పార్టీ పేరిట దేశ రాజధాని ఢిల్లీలో వేలాది విద్యార్థులు, ఇతరేతర శక్తులు రగిల్చిన ఆందోళన చల్లారి వారం రోజులు దాటినప్పటికీ దాని ప్రకంపనలు ఇంకా సమసిపోలేదు. కేంద్ర విద్యామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా తర్వాత పరిస్థితి పూర్తిగా సద్దుమణగడం లేదు. విద్యార్థులపై లాఠీచార్జి, పెల్లెట్లను ప్రయోగించినందుకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రకటన చేయాలంటూ పార్లమెంటును ప్రతిపక్షాలు స్తంభింపజేస్తున్నాయి. చిన్నా చితక బిల్లులు తప్ప కీలక బిల్లులను ప్రవేశ పెట్టలేకపోతున్న ప్రభుత్వం సాధ్యమైనంత త్వరలో పార్లమెంటును నిరవధికంగా వాయిదా వేయాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది. విద్యార్థులపై లాఠీచార్జి దృశ్యాలు మాకెందుకు చూపిస్తున్నారు.. మా టైమ్ వేస్ట్ చేయకండి.. అని రెండు వారాల క్రితం వ్యాఖ్యానించిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ విద్యార్థులపై ఎఫ్ఐఆర్‌లను ఉపసంహరించుకునేందుకు ప్రభుత్వానికి వీలు కల్పిస్తున్నారు. కేంద్రమే ఈ విషయంలో సుప్రీంకోర్టును ఆశ్రయించినందువల్ల తలెత్తుకుని తిరిగే దారి ప్రభుత్వానికి ఆయన కల్పిస్తున్నట్లున్నారు. ఒకవైపు తన అభిమానులు, బీజేపీ నేతలు విద్యార్థులను రకరకాల పదజాలంతో దూషిస్తున్నప్పటికీ ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఎంతో పెద్ద హృదయంతో వారిని తాను క్షమించానని ప్రకటించారు. అయినా ఈ ప్రకటన అనుకున్నంత సానుకూల ఫలితాలు ఇవ్వలేదు. పార్లమెంటుకు మోదీ, అమిత్ షాలు వస్తున్నారే కానీ ఉభయ సభలకు హాజరయ్యే సావకాశం వారికి లభించడం లేదు. ఆశ్చర్యకరమైనదేమంటే హోంమంత్రి అసలు నార్త్ బ్లాక్ (హోం మంత్రిత్వశాఖ నెలవు)కే రావడం లేదని, ఒకటి రెండు ముఖ్యమైన సమావేశాలు పార్లమెంటులో తన గదిలోనే నిర్వహిస్తున్నారని అధికారులే చెబుతున్నారు. ఈ సంక్షోభ సమయంలో మోదీని బాగా సంతోషపెట్టిన ఘటన ఒకటే. అది ఆంధ్రప్రదేశ్‌లో భోగాపురం విమానాశ్రయం ప్రారంభం సందర్భంగా ఆయనను నృత్యగీతాలతో, ప్రశంసల కుంభవృష్టితో అలరించడం! మళ్లీ ఢిల్లీ తిరిగి రాగానే పరిస్థితిలో అదే వేడి! ఈ సంక్షుభిత సమయం ఎంతకాలం ఉంటుందో తెలియదు కానీ, ఇదే సమయంలో వచ్చిన మూడు అసెంబ్లీ ఉప ఎన్నికల ఫలితాలు దేశ రాజకీయాలలో రాబోయే మార్పును సూచిస్తున్నాయని అనేక మంది పరిశీలకులు చెబుతున్నారు ముఖ్యంగా బిహార్‌లోని బంకీపూర్ నియోజకవర్గ ఎన్నికల ఫలితాలు. బిహార్ రాజధాని పాట్నా సాహెబ్ లోక్‌సభా పరిధిలో ఒక నియోజకవర్గమైన బంకీపూర్ కాక్రోచ్ జనతా పార్టీ ఆందోళనకు కేంద్రంగా మారింది. ఇటీవల నీట్ ప్రశ్నపత్రాల లీక్ సందర్భంగా దేశవ్యాప్తంగా అనేక నగరాల్లో విద్యార్థులు వీధుల్లోకి రాగా, పాట్నాలో దాని ఉధృతి తీవ్రంగా కనిపించింది. కేంద్ర విద్యామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాను డిమాండ్ చేస్తూ బంకీపూర్‌లో కేంద్రీకృతమైన కాలేజీల్లో, హాస్టళ్లలో ఉన్న వేలాది విద్యార్థులు ఊరేగింపుగా దూసుకువచ్చారు. సిటీలో విద్యార్థులు కోచింగ్ తీసుకునే కేంద్రాలు అధికంగా ఉన్న అశోక్‌రాజ్‌పథ్, బోరింగ్ రోడ్లలో జనజీవనం స్తంభించిపోయింది. సివాన్, ఇతర కీలక జిల్లాల్లో నిరసన హింసాత్మకంగా మారింది. లాఠీచార్జిలు రాళ్లు రువ్వడం, బాష్పవాయువు, నీటి క్యానన్లను ప్రయోగించడం, పోలీసు జీపులను దహనం చేయడం, జాతీయ రహదారులను దిగ్బంధనం చేయడం వంటి సంఘటనలు జరిగాయి. ఏకే47తో కాల్పులు జరపడంతో విద్యార్థులు గాయపడ్డ వీడియోలు ప్రచారమయ్యాయి. బంకీపూర్ సందుగొందుల్లో ఉన్న ప్రైవేట్ హాస్టళ్లలోకి పోలీసులు దూసుకుపోయి కోచింగ్ కోసం వచ్చిన విద్యార్థులను బయటకు లాగి చితకబాదారు. జూలై 25న ఇచ్చిన బిహార్ బంద్ సందర్భంగా ఒక్క రోజే 690 మందిని నిర్బంధించారు. అనేకమందిపై హత్యా నేరం క్రింద కేసులు మోపారు. ఆశ్చర్యకరమైన విషయం ఏమంటే బంకీపూర్ ఉప ఎన్నిక జూలై 30న కాగా జూలై 27న బిహార్ హోం విభాగం విద్యార్థులపై అన్ని ఎఫ్ఐఆర్ లను ఉపసంహరించుకుంటూ అత్యవసర ఆదేశాలు జారీ చేసింది. అయినా ఫలితం లేకపోయింది. 1974 మార్చిలో జయప్రకాశ్ నారాయణ్ నేతృత్వంలో పాట్నా యూనివర్సిటీ విద్యార్థులు అసెంబ్లీని ముట్టడించినప్పుడు పోలీసులు జరిపిన కాల్పులు, లాఠీచార్జిలో అనేకమంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు. ఆ తర్వాత గాంధీ మైదాన్‌లో లక్షలాది ప్రజల సమక్షంలో జరిగిన బహిరంగ సభలో జేపీ సంపూర్ణ క్రాంతికి పిలుపునిచ్చారు. బంకీపూర్‌లో అదే గాంధీ మైదానం పక్కనే ఉన్న చౌరస్తాలో నిర్మించిన జయప్రకాశ్ విగ్రహం ఇటీవలి సంఘటనలకు ప్రత్యక్ష సాక్షి. జేపీ గోలంబర్‌గా పిలిచే ఈ ప్రాంతం పరిసరాల్లోనే మళ్లీ విద్యార్థులపై పోలీసులు విరుచుకుపడ్డారు. ఎమర్జెన్సీకి ముందు జేపీ ఉద్యమం పాట్నా నుంచి ఢిల్లీకి పాకింది. ఇప్పుడు ఢిల్లీ నుంచి కాక్రోచ్ నిరసన పాట్నా వీధుల్లో ప్రతిధ్వనించింది. ఈ ప్రతిధ్వని బంకీపూర్ ఎన్నికల ఫలితాలను నిర్ణయించిందని చెప్పడంలో అతిశయోక్తి లేదు. గత మూడు దశాబ్దాలుగా బీజేపీ పట్టులో ఉన్న బంకీపూర్‌లో గెలిచింది, గత ఎన్నికల్లో అన్ని సీట్లూ కోల్పోయిన జన్ సురాజ్ పార్టీ నేత ప్రశాంత్‌కిశోర్ కాదు, విద్యార్థులు అని వేరే చెప్పనక్కర్లేదు. ఇక్కడి నుంచి అయిదుసార్లు గెలిచినందువల్లే నితిన్ నబీన్ బీజేపీ జాతీయ అధ్యక్షుడు కాగలిగారు. ఆయన తన ఎమ్మెల్యే సీటు వదులుకుని రాజ్యసభను ఎంచుకోవడానికి కారణం అక్కడ అవలీలగా బీజేపీ గెలుస్తుందని ఆ పార్టీ అగ్రనేతలు భావించడమే. 'అక్కడ కుక్కను నిలబెట్టినా బీజేపీ గెలిపించుకుంటుంది..' అని కేంద్ర మాజీ మంత్రి రవిశంకర్ ప్రసాద్, పాట్నా ఎంపీ వ్యాఖ్యానించడమే ఇందుకు నిదర్శనం. అయితే బీజేపీ ఓటు శాతం ఒక్క ఏడాదిలోనే 62శాతం నుంచి 34.4శాతానికి పడిపోయింది! బంకీపూర్ ఓటర్లలో 14శాతం మంది కాయస్థులే కావడంతో నితిన్ నబీన్ అక్కడి నుంచి గెలిచేవారు. ఎందుకంటే 8శాతం చొప్పున ఉన్న భూమిహార్లు, బ్రాహ్మణులు, 7శాతం ఉన్న రాజపుత్రులు, 5శాతం ఉన్న కుర్మీలు, 3శాతం ఉన్న కుష్వాహులు సైతం ఆయనకు ఓటు వేసేవారు. ఈ ఉప ఎన్నికల్లో కుల సమీకరణాలు పూర్తిగా విఫలమయ్యాయి. కులసమీకరణాలపైనే ఆధారపడే రాజకీయ నాయకులకు ఈ ఫలితాలు కళ్లు తెరిపించాల్సిందే!

మధ్యతరగతి వర్గాలు, అగ్రవర్ణాలు అధికంగా ఉన్న పట్టణ ప్రాంతాల్లో భారతీయ జనతా పార్టీ ఇక మీదట అత్యంత జాగ్రత్తగా వ్యవహరించేందుకు బంకీపూర్ ఎన్నికల ఫలితాలు ఒక హెచ్చరిక మాత్రమే. ఈ దేశంలో విద్యావంతులైన యువ ఓటర్లు ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేయగలరన్న విషయం బంకీపూర్ స్పష్టం చేసింది. మరో ఏడెనిమిది నెలల్లో ఎన్నికలు జరగనున్న ఉత్తరప్రదేశ్‌లోని లక్నో, ప్రయాగ్‌రాజ్, కాన్పూర్, నోయిడా తదితర నగర ప్రాంతాలు గతంలో మాదిరి తమ కంచుకోటలుగా ఉంటాయని బీజేపీ నేతలు ధీమాగా ఉండేందుకు ఇక మీదట అవకాశం లేదు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com